ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

విజయవాడ : fb.com/vaartha

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

4-10-2024 శుక్రవారం సంపుటి: 30 సంచిక: 247 పేజీలు: 10+4 వెల: 6.50

7 న ఢిల్లీకి సిఎం చంద్రబాబు

పిడుగుపాటుకు ముగ్గురు మృతి

2లో



గురువారం హైదరాబాద్‌లో అగ్రసేన్ మహారాజ్ జయంతి వేడుకల్లో పాల్గొన్న టిజి కౌన్సిల్ చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, అఖిల భారత వైశ్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షుడు, 'వార్త' సిఎండి డాక్టర్ గిరీష్ కుమార్ సంఘీ, ఎంపి అనిల్ కుమార్ యాదవ్, హైదరాబాద్ సిపి సివి ఆనంద్, ఫెడరేషన్ సభ్యులు తదితరులు

### అగ్రసేన్ మహారాజ్ సమానత్వం, శాంతికి

# నిలువెత్తు నిదర్శనం

### -తెలంగాణ కౌన్సిల్ చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి

**అగ్రసేన్ మహారాజ్ నిజమైన సోషలిస్టు, మానవతావాది: రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్**

**శాంతి, సౌభ్రాతృత్వంతో సంపదను సృష్టించాలని బోధించిన అగ్రసేన్ మహారాజ్ : జితేందర్‌రెడ్డి**

**అగ్రసేన్ ధైర్య సాహసాలు నేటి యువతరానికి ఆదర్శనీయం : డాక్టర్ గిరీష్ కుమార్ సంఘీ**

అడుగుజాడల్లో నడిస్తే అదే నిజమైన నివాళి : నగర పోలీస్ కమిషనర్ సివి ఆనంద్

ఘనంగా అగ్రసేన్ 5148వ జయంతి వేడుకలు, పాల్గొన్న ప్రముఖులు

**హైదరాబాద్, అక్టోబరు 3, ప్రభాతవార్త:** సమానత్వం, శాంతి, అహింస, దయకు నిలువెత్తు నిదర్శనం అగ్రసేన్ మహారాజ్ అని, ఆయన ఆశయాలు ప్రతీ ఒక్కరికీ ఆచరణీయమని తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. గురువారం 5148వ మహారాజశ్రీ అగ్రసేన్ జయంతి ఉత్సవాలు బంజారాహిల్స్ రోడ్ నం.12లోని అగ్రసేన్ చౌక్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ ధర్మం కోసం అగ్రసేనుడు ఇంద్రుడితో కూడా తలపడ్డాడని ఇది నేటి యువతకు ఆదర్శనీయమని అన్నారు.ఉన్నత విలువలు గల సమాజాన్ని ఆయన నిర్మించారని చెప్పారు. ఇంద్రుడికిఅగ్రసేనుడికి మధ్య నారదుడు మధ్యవర్తిత్వం వహించారనీ, ఆయన ధీరోదాత్తతను శాసనమండలి చైర్మన్ చరిత్ర ఆధారంగా వివరించారు. మహాలక్ష్మి వ్రతం ప్రకారం అగ్రసేన్ మహారాజ్ ద్వారపయుగం చివరి రోజుల్లో జీవించాడనీ, ఆయన ప్రతాపనగర్ మహారాజు వల్లభుడి జ్యేష్ఠ పుత్రుడని తెలిపారు. ప్రస్తుత కాల గమనం ప్రకారం మహారాజు 5148 సంవత్సరాలకు ముందు జీవించాడని సుఖేందర్ రెడ్డి చెప్పారు. చిన్న వయసులోనే >>2

# 15 శాతం వృద్ధి లక్ష్యం

### గత ఐదేళ్లలో 10.5%కి తగ్గిన వృద్ధి రేటు

### 9.6%కి పడిపోయిన తలసరి ఆదాయం వృద్ధి

### ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు పరుస్తాం

### జిఎస్డీపీ సమీక్షలో సిఎం చంద్రబాబు



గురువారం జిఎస్డీపీ సమీక్ష నిర్వహిస్తున్న సిఎం చంద్రబాబు

**విజయవాడ అక్టోబరు 3 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రజల జీవన ప్రమాణాలు పెంచే కార్యక్రమాలపై ఆయా శాఖలు దృష్టిపెట్టాలని సిఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు.ప్రభుత్వంలో వివిధ శాఖల్లో నూతన పాలసీలతో అన్ని రంగాలను గాడిన పెట్టి మళ్లీ ఆర్థిక వృద్ధి సాధించాలని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. 15 శాతం గ్రోత్ రేట్ లక్ష్యంతో ప్రభుత్వం పనిచేయాలని అధికారులకు సూచించారు. వ్యవసాయ అనుబంధ రంగాలు, పారిశ్రామిక రంగం సేవలరంగంలో వృద్ధిపై సచివాయంలో సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో ఆయా శాఖల అధికారులు గత 10 ఏళ్ల కాలంలో పరిస్థితులను వివరించారు. గత ప్రభుత్వం విధ్వంసకర విధానాలతో అన్ని రంగాలు తిరోగమనంలోకి వెళ్లాయని దీంతోఆర్థిక వ్యవస్థ కుదేలయ్యిందని సిఎం అన్నారు. నేడు ప్రతిశాఖలో కొత్త పాలసీలు తీసుకువస్తున్నామని వీటిని సమర్థవంతంగా అమలు చేసి ఆర్థిక పురోగతి సాధించాలని సిఎం అన్నారు. ప్రజల జీవన ప్రమాణాలు పెంచడంతో పాటు ప్రజలపై అదనపు భారం లేకుండా ప్రభుత్వ ఆదాయం పెంచే విధానాలను అమలు చేయాలని సిఎం అన్నారు. వ్యవసాయం రంగంలో సమగ్ర యాంత్రీకరణ ద్వారా సాగు ఖర్చులు తగ్గించవ్చున్నారు. ప్రభుత్వం అంటే పథకాలు ఇవ్వడంమాత్రమే కాదని ఆయా రంగాలను బలోపేతం చేసి ప్రజల ఆదాయాలను పెంచడం ముఖ్యమని అన్నారు. 2014 తరువాత విభజన కష్టాలు ఉన్నా నాడు తీసుకున్న నిర్ణయాలతో రాష్ట్రం 13.7 శాతం గ్రోత్ రేట్ సాధించిందని అయితే తరువాత అధికారంలోకి వచ్చిన వైఎస్సార్సీ ప్రభుత్వ రివర్స్ నిర్ణయాలతో వృద్ధి రేటు 10.59 శాతానికి తగ్గిందని సిఎం అన్నారు. 2019లో తెలంగాణతో పోల్చితే ఎపి జిఎస్డీపిలో వ్యత్యాసం కేవలం 0.20 శాతం ఉండేదని ఆ వ్యత్యాసం 2024కు 1.5 శాతానికి పెరిగిందని సిఎం అన్నారు.

2014-15 మధ్య ఎపి ప్రజల తలసరి ఆదాయం రూ.93,903 ఉండగా నాటి తెలుగుదేశం ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలతో తలసరి ఆదాయం 2019 నాటికి రూ.1,54,031 పెరిగిందని సిఎం అన్నారు. తెలుగుదేశం హయాంలో తలసరి ఆదాయం వృద్ధి 13.21 శాతం ఉండగా గత ప్రభుత్వంలో అది 9.06 శాతం మాత్రమే నమోదు అయ్యింది. ప్రజల జీవన ప్రమణాలు దెబ్బతిన్నాయన్నారు. నాడు తెలంగాణకు ఎపి మధ్య తలసరి ఆదాయంలో వ్యత్యాసం >>7

### తిరుపతి లడ్డూపై 'సుప్రీం' విచారణ

# నేటికి వాయిదా



**విజయవాడ అక్టోబరు 3 ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమల లడ్డూ వివాదంపై సుప్రీంకోర్టులో శుక్రవారం ఉదయం విచారణ జరగనుంది. ధర్మాసనం మరో కేసులో బిజీగా ఉన్నందున ఇవాళ జరగాల్సిన విచారణ రేపటికి వాయిదా పడింది. శుక్రవారం ఉదయం 10:30 గంటలకు విచారణకు తీసుకోవాలని పోలిసిటర్ జనరల్ తుషార్ మెహతా ధర్మాసనాన్ని కోరారు. శ్రీవారి లడ్డూ తయారీలో కల్తీ నెయ్యిని వినియోగించారనే ఆరోపణలపై దర్యాప్తునకు ఎపి ప్రభుత్వం ఏర్పాటుచేసిన ప్రత్యేక దర్యాప్తు బృందాన్నే కొనసాగించాలి లేదంటే స్వతంత్ర సంస్థను ఏర్పాటుచేయాలా? అని సుప్రీంకోర్టు కేంద్ర ప్రభుత్వం అభిప్రాయాన్ని కోరింది. దీనిపై ఏ విషయాన్ని గురువారం చెప్పాలని సొలిసిటర్ జనరల్ తుషార్ మోహతాకు సూచించింది. కోట్లమంది భక్తుల మనోభావాలతో ముడిపడిన ఈ వివాదంపై సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి ఆధ్వర్యంలో ప్రత్యేక విచారణ జరిపించాలని కోరుతూ మాజీ ఎంపీ సుబ్రహ్మణ్యస్వామి టిటిడి బోర్డు మాజీ అధ్యక్షుడు, ప్రస్తుత వైఎస్సార్సీ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి, విక్రమ్‌సంపత్ అనే భక్తుడు, సుదర్శన్ టివి ఎడిటర్ సురేష్ దాఖలుచేసిన ప్రజాప్రయోజన వ్యాజ్యాలపై విచారణ చేపట్టిన జస్టిస్ బీఆర్ గవాయి జస్టిస్ కేవీ విశ్వనాథన్‌లతో కూడిన ధర్మాసనం ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో ఇవాళ జరగాల్సిన విచారణ శుక్రవారానికి వాయిదా పడింది.

### రైల్వే సిబ్బందికి 78 రోజుల బోనస్

**దేశ వ్యాప్తంగా 11,72,240 మందికి**

**ఒక్కొక్కరికి రూ.17,951లు**

**గుంతకల్లు రైల్వే, అక్టోబరు 3 ప్రభాతవార్త:** కేంద్ర రైల్వే మంత్రిత్వ శాఖలో పని చేస్తున్న 11.72 లక్షల మంది సిబ్బందికి కేంద్ర ప్రభుత్వం 78 రోజుల ఉత్పాదకతతో కూడిన బోనస్‌ను మంజూరు చేసింది. నిబంధనలప్రకారం ఒకొక్క కార్మికుడికి 17,951ల చొప్పున భారతీయ రైల్వేలో పని చేస్తున్న మొత్తం 11,72,240 మంది సిబ్బందికి 2023-24 ఆర్థిక సంవత్సరానికిగాను రూ.2,02,857 కోట్ల రూపాయల బోనస్‌ను మంజూరు చేస్తూ గురువారం ప్రధానమంత్రి నరేంద్రమోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర క్యాబినెట్ సమావేశంలో ఈమేరకు ఆమోదించినట్లురైల్వే బోర్డు అధికార వర్గాలు తెలిపాయి.

### మరో 5 భాషలకు ప్రాచీన హోదా

**కేంద్రకేబినెట్ నిర్ణయం**

**న్యూఢిల్లీ, అక్టోబరు 3:** దేశంలోని ఐదు భాషలకు కేంద్రకేబినెట్ గురువారం ప్రాచీన భాష హోదా కల్పిస్తూ ఆమోదం తెలిపింది. మరాఠి, బెంగాలి, పాలి, ప్రాకృత్, అస్సామీ భాషలకు ప్రాచీన హోదా కల్పించాలని కేంద్రం నిర్ణయించింది. కేబినెట్ తాజా నిర్ణయంతో ఇపుడు ప్రాచీన భాష హోదా కలిగిన భాషలు ఆరునుంచి 11కు పెరిగింది. అంతకుముందు తమిళం, సంస్కృతం, తెలుగు, కన్నడ, మళయాళం, ఒడియా భాషలకు ప్రాచీనహోదా కల్పించింది. తమిళభాషకు 2004లో ఈ హోదాలభిస్తే ఒడియాకు 2014లో ప్రాచీనభాష హోదా కల్పించింది. ప్రాచీనభాష హోదా రావాలంటే కనీసం వెయ్యేళ్లకుపైగా ఈ భాషా చారిత్రకగ్రంథాలుండాలి. ప్రాచీన సాహిత్యం, తరాలవెంబడి వక్తలకు ప్రధాన భాషగా ఉండాలి. ఈ సాహితీ సాంప్రదాయం సొంతం అయి ఉండాలి. మరాఠికి హోదా కల్పించాలని 2013లోనే మహారాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదన పంపించింది. అంతర్‌మంత్రిత్వశాఖల సంప్రదిపుల్లో కేబినెట్‌కు 2017లో >>2

### జత్వానీ కేసు:

### ఐపిఎస్‌ల ముందస్తు బెయిలుపై విచారణ

# వాయిదా

**విజయవాడ అక్టోబరు 3 ప్రభాతవార్త ప్రతినిధి:** ముందస్తు బెయిల్ మంజూరు చేయాలంటూ ఐపిఎస్ అధికారులు కాంతి రాణా, విశాల్ గున్నీ, ఎసిపి, సిఐ హైకోర్టు న్యాయవాది ఇంకోల్లు వెంకటేశ్వరరావు దాఖలు చేసిన పిటిషన్లపై విచారణ ఈ నెల 15కు వాయిదా పడింది. కౌంటరు వేసేందుకు సమయం కావాలని ఎజి కోర్టును అభ్యర్థించారు.

దీంతో విచారణ ఈ నెల 15కి వాయిదా పడింది. అరెస్టు విషయంలో తొందరపాటు చర్యలు వద్దంటూ గతంలో ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను హైకోర్టు పొడిగించింది. ముంబయి నటి కాదంబరీ జత్వానీ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా ఇబ్రహీం పట్నం పోలీసులు వీరిపై కేసు నమోదు చేసారు.



గురువారం తిరుపతిలో వారాహి డిక్లరేషన్ సభలో పాల్గొన్న డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్

### వైసిపిని ఒక్కసీటును

# దాటనివ్వం

- సనాతన ధర్మ పరిరక్షణకు బోర్డు ఏర్పాటు చేయాలి
- ఉదయనిధి స్టాలిన్ వ్యాఖ్యలు బాధాకరం
- టిటిడి మాజీ ఇఒ ధర్మారెడ్డి ఏమయ్యాడో?
- వారాహి డిక్లరేషన్ సభలో డిప్యూటీ సిఎం పవన్

**తిరుపతిరూరల్, అక్టోబరు 3, ప్రభాతవార్త:** సనాతన ధర్మ పరిరక్షణ కోసం కశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు ఏకం కావాలని ఉప ముఖ్య మంత్రి పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు. సనాతన ధర్మ పరిరక్షణకు బోర్డు ఏర్పాటు చేయాలని, ఆ బోర్డుకు ప్రతి యేటా నిధులు మంజూరు చేయాలన్నారు. విశ్వాసాలకు భంగం కలిగించే చర్యలు అరికట్టే చట్టం తీసుకురావాలన్నారు. ఏ మతానికి ఏ ధర్మానికి భంగం వాటిల్లకుండా ఒకేలా స్పందిద్దాం అని పిలుపు నిచ్చారు. సనాతన ధర్మాన్ని మనం ఆరాధించుకుందాం... ఇస్లాం, క్రిష్టియన్, బౌద్ధ, జైన మతాలను గౌరవిద్దాం. సనాతన ధర్మంపై దాడి జరిగిన, అపహాస్యం చేసిన, దూషించిన ప్రాణాలు పణంగా పెట్టి పరిరక్షించుకుందాం అని ప్రతిజ్ఞ చేయించారు. గురువారం తిరుపతిలో ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ 'వారాహి డిక్లరేషన్' సభను నిర్వహించారు.

ఈ సభలో ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ నేను ఉప ముఖ్య మంత్రిగా రాలేదు...జనసేన అధినేతగా నేను ఇక్కడికి రాలేదని, సనాతన ధర్మ పరిరక్షణకు వచ్చానని స్పష్టం చేసారు. శ్రీవారిపై తనకు అచెంచల విశ్వాసం కలదని, త్రికరణ >>2

# డిపాజిటర్లకు రూ.50 కోట్లు టోపీ!

**చిలకలూరిపేట ఐసిఐసిఐ బ్యాంక్‌లో గోల్‌మాల్**

**డిపాజిట్లపై ఖాతాదారులకు తెలియకుండా ఒడి తీసుకొన్న బ్యాంక్ సిబ్బంది**

**బ్యాంక్ వద్ద ఖాతాదారుల ఆందోళన**

**వివరాలు సేకరిస్తున్న డిఎస్‌పి, సిఐ**



పోలీసుల వద్ద తమ గోడు వెళ్లబోసుకుంటున్న ఖాతాదారులు

**చిలకలూరిపేట,అక్టోబరు 3,ప్రభాతవార్త:** పల్నాడు జిల్లా చిలకలూరిపేట పట్టణం లోని ఐసిఐసిఐ బ్యాంక్‌లో ఖాతాదారులు దాచుకున్న డిపాజిట్లను, తాకట్టుపెట్టిన బంగారు నగలను బ్యాంక్‌లో పనిచేస్తున్న సిబ్బంది గోల్‌మాల్ చేసి షుమారు రూ50 కోట్ల వరకు నొక్కేసిన సంఘటన పట్టణంలో తీవ్ర సంచలనం అయింది. వివరాలు ఇలా ఉన్నాయి. బ్యాంక్‌లలో 2019 నుంచి కోట్ల రూపాయిలు డిపాజిట్ చేసుకున్న కొంతమంది ఖాతాదారులకు ప్రతి నెల డిపాజిట్లపై వడ్డీ వచ్చే విధంగా ఏర్పాటు చేసుకున్నారు. గతనెల వరకు ఆ డిపాజిట్లకు వడ్డీని జమ చేస్తున్నారు. ఈ నెల 3వ తారీఖు అయినా డిపాజిట్ మీద వడ్డీ జమకాకపోవడంతో బ్యాంకు వద్దకువచ్చి డిపాజిట్ మీద వడ్డీ ఎందుకు జమచేయలేదని ఖాతాదారులు అడిగారు. మీరు డిపాజిట్ చేసిన కాగితాలు తీసుకురమ్మనమని అధికారులు తెలిపారు.

వారు డిపాజిట్ చేసిన కాగితాలు తీసుకువస్తే ఇవి ఎక్కడ చేశారు, ఇవి బ్యాంక్ రికార్డులలోలేవు అని చెప్పడంతో ఖాతాదారులు ఒక్కసారిగా నిర్ఘాంతపోయారు. బ్యాంకులో పనిచేసిన మేనేజర్ నరేష్, పవన్‌లు ఖాతాదారులు ఇళ్లవద్దకే వెళ్లి బ్యాంక్‌లో డిపాజిట్ చేయండి ఎక్కువ వడ్డీవస్తుంది అని >>2

# డ్రగ్స్ రహిత రాష్ట్రం చేస్తాం

**సాంకేతిక పరిజ్ఞానంతో గంజాయిపై ఉక్కుపాదం**

**యాంటీ నార్కోటిక్స్ టాస్క్‌ఫోర్స్ విధి విధానాలపై చర్చ**

**ఫిర్యాదుల కోసం టోల్‌ఫ్రీ.. 1908**

**కేబినెట్ సబ్‌కమిటీ భేటీలో మంత్రి నారా లోకేష్**



గురువారం కేబినెట్ సబ్‌కమిటీ భేటీలో మాట్లాడుతున్న మంత్రి నారా లోకేష్

**అమరావతి, అక్టోబరు 3, ప్రభాతవార్త :** సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తృతంగా వినియోగించి గంజాయి, డ్రగ్స్ నియంత్రణకు కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ పోలీస్ ఉన్నతాధికారులకు సూచించారు. గురువారం రాష్ట్ర సచివాలయంలో హోంమంత్రి వంగలపూడి అనిత అధ్యక్షతలో జరిగిన రాష్ట్రంలో గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల నియంత్రణకు ఏర్పాటైన మంత్రుల ఉపసంఘం రెండవ సమావేశంలో నారా లోకేష్ మాట్లాడుతూ గంజాయి ఇతర మాదక ద్రవ్యాల నియంత్రణకు కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఇపుడు చేయకపోతే ఒక తరాన్ని నష్టపోతామని హెచ్చరించారు. గంజాయి దుష్పరిణామాలపై ప్రజల్లో అవగాహన కల్పించడం కోసం డోర్‌టు డోర్ కాంపెయిన్ చేయాలన్నారు. గంజాయి సాగును అరికట్టడంతో పాటు ఇతర రాష్ట్రాల నుండి వస్తున్న గంజాయివిషయంలో ఆయా ప్రభుత్వాలతో సమన్వయం చేసుకోవాలన్నారు. సాంకేతిక >>2






గురువారం హైదరాబాద్‌లో అగ్రసేన్ మహరాజ్ జయంతి వేడుకల్లో ప్రసంగిస్తున్న మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, హైదరాబాద్ సిపి సివి ఆనంద్, అఖిల భారత వైశ్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షుడు, 'వార్త' సిఎండి డాక్టర్ గిరీష్ కుమార్ సంఘీ




వేడుకల్లో అఖిల భారత వైశ్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ గిరీష్ కుమార్ సంఘీని సన్మానిస్తున్న ఫెడరేషన్ సభ్యులు



వేడుకల్లో పాల్గొన్న ఫెడరేషన్ సభ్యులు, ఆహూతులు

## అగ్రసేన్ మహరాజ్ సమానత్వం, శాంతికి

# నిలువెత్తు నిదర్శనం

>> అగ్రసేన్ దయగల కుమారుడిగా పెరిగాడు, ఆయన ఎవరినీ కూడా చిన్నచూపు చూసేవాడు కాదు. యవ్వనంలో ఉన్నప్పుడు నాద మహారాజు కుమార్తె రాకుమారి మాధవి దేవి స్వయం వరానికి హాజరైనాడు. ప్రపంచ మహారాజులు దేవేంద్రుడు కూడా ఈ స్వయం వరంకు హాజరైనా రాకుమారి మాధవి అగ్రసేన్ మహరాజ్ మెడలో పూలమాల వేసి పెళ్లాడింది. ఈ వివాహం వల్ల రెండు రాజ వంశాలు రెండు రాజ్యాల సంస్కృతులు ఏకమయ్యాయని తెలిపారు. అగ్రసేన్ మహరాజ్ సూర్యవంశానికి చెందిన రాకుమారుడు, మాధవి నాగవంశానికి చెందిన రాకుమారి అని ఆయన చెప్పారు. రాకుమారి మాధవి సౌందర్యం పట్ల మోహితుడైన దేవేంద్రుడు ఆమెను పెళ్లి చేసుకోవాలని అనుకున్నప్పటికీ కుదరకపోవడంతో ఆమె భర్త అగ్రసేనుడి మీద ఈర్ష్యను పెంచుకున్నాడని తెలిపారు. దీంతో ప్రతాప్‌నగర్‌లో కరువు వచ్చే విధంగా ఇంద్రుడు కుట్రను చేయడంతో శివుని తపస్సు చేసి ఆయన మహాలక్ష్మి అనుగ్రహం పొందుమని చెప్పాడన్నారు. మహాలక్ష్మి ప్రత్యక్షమై వైశ్ సమాజంలో చేరి ధనాన్ని సంపాదించమని ఆశీర్వదించింది. దీంతో క్షత్రియ ధర్మాన్ని వదిలి ఆయన కొత్త సామ్రాజ్యాన్ని స్థాపించి ప్రజల సంపద కోసం యజ్ఞాలు చేశారని చెప్పారు. అగ్రసేన్ మహరాజ్ సంపద సృష్టిలో మూగ జీవాలను, బలహీనులను బలిచేయొద్దనే భావన కలిగి ఉన్నాడని చైర్మన్ గుత్తా వివరించారు. అగ్రసేన్ మహరాజ్ అహింసా మార్గంలో వెళ్లాడనీ, ప్రజల మీద పీడన, దాడులు చేయడం, రాజవంశాల బలహీనతగా ఆయన భావించేవాడని అన్నారు. అగ్రసేన్ మహరాజ్ స్ఫూర్తితో ప్రతీ ఒక్కరూ ఈర్ష్య వంటి గుణాన్ని త్యజించాలనీ ఆయన సూచించారు. పరస్పరంగా సహకరించుకుంటూ ప్రతీ ఒక్కరూ ఉంటే శాంతి నెలకొంటుందన్నది అగ్రసేనుడి సిద్ధాంతమని గుత్తా చెప్పారు. అగ్రసేనుడు పులులు, తోడేళ్లు అడుకునే ప్రాంతంలోనే రాజ్యస్థాపన చేశాడనీ, బలవంతుడు బలహీనుడికి మధ్య మైత్రీ సంబంధం ఉండాలనే ముందు తరాల వారికి సందేశం ఇవ్వడానికి ఇది ఎంతగానో దోహదం చేసిందని చెప్పారు.

కాంగ్రెస్ రాజ్యసభ సభ్యుడు ఎం.అనిల్‌కుమార్ యాదవ్ మాట్లాడుతూ అగ్రసేనుడు నిజమైన సోషలిస్టనీ, మానవతావాదిగా శాంతిని పెంపొందించేందుకు ఆయన తన రాజ్యాధికారాన్ని ఉపయోగించారనీ చెప్పారు. అగ్రసేన్ మహరాజ్ 5148వ జయంతి ఉత్సవాలు నిర్వహించడం అద్భుతమని ఆయన ప్రశంసించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు ఏపి జితేందర్ రెడ్డి మాట్లాడుతూ ధర్మం నిలబెట్టడం కోసం ఎంతటి వారితోనైనా తలపడాలనే స్ఫూర్తిని ఇవ్వడమే కాకుండా శాంతి, సౌభ్రాతృత్వంతో సంపదను సృష్టించాలని బోధించిన అగ్రసేనుడు సమాజానికి దారి చూపిన మార్గదర్శకుడని కొనియాడారు.

హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సివి ఆనంద్ మాట్లాడుతూ సత్యం, శాంతి, కరుణ అహింసతో జీవించాలని అగ్రసేన్ మహరాజ్ సమాజానికి బోధించాడనీ, మనం ఆయన అడుగుజాడల్లో నడిస్తే అదే నిజమైన నివాళి అని అన్నారు. నేను అడిషనల్ ట్రాఫిక్ సిపిగా ఉన్నప్పుడు 2009లో ఈ విగ్రహాన్ని ఆవిష్కరించారని గతాన్ని గుర్తు చేసుకున్నారు. అగ్రసేనుడు ఒక మానవతావాది అని ఆయన నివాళులు అర్పించారు.

అఖిల భారత వైశ్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షుడు, మాజీ రాజ్యసభ సభ్యుడు, వార్త సిఎండి డాక్టర్ గిరీష్ కుమార్ సంఘి మాట్లాడుతూ అగ్రసేన్ మహరాజ్ ధైర్య సాహసాలు నేటి యువతరానికి ఆదర్శనీయంగా ఉంటాయని అన్నారు. కుల మత రహిత సమాజం కోసం ఆయన కృషి చేశారనీ వివరించారు. ప్రజా సంక్షేమం కోసం వ్యాపార విధానాలు ఆచరించి అందరికీ ఉపాధి లభించేలాగా అగ్రసేన్ మహరాజ్ తన రాజ్య విధానాలను రూపకల్పన చేసుకున్నారనీ, ఇది నేటి పాలకులకు కూడా మార్గదర్శకత్వం వహిస్తుందని చెప్పారు.

సంపద సృష్టి సమాజ హితం కోసం మాత్రమే జరగాలనీ ఆయన భావించారని కొనియాడారు. అగర్వాల్ సమాజం ఇక్కడ అత్యధిక సంఖ్యలో నివసిస్తున్న కారణంగా ఈ ప్రాంతానికి మహరాజ్ అగ్రసేన్ చౌక్‌గా నామకరణం చేయడం గర్వంగా ఉందని పేర్కొన్నారు. వైఎస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఇంత రద్దీగల ప్రాంతంలో అగ్రసేన్ మహరాజ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడానికి పూర్తిగా సహకరించారని, రెండు రోజుల్లోనే ప్రభుత్వ ఉత్తర్వులు విడుదల అయ్యేలా చేశారని, ఇది అగర్వాల్ సమాజం గుర్తుంచుకుని ఆయనకు కృతజ్ఞత చూపాల్సిన అవసరం ఉందని చెప్పారు.

సివి ఆనంద్ ఆ రోజుల్లో అడిషనల్ ట్రాఫిక్ సిపిగా ఉంటూ అంత రద్దీ ప్రాంతంలో విగ్రహాన్ని ఏర్పాటు చేయడానికి చొరవ చూపించారనీ గుర్తు చేశారు. ఆయన ముక్కు సూటిగా ఉండే వ్యక్తి అనీ ఆయన ప్రస్తుతం నగర సిపిగా ఉండటం మన అదృష్టమన్నారు. అదే విధంగా మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, జితేందర్ రెడ్డి తనకు చిరకాల మిత్రులనీ, ముగ్గురం కలిసి ఒకే కాలేజీలో చదువుకున్నామని ఆయన ఈ సందర్భంగా చెప్పారు. గుత్తా సుఖేందర్‌రెడ్డి ఉమ్మడి రాష్ట్రంలోనే డెయిరీ డెవలప్‌మెంట్ ఎంతో కృషి చేశారని, ఆయన కుటుంబంకూడా అదే బాటలో నడుస్తుంద న్నారు. అనేక సార్లు ఎంపీగా గెలిచిన ఆయన శాసనమండలి చైర్మన్‌గా అగ్రసేన్ జయంతి ఉత్సవానికి రావడంతో సంతోషకరమన్నారు.

ఈ కార్యక్రమానికి డాక్టర్ గిరిష్‌కుమార్ సంఘీ అధ్యక్షత వహించారు. అఖిల భారత వైశ్ ఫెడరేషన్ జాతీయ ప్రధాన కార్యర్శి గోపాల్ మోర్ కార్యక్రమ నిర్వహణ చేశారు. కన్వీనర్ బద్రి విశాల్ బన్సల్ సమన్వయం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులకు సన్మానం చేశారు. సురేష్ జగ్నానీ వందన సమర్పణ చేశారు. కార్యదర్శి సుభాష్ అగర్వాల్‌తో పాటు నరేంద్రకుమార్ గోయల్, జ్యోతిప్రకాశ్ టిబ్రువాల్, అజయ్ అగర్వాల్, మహేశ్ అగర్వాల్, అగ్రసేన్ మార్గ శాఖ అగర్వాల్ సమాజ్ అగ్రసేన్ అధ్యక్షుడు మున్నాలాల్ అగర్వాల్, రాజేందర్ కుమార్, ప్రమోద్‌కుమార్ అగర్వాల్, తారాచంద్ బన్సల్, దినేశ్ బన్సాల్, బద్రిప్రసాద్ అగర్వాల్, ప్రేమలతా అగర్వాల్ తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ రహిత రాష్ట్రం చేస్తాం

>> పరిజ్ఞానానికి ఎఐ అనుసంధానించి మెరుగు అయిన ఫలితాలు రాబట్టాలన్నారు. విజిబుల్ పోలీసింగ్‌తో పాటు ఇన్విజిబుల్ పోలీసింగ్‌పైనా దృష్టి సారించాలని, ఇతర రాష్ట్రాల్లో అమలవుతున్న బెస్ట్ ప్రాక్టీసెస్‌పై అధ్యయనం చేయాలని, గ్రామ, వార్డు సచివాలయ సిబ్బందితో పాటు మహిళా పోలీస్ సేవలను వినియోగించాలన్నారు. కెజి నుండి పిజి వరకు విద్యార్థులకు అవగాహన కల్పించేలా వీడియో ప్రదర్శన చేపడతామన్నారు. యువగళం పాదయాత్రలో గంజాయి వల్ల ప్రజలు పడుతున్న బాధలుస్వయంగా చూశానని, మంగళగిరిలోనూ గంజాయి సరఫరాపై మహిళలు పెద్ద ఎత్తున ఫిర్యాదులు చేస్తున్నారన్నారు. గంజాయి, డ్రగ్స్ దుష్పరిణామాలపై అవగాహన కల్పించేందుకు సెలబ్రిటీలను భాగస్వామ్యం చేస్తామన్నారు.

**ఎపి యాంటి నార్కోటిక్స్ టాస్క్‌ఫోర్స్ విధివిధానలపై చర్చ:**
గంజాయి, డ్రగ్స్ నియంత్రణకు ఏర్పాటు చేయనున్న ఎపి యాంటి నార్కోటిక్స్ టాస్క్‌ఫోర్స్ విధివిధానలపై సమావేశంలో సమగ్రంగా చర్చించారు. ప్రభుత్వం ఏర్పడిన వందరోజుల్లో గంజాయి డ్రగ్స్, నియంత్రణకు చేపట్టిన చర్యలను పోలీస్ ఉన్నతాధికారులు వివరించారు.
అమరావతిలో నార్కోటిక్ పోలీస్ స్టేషన్ ఏర్పాటుతో 26 జిల్లాల్లో నార్కోటిక్ కంట్రోల్ సెల్స్ నెలకొల్పనున్నట్లు మంత్రి నారాలోకేష్ వెల్లడించారు. ఫిర్యాదులకోసం 1908 టోల్‌ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల నియంత్రణకు ఏర్పాటైన మంత్రుల ఉపసంఘంలోని మంత్రులు కొల్లు రవీంద్ర, సత్యకుమార్ యాదవ్, గుమ్మిడి సంధ్యారాణి, డిజిపి ద్వారకా తిరుమలరావు, ఇతర పోలీస్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# రూ.50 కోట్లు టోపీ!

>> చెప్పి కొంతమందిదగ్గర ఆ డబ్బును బ్యాంక్‌లో వేసినట్లు, బ్యాంక్ పేరుమీద ఆ డిపాజిట్ చేసినట్లు ఆ కాగితాలను వారికి ఇచ్చారు.అయితే ఆ వివరాలు ఏమీ బ్యాంక్ రికార్డు లలో లేకపోవడంతో ఖాతాదారులు నిర్ఘాంతపోయారు. అయితే ఇప్పటివరకు ఆ డిపాజిట్లు మొత్తం తమ స్వంతానికి వాడుకున్న బ్యాంక్ సిబ్బంది ప్రతినెల ఖాతాదారులకు వడ్డీని ప్రైవేటు ఖాతాలనుంచి వారికి జమ చేస్తూ వచ్చారు. అయితే ఈ నెల అవి వేయకపోవడంతో ఖాతాదారులకు అనుమానం వచ్చి బ్యాంక్‌ను సంప్రదించగా అక్కడ డిపాజిట్ చేయించిన మేనేజర్ నరేష్ లేదు. ప్రస్తుతం ఉన్న మేనేజర్ కంప్యూటర్‌లో దాని వివరాలు సేకరించి చూడటంతో అవి రికార్డులలో లేనట్లు తెలిసింది. దీనితో ఖాతాదారులు బ్యాంక్ ఆవరణలోనే కుప్ప కూలిపోయారు. మరొక రకంగా బ్యాంక్‌లో నేరుగా డిపాజిట్ చేసిన ఖాతాలపై కూడా ఖాతాదారుల సంతకాలను ఫోర్జరీ చేసి దానిమీద 100శాతం ఓడిలను తీసుకున్నారు. ఈ విధంగా ఇప్పటికే 30నుంచి 40మంది ఖాతాదారులు బ్యాంక్ వద్దకు వచ్చి ఆందోళన వ్యక్తం చేశారు. వీరందరివి కలిపి షుమారు రూ 30 నుంచి 40 కోట్లవరకు ఉన్నాయి. ఇంతపెద్ద మొత్తాలు వారికి ఎలా వచ్చాయని విలేకరులు ప్రశ్నించగా 4 సంవత్సరాల క్రితం చిలకలూరిపేట బైపాస్ రోడ్‌లో తమకు చెందిన పొలాలు పోయాయని, ఒక్కొక్క ఎకరాకు కోటినుంచి రెండు కోట్ల రూపాయిలు వరకు ప్రభుత్వం నష్టపరిహారం ఇచ్చిందని, ఆ మొత్తాలను ఈ బ్యాంక్‌లో జమచేసి నెలనెలా వడ్డీ తమ ఖాతాలకు వేసే విధంగా వేయించుకున్న సిబ్బంది ఏర్పాటు చేశారన్నారు.

# 7 న ఢిల్లీకి సిఎం చంద్రబాబు

**విజయవాడ అక్టోబరు 3 ప్రభాతవార్త ప్రతినిధి:** సిఎం చంద్రబాబు ఈ నెల 7 న ఢిల్లీ వెళ్లనున్నారు. ప్రధాని మోడీ,అమిత్‌షాలతో పాటు పలువురు కేంద్రమంత్రులతో ఆయన భేటీ కానున్నారు. రాజధాని అమరావతికి నిధులు, మరికొన్ని ఇతర అంశాలకు కేంద్ర సాయాన్ని కోరే అవకాశముంది. మరోవైపు రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో సమావేశమైన రాష్ట్రానికి సంబంధించిన అంశాలపై సిఎం చర్చించనున్నారు.

THE GOVERNMENT OF BODOLAND
Results of 03/10/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:14
1st Prize Rs.100000/- 524170
2nd Prize Rs.7000/- 29579
3rd Prize Rs.3500/-
08821 35361 37141 45652 48688
49524 74026 84482 88157 91528
4th Prize Rs.200/-
0154 0212 2229 2550 3803
4163 5335 6080 6766 7476
5th Prize Rs.100/-
0093 1607 1743 2119 2175
5767 6498 8566 8617 9995
6th Prize Rs.50/-
0062 1841 3168 5112 7266 9177
0156 1850 3320 5150 7289 9257
0446 1865 3351 5225 7314 9275
0471 1923 3397 5448 7488 9289
0660 2034 3641 5622 7520 9304
0776 2233 3729 5819 7613 9336
0907 2321 3939 5865 7676 9417
0933 2403 4058 5883 7680 9449
0994 2424 4121 6033 7742 9455
1066 2442 4352 6185 7810 9691
1068 2649 4397 6264 7869 9764
1107 2673 4447 6352 8061 9868
1139 2949 4604 6801 8365 9877
1316 2957 4636 6808 8406 9883
1468 3089 4703 6872 8474 9974
1641 3152 4777 7138 8704
1714 3164 5067 7155 8949

SINGAM SERIES Dr No:14
1st Prize Rs.100000/- 300424
2nd Prize Rs.7000/- 99849
3rd Prize Rs.3500/-
00888 05937 10382 31712 32091
43782 47343 57557 70971 98260
4th Prize Rs.200/-
0149 0761 1058 1221 1275
2394 2813 5881 7298 7539
5th Prize Rs.100/-
0445 0907 2627 2711 2972
3754 4020 4360 6036 6677
6th Prize Rs.50/-
0105 1699 3573 5089 6838 8601
0172 1728 3585 5312 6870 8660
0184 1749 3753 5430 6914 8739
0274 1958 3799 5463 7064 9051
0309 2254 3894 5576 7980 9065
0344 2286 3979 5786 8029 9315
0378 2577 4029 5813 8105 9354
0447 2613 4039 5879 8124 9438
0515 2930 4112 6044 8132 9440
0599 2959 4231 6059 8134 9443
0718 3011 4303 6111 8172 9470
1177 3033 4415 6159 8265 9736
1224 3045 4437 6237 8275 9742
1244 3220 4448 6534 8282 9775
1368 3348 4517 6705 8313 9975
1420 3434 4562 6753 8554
1488 3520 4626 6769 8582

KUIL SERIES Dr No:14
1st Prize Rs.100000/- 960360
2nd Prize Rs.7000/- 64417
3rd Prize Rs.3500/-
16304 33267 35623 46544 48412
49984 55552 67975 68180 88273
4th Prize Rs.200/-
0243 3864 4049 4304 4739
4836 4964 6047 6442 8618
5th Prize Rs.100/-
1346 1833 3280 3610 3622
4924 6421 8887 8912 9721
6th Prize Rs.50/-
0101 1321 3907 5080 6696 8329
0264 1587 3923 5096 6725 8475
0368 1680 3930 5115 6738 8527
0377 1882 4000 5296 6842 8531
0493 1979 4193 5302 7248 8562
0534 2545 4235 5530 7454 8608
0597 2787 4256 5621 7531 8625
0652 2845 4325 5672 7690 8748
0683 3085 4435 5679 7717 9195
0761 3208 4468 5809 7736 9223
0820 3370 4543 6119 7763 9334
0959 3430 4556 6138 8001 9338
0963 3471 4767 6297 8076 9359
0966 3558 5007 6300 8177 9948
1139 3717 5021 6380 8213 9978
1188 3828 5028 6381 8269
1282 3869 5059 6550 8326

ROSA SERIES Dr No:14
1st Prize Rs.100000/- 398493
2nd Prize Rs.7000/- 65943
3rd Prize Rs.3500/-
00138 04599 22361 24580 25647
41260 42733 60493 72960 95672
4th Prize Rs.200/-
2823 3568 5576 5713 6328
7341 7698 8617 9585 9734
5th Prize Rs.100/-
0882 2610 3706 6220 6222
6498 6705 7410 7493 8812
6th Prize Rs.50/-
0093 1354 2853 4634 6655 8509
0154 1425 3054 4680 6757 8559
0155 1452 3113 4681 6780 8643
0209 1904 3129 4978 6809 8717
0346 1921 3241 5151 6845 8788
0424 1996 3518 5466 6894 8842
0459 2053 3708 5585 7007 8954
0499 2118 3798 5587 7417 9006
0574 2204 3966 5712 7451 9048
0613 2272 4040 5761 7658 9204
0614 2372 4247 5929 7694 9277
0647 2397 4288 5986 7811 9410
0723 2426 4314 6011 8002 9421
0785 2466 4344 6144 8235 9493
0966 2654 4482 6249 8355 9586
0979 2768 4511 6435 8378
0996 2774 4512 6562 8405

DEAR SERIES Dr No:14
1st Prize Rs.100000/- 865530
2nd Prize Rs.7000/- 03353
3rd Prize Rs.3500/-
08658 15757 17525 20118 36847
44920 67174 69287 71425 96290
4th Prize Rs.200/-
0315 3200 3318 3351 5666
5907 6328 7018 7272 8241
5th Prize Rs.100/-
0390 1293 2739 5473 5691
7302 7891 7994 8763 9266
6th Prize Rs.50/-
0031 1655 3727 5006 6923 8344
0137 1675 3772 5101 6928 8401
0156 1967 3791 5160 7061 8467
0328 2065 3868 5271 7243 8561
0405 2351 4013 5290 7256 8635
0430 2427 4060 5330 7408 8756
0553 2537 4200 5354 7410 8811
0609 2635 4348 5771 7559 8859
0717 2851 4388 6197 7697 8896
0730 2857 4490 6268 7719 8933
0789 2898 4540 6360 7788 9171
0804 2946 4584 6392 7801 9311
0820 3066 4637 6726 7805 9716
0850 3219 4639 6748 7828 9881
0977 3471 4712 6797 7909 9998
1117 3629 4857 6800 7948
1375 3714 4871 6905 8224

THANGAM SERIES Dr No:14
1st Prize Rs.100000/- 749908
2nd Prize Rs.7000/- 73561
3rd Prize Rs.3500/-
07864 09851 13406 29387 40110
60942 70956 71217 85027 85568
4th Prize Rs.200/-
0055 0421 1672 2421 4807
5322 6472 6680 7973 8259
5th Prize Rs.100/-
0682 1105 1359 2615 2776
2839 5875 7358 7393 8374
6th Prize Rs.50/-
0101 2091 3175 4788 6803 8030
0305 2128 3279 5019 6834 8077
0839 2327 3426 5234 6840 8090
0909 2404 3439 5500 6864 8271
1166 2490 3665 5559 7021 8797
1178 2516 3697 5715 7092 8984
1190 2713 3771 5800 7148 9171
1197 2752 3858 5881 7241 9320
1346 2888 3897 6029 7459 9372
1387 2935 3911 6065 7478 9454
1517 2943 3998 6213 7566 9494
1520 2944 4174 6242 7619 9802
1679 3033 4353 6396 7637 9826
1681 3143 4398 6452 7674 9966
1887 3153 4502 6611 7777 9977
1990 3169 4629 6638 7867
2063 3172 4692 6760 7925

THE GOVERNMENT OF BODOLAND
Results of 03/10/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:14
1st Prize Rs.100000/- 422114
2nd Prize Rs.7000/- 72738
3rd Prize Rs.3500/-
08141 11056 13887 18142 25485
57735 62018 62328 90034 92049
4th Prize Rs.200/-
0606 0745 3095 4718 4982
6510 6949 7026 8315 9846
5th Prize Rs.100/-
0013 2514 2526 2628 3148
4936 5134 6468 7319 7787
6th Prize Rs.50/-
0201 1602 3691 5178 6699 8322
0228 1664 3752 5197 6805 8548
0272 1671 3771 5281 6858 8763
0470 1792 3870 5296 7006 8823
0518 1818 3967 5326 7109 8914
0642 1902 3969 5350 7113 8923
0758 2302 4118 5365 7236 9035
0873 2508 4130 5376 7491 9116
1033 2561 4157 5433 7525 9228
1054 2648 4421 5558 7560 9336
1250 2952 4498 5604 7573 9343
1267 3188 4527 5773 7705 9670
1285 3253 4673 5865 7707 9691
1295 3463 4754 6240 7767 9762
1451 3476 4853 6401 8044 9803
1517 3492 4926 6508 8156
1569 3649 5170 6553 8269

NALLANERAM SERIES Dr No:14
1st Prize Rs.100000/- 272290
2nd Prize Rs.7000/- 41859
3rd Prize Rs.3500/-
02666 05639 39947 51344 55138
59007 71812 85234 86804 98956
4th Prize Rs.200/-
0115 0148 0308 2965 3339
4143 4681 6052 8563 9777
5th Prize Rs.100/-
1576 3632 4593 4952 6366
8426 8713 9503 9532 9541
6th Prize Rs.50/-
0093 2137 4255 5793 7264 8807
0134 2179 4333 5844 7280 8932
0329 2216 4634 5898 7348 8958
0375 2372 4698 6321 7389 8981
0608 2401 5091 6333 7390 9011
0628 2526 5144 6371 7479 9155
0647 2709 5153 6480 7505 9226
0654 2748 5166 6487 7526 9266
0730 2861 5185 6559 7606 9286
0739 3208 5283 6579 7746 9288
0981 3251 5292 6690 7848 9360
1026 3276 5320 6758 7942 9480
1132 3437 5328 6966 7976 9582
1360 3482 5413 7005 8149 9631
1423 3671 5456 7026 8163 9855
1813 3758 5597 7051 8170
2064 4246 5632 7254 8535

KUMARAN SERIES Dr No:14
1st Prize Rs.100000/- 227937
2nd Prize Rs.7000/- 72902
3rd Prize Rs.3500/-
02527 12598 15994 21427 22526
39470 43487 55736 83316 89954
4th Prize Rs.200/-
1393 1600 1712 3760 4142
4329 4914 5851 6533 7898
5th Prize Rs.100/-
0626 1314 1333 1757 1783
6614 6806 7440 8257 8858
6th Prize Rs.50/-
0071 1763 3298 5008 6662 8782
0211 1780 3307 5062 6703 9186
0268 1802 3611 5089 6925 9195
0279 1945 3637 5314 7190 9389
0320 1946 3962 5659 7201 9429
0381 2030 4016 5694 7237 9606
0563 2096 4053 5787 7280 9660
0594 2142 4309 5972 7315 9662
0636 2191 4314 5992 7536 9674
0800 2513 4321 6119 7681 9753
0875 2577 4356 6146 7749 9818
1012 2597 4555 6162 7887 9854
1113 2635 4664 6163 7990 9878
1232 2771 4683 6243 8338 9910
1596 2849 4756 6264 8594 9945
1651 3084 4836 6266 8699
1721 3142 4910 6371 8780

VISHNU SERIES Dr No:14
1st Prize Rs.100000/- 782384
2nd Prize Rs.7000/- 35172
3rd Prize Rs.3500/-
01414 04220 22899 40869 46740
53088 54937 65907 72556 93063
4th Prize Rs.200/-
0657 1181 2436 3697 4866
5703 5807 8344 9041 9651
5th Prize Rs.100/-
4648 4665 4989 5797 6095
6189 6858 7981 8372 9114
6th Prize Rs.50/-
0459 2168 3785 5733 7711 8875
0692 2201 3841 5790 7755 9065
0736 2334 3985 5868 7841 9188
0784 2637 4023 6058 7860 9324
0788 2698 4254 6443 7897 9367
0842 2730 4263 6463 7919 9413
0960 2842 4389 6588 7996 9445
1003 2901 4532 6590 8077 9464
1045 2940 4564 6713 8079 9541
1055 3089 4574 6766 8105 9547
1146 3321 4658 7160 8118 9672
1220 3412 5175 7219 8137 9756
1258 3603 5412 7268 8158 9853
1399 3636 5521 7344 8257 9866
1452 3663 5537 7489 8433 9953
1621 3738 5648 7516 8572
2091 3767 5680 7517 8778

SWARNALAXMI SERIES Dr No:14
1st Prize Rs.100000/- 321648
2nd Prize Rs.7000/- 43513
3rd Prize Rs.3500/-
19592 32357 32647 54280 65176
65623 76435 87380 87785 98717
4th Prize Rs.200/-
1038 2732 2945 5578 6244
6497 7247 7689 8830 9732
5th Prize Rs.100/-
0965 2319 4141 4530 5310
6831 7521 8098 9076 9547
6th Prize Rs.50/-
0122 2297 3613 5102 6764 8008
0462 2425 3712 5138 6836 8198
0565 2463 3718 5192 6840 8343
0674 2499 4083 5260 6857 8484
0863 2699 4103 5277 6901 8595
0984 2772 4177 5423 6986 8995
1029 2787 4262 5497 7219 9018
1091 2788 4282 5498 7474 9088
1235 2842 4288 5629 7624 9319
1467 2875 4302 6001 7686 9509
1545 2972 4310 6067 7727 9636
1687 3056 4762 6124 7758 9711
1798 3107 4781 6161 7818 9821
1855 3244 4862 6174 7940 9848
1951 3340 4875 6429 7941 9857
2032 3436 4893 6642 7947
2211 3559 5029 6722 8004

LION SERIES Dr No:14
1st Prize Rs.100000/- 153696
2nd Prize Rs.7000/- 86895
3rd Prize Rs.3500/-
18408 29341 31851 42351 53316
64543 75460 75957 86615 97782
4th Prize Rs.200/-
0367 1724 2933 3308 4668
5093 5344 6547 7445 7666
5th Prize Rs.100/-
0671 2076 2652 2791 2944
3857 4651 4828 5630 7791
6th Prize Rs.50/-
0193 2282 4453 5578 6999 8375
0332 2389 4456 5742 7057 8460
0394 2486 4574 5885 7132 8469
0427 2493 4666 5900 7170 8645
0465 2501 4719 6024 7247 8651
0838 2738 4725 6052 7266 8682
0940 2741 4742 6066 7514 8703
1144 2879 4770 6140 7773 8866
1195 2982 4784 6249 7921 9003
1199 3376 4786 6251 7940 9021
1316 3402 4813 6304 8085 9194
1411 3603 4885 6361 8110 9337
1711 3697 5037 6391 8121 9706
2011 3839 5145 6538 8180 9751
2138 4095 5310 6822 8186 9948
2179 4262 5375 6864 8248
2183 4351 5480 6966 8311

# మరో 5 భాషలకు ప్రాచీన హోదా

>> ప్రాచీనహోదా కల్పిస్తూ లేఖను పంపించారు. ఈ భాషతోపాటే బీహార్, అస్సాం, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలనుంచి కూడా తమతమ భాషలకు ప్రాచీనహోదా కల్పించాలని ప్రతిపాదనలు పంపించాయి. సుదీర్ఘకాలం వాటిని పరిశీలించి సమీక్షించిన కేంద్రం ఎట్టకేలకు వాటికి ప్రాచీన హోదా కల్పించింది. ఈభాషలకు ఈ హోదా లభించడంవల్ల ఈ రాష్ట్రాల యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. విద్యారంగం, పరిశోధన రంగాల్లో మరిన్ని అవకాశాలుపెరుగుతాయి. డాక్యుమెంట్ డిజిటైజేషన్, ప్రాచీన తాళపత్ర గ్రంధాలను కూడా సేకరించి డిజిటైజ్‌చేసేందుకు వీలవుతుంది. వీటిని నిక్షిప్తంచేయడం, తర్జుమా చేయడం, ప్రచురించడం, డిజిటల్‌మీడియాలో వ్యాప్తిచేయడం వంటివిపెరుగుతాయి. మరాఠికి సంబంధించి మహారాష్ట్ర, బీహార్, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో పాలి, మరియు ప్రాకృత్, పశ్చిమబెంగాల్‌లో బెంగాలీ, అస్సాంలో అస్సామీ భాషలు వాడుకలో ఉన్న సంగతి తెలిసిందే. ఇపుడు ప్రాచీన హోదాతో ఈ భాషలకు అంతర్జాతీయ ప్రాచుర్యం పెరుగుతుందని కేంద్రం వివరించింది.

# ఒక్కసీటు దాటనివ్వం

>> శుద్ధితో సనాతన ధర్మ పరిరక్షణకు సగటు భారతీయుడిగా పోరాడతానని తెలిపారు. సనాతన ధర్మాన్ని వైరస్‌తో పోల్చిన తమిళనాడు ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్‌పై పవన్ కళ్యాణ్ నిప్పులు చెరిగారు. సనాతన ధర్మం పరిరక్షణకు ప్రాంతాలకు పార్టీలకు అతీతంగా పోరాడాలన్నారు. దశాబ్దాలుగా సనాతన ధర్మానికి అవమానం జరుగుతూనే ఉందని, సనాతన ధర్మంపై ఏవరు విమర్శలు చేసినా, చులకనగా అవహేళనగా మాట్లాడిన పట్టించుకోరని ఆవేదన వ్యక్తం చేసారు. శ్రీవారి పాదాలు చెంత ఇలా మాట్లాడుకునే రోజు వస్తుందని అనుకోలేదన్నారు. గత వైఎస్సార్సీ ప్రభుత్వంలో ఆచారాలు విశ్వాసాలు లేని ధర్మారెడ్డిని ఇ.వోగా నియమించారని, ధర్మారెడ్డిపై గతంలో అనేక ఆరోపణలు ఉన్న విషయాన్ని గుర్తు చేసారు. కల్తీ నెయ్యి, జంతు కొవ్వుతో లడ్డులు తయారు చేసి, అపచారం చేసారని తెలిపారు. కల్తీ నెయ్యితో తయారు చేసిన లడ్డులనే అయోధ్యకు తరలించి భక్తులకు పంచిపెట్టారని ఆరోపించారు. భిన్నత్వంలో ఏకత్వం చూపేదే సనాతన ధర్మం అని...సనాతన ధర్మంతో పాటు ఇస్లాం, క్రిష్టియన్, జైన, బౌద్ధ, సిక్కు మతాలను గౌరవిస్తానని పవన్‌కల్యాణ్ తెలిపారు. పరమ పవిత్రంగా భావించే శ్రీవారి లడ్డు తయారీలో కల్తీ నెయ్యి వినియోగించి అపచారం చేసారని, 11రోజుల ప్రాయచిత్త దీక్ష చేపట్టడం జరిగిందని తెలిపారు. హైంధవ ధర్మాన్ని పాటించే వ్యక్తిగా, సగటు భారతీయుడిగా సనాతన ధర్మం కోసం వచ్చానని తెలిపారు. నా తిరుమల పర్యటనలో తన కూతురికి డిక్లరేషన్ ఇచ్చిన విషయాన్ని తెలిపారు. ఏ రస్తా అయితే యుద్దాలు చేసి, విజయం చేకూర్చుతుందో ఆ రాస్తానే నా రస్తా...నా రస్తా మరణంలోను ప్రతిధ్వనిస్తుందన్నారు. దేశ సంస్కృతికి వెన్నుముఖ శ్రీరామచంద్రుడని, గతంలో శ్రీరాముని చిత్రపటాలను పాదరక్షలతో కొట్టారని, రామాయణం కల్పవృక్షం కాదు, విష వృక్షమని ప్రచారం చేసిన ఏవ్వరు ప్రశ్నించలేదని, ఎందుకు నిర్జీవంగా ఉన్నారని ప్రశ్నించారు. సెక్యులిరిజం వన్‌వే కాదని, టు వే అని, గౌరవం ఇవ్వడం తీసుకోవడమని తెలిపారు.

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి రాష్ట్ర ప్రజలు కేవలం 11 సీట్లకే పరిమితం చేసినా సిగ్గు రాలేదని, తాను ఏ పని చేసిన రాజకీయం చేస్తున్నారని, లడ్డులో కల్తీ నెయ్యి వినియోగించారని ప్రాయచిత్త దీక్ష చేసినా, దానిని కూడా రాజకీయ కోణంలో చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. రాబోయే ఎన్నికలలో వైసిపిని ఒక సీటుకే పరిమితం చేస్తామని హెచ్చరించారు. గత 10 సంవత్సరాలుగా తనపై వ్యక్తిగత ధూషణలు, ఆరోఫణలు చేసారని, ఏనాడు బాధపడలేదని, తాను నమ్ముకున్న సనాతన ధర్మమే తనకు అండగా నిలిచిందన్నారు.

ఇతర మతాలను అగౌరవ పరిస్తే ఏ ఒక్కరూ ఊరుకోరని, పెద్దఎత్తున దేశ వ్యాప్తంగా అలజడులు రేగుతాయని, కానీ హిందు ధర్మంపై ఎన్ని ఆరోపణలు చేసిన పట్టించుకోరని వాపోయారు. మన పిరికి తనమే సనాతన ధర్మాన్ని చంపేస్తుందని మండిపడ్డారు. అయోధ్యలో రాముని విగ్రహ ఆవిష్కరణలో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలను తప్పుపట్టారు. దేశ వ్యాప్తంగా ఉన్న ఆలయాల్లో ప్రసాదాల నాణ్యత పరిక్షించాలన్నారు.సనాతన ధర్మం పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ నడుం బిగించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ప్రతి ఒక్కరూ త్రికరణ శుద్దిగా సనాతన ధర్మ పరిరక్షణ కోసం పోరాడాలన్నారు.

# పిడుగుపాటుకు ముగ్గురు మృతి

**పెండ్లిమర్రి, అక్టోబరు 3, ప్రభాతవార్త:** మండలంలోని తుమ్మలూరు సమీపంలో పిడుగుపాటుతో ముగ్గురు మృతి చెందారు. వివరాలిలా ఉన్నాయి. తుమ్మలూరు గ్రామానికి చెందిన శివపార్వతి(30), తేజేశ్వర్‌రెడ్డి(12) ఎనుములు మేపుకునేందుకు వెళ్లారు. గురువారం ఉరుములు, మెరుపులతో వర్షం పడదంతో చెట్టుకిందఉన్న వీరిపై పిడుగు పడడంతో మృతి చెందారు. మారుతీ ప్రసాద్ (26) అనే వ్యక్తి పగడాలపల్లెలో జరిగిన ఘటనలో మృతి చెందాడు. వీరి మృత దేహాలను శవ పరీక్ష నిమిత్తం రిమ్స్‌కు తరలించారు.

## వారం - వర్జ్యం

తేది : 04-10-2024, శుక్రవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
అశ్వయుజమాసం, దక్షిణాయనం,
శరదృతువు, శుక్లపక్షం,
విదియ తె.5.31,
చిత్త సా.6.27
వర్జ్యం రా.12.54-2.42
దు.ఉ.8.29-9.17 2) మ.12.28-1.16
శుభసమయం : ఉ.6.00-7.00,
సా.4.50-6.15
రాహుకాలం - ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం :** జీవిత భాగస్వామితో నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. వృత్తి, వ్యాపారాలలో అభివృద్ధి సాధిస్తారు.

**వృషభం :** పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు. దూరప్రాంతాల నుండి కీలక సమాచారం అందుకొంటారు.

**మిథునం:** ప్రముఖుల నుండి వచ్చిన ఆహ్వానం ఆశ్చర్యపరుస్తుంది. బంధువులను కలిసి కష్టసుఖాలను పంచుకొంటారు.

**కర్కాటకం:** సోదరుల నుండి ధన, వస్తు లాభాలు పొందుతారు. ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న అవకాశాలు పొందు తారు.

**సింహం:** టెంపరరిగా ఉన్న ఉద్యోగం పర్మినెంట్ అవుతుంది. రాజకీయరంగాల వారికి ప్రభుత్వరంగం నుండి ఆహ్వానాలు అందుతాయి.

**కన్య :** ముఖ్యమైన వ్యవహారాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. బాధ్యతలు పెరిగినా సమర్థవంతంగా నిర్వహిస్తారు.

**తుల :** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటాయి. జీవిత భాగస్వామి నుండి సహాయ సహకారాలు అందుతాయి.

**వృశ్చికం:** వృత్తి, వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి. క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు.

**ధనుస్సు:** సోదరుల నుండి వచ్చిన వార్తవల్ల ఆనందం కలుగుతుంది. పెట్టుబడులకు తగిన లాభాలు కష్టమే.

**మకరం:** ఉద్యోగులకు ఎదురైన చికాకులు కొంతవరకు తొలుగుతాయి. కళా, సినిమా రంగాలవారికి ప్రోత్సహకరంగా ఉంటుంది.

**కుంభం :** వివాదాలకు, కోపతాపాలకు దూరంగా ఉండటం మంచిది. సంతానం నుండి కీలక సమాచారం అందుకుంటారు.

**మీనం :** ప్రముఖుల నుండి శుభ ఆహ్వానాలు అందుతాయి.సంతానం, విద్యా,ఉద్యోగావకాశాలు పొందుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



# రైలింజన్‌లో ఏర్పాటు చేసిన కవచ్‌రక్షక్ వ్యవస్థను పరిశీలిస్తున్న రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్..

### - కవచ్ రక్షక్ వ్యవస్థతో రైలు ప్రమాదాలకు బ్రేక్
### - తాజాగా కవచ్-4.0ల పదివేల రైలింజన్లలో ఏర్పాటు

**గుంతకల్లు రైల్వే, అక్టోబర్ 3 ప్రభాతవార్త** రైలు ప్రమాదాల నివారణకు అత్యాధునిక యాంత్రిక, సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన కవచ్ రక్షక్ విధానం సత్ఫలితాలు ఇస్తుండటంతో ఈ వ్యవస్థను దేశ వ్యాప్తంగా రైల్వే శాఖ విస్తరిస్తోంది. భారతీయ రైల్వే ఈ ఏడాది జూన్ 16న నూతన కవచ్ రక్షక్ వెర్షన్-4.0 ఆమోదించి రెండు నెలల వ్యవధిలో కోట నుంచి సవాయి మాధాపూర్‌ల మధ్య 108 కిలోమీటర్ల దూరంలో సెప్టెంబర్ 26న ఈ వ్యవస్థకు సంబంధించిన అన్ని కార్యకలాపాలను పూర్తి చేసి ఈ నూతన విధానాన్ని అమలు చేయనున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. కవచ్ రక్షక్ 4.0కు సంబంధించిన ఏడురకాల పరీక్షలను నిర్వహించింది. ఇందులో భాగంగా పదివేల రైలింజన్లలో కవచ్ రక్షక్ వెర్షన్ 4.0ని ఏర్పాటు చేసేందుకు భారతీయ రైల్వే గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. కవచ్ రక్షక్ వెర్షన్ 4.0 అనే రక్షణ వ్యవస్థ భారతీయ రైల్వే చరిత్రలో ప్రధానమైలురాయి. తాజాగా అప్‌గ్రేడ్ చేసిన వెర్షన్ దేశంలోని రైల్వే నెట్‌వర్క్‌లో రైలు కార్యకలాపాల భద్రతను మరింత మెరుగుపరుస్తుంది. ఈ వ్యవస్థ రాబోయే రోజుల్లో మొత్తం రైల్వే నెట్‌వర్క్‌లో ప్రధాన రక్షణ వ్యవస్థగా రైలు ప్రమాదాల రక్షణకు దోహద పడుతుంది. తెలుగు రాష్ట్రాలలోని దక్షిణ మధ్య రైల్వేలో ఇప్పటి వరకు కవచ్ రక్షక్‌ను 1,465 రూట్ కిలోమీటర్లు, అలాగే 144 రైలింజన్లలో ఏర్పాటుచేసి, సికింద్రాబాద్‌లోని జోనల్ రైల్వే శిక్షణా సంస్థలో రైల్వే లోకోరన్నింగ్ సిబ్బందికి ప్రత్యేకంగా శిక్షణ కూడా ఇస్తున్నారు. ఢిల్లీ-ముంబై, ఢిల్లీ-హౌరా (సుమారు 3,000 రూట్ కిలోమీటర్లు) వంటి ప్రధాన రైలు మార్గాలలో కవచ్ రక్షక్ విస్తరించారు.

కవచ్ విస్తరణ రెండు దశల్లో చేపట్టబడుతుంది.. .తొలిదశలో.. రాబోయే నాలుగేళ్లలో కవచ్ రక్షక్ పరికరాలను అన్ని రైలింజన్లలో, కొన్ని బ్లాక్ సెక్షన్‌లో ఆర్‌ఎఫ్‌ఐడి సదుపాయం ద్వారా ఏర్పాటు చేయనుంది. రెండో దశలో రైల్వే స్టేషన్, యార్డులలో కవచ్ రక్షక్ పరికరాలను అమర్చడం ద్వారా పూర్తి స్థాయిలో అమలులోకి తీసుకురానున్నట్లు రైల్వే అధికార వర్గాలు చెబుతున్నాయి. 2012-14 సంవత్సరాలలో రోజుకు సగటున 2.6 ప్రమాదాలు సంభవించగా, 2022-24 సంవత్సరాలలో కేవలం 0.5 (అంటే రెండు రోజుల్లో 1 ఒకటి చొప్పున ప్రమాదాలు)కు తగ్గాయి. కవచ్ రక్షణ అత్యంత సాంకేతికతతో కూడిన వ్యవస్థ.

**ఈ విధానంలో స్టేషన్ కవచ్ :** రైలింజన్లలో ఏర్పాటు చేసిన కవచ్ నుంచి సమాచారాన్ని అందుకుని, సిగ్నలింగ్ వ్యవస్థ, లోకోమోటివ్‌కు దిశానిర్దేశం చేస్తుంది.

**ఆర్‌ఎఫ్‌ఐడి ట్యాగ్‌లు :** రైలు యొక్క గమనం, దిశను గుర్తించడానికి ట్రాక్‌లపై ప్రతి కిలోమీటర్‌కు ఒకటి, ప్రతి సిగ్నల్ వద్ద ఏర్పాటు చేయబడింది.

**కమ్యునికేషన్ బ్యాక్‌బోన్ :** ట్రాక్ వెంబడి ఏర్పాటు చేయబడిన టవర్లు, ఓఎఫ్‌సి ద్వారా రైలింజన్లు, స్టేషన్ మధ్య సమాచార మార్పిడికి అనుకూల వంతమైనది.

లోకో కవచ్ ఆర్‌ఎఫ్‌ఐడి ట్యాగ్‌లను రీడ్ చేస్తూ బ్రేకింగ్ సిస్టమ్‌తో అనుసంధా నించబడి, స్టేషన్ కవచ్‌తో అనుసంధానం చేస్తుంది. అలాగే లోకో పైలెట్ అప్రమత్తంగా లేకపోతే ఆటోమేటిక్ బ్రేకింగ్‌ను వెంటనే పని చేస్తుంది.

# గాడి తప్పిన వ్యవస్థలను సరైన దారిలో పెడుతున్నాం

### టిడిపి కార్యాలయం ప్రజాదర్బార్‌లో పాల్గొన్న మంత్రి నిమ్మల రామానాయుడు



**విజయవాడ అక్టోబరు 3 ప్రభాతవార్త ప్రతినిధి:** గత అయిదేళ్ళ రాక్షల పాలన పర్యవసానంగానే ఉద్యోగులు ప్రజలు ఇలా అన్ని వర్గాల వారూ వేదింపులకు గురయ్యాయని దాని ఫలితమే ఈ రోజుపెద్దఎత్తున అర్జీలు పట్టుకొని వస్తున్నారని అన్నారు. మంత్రి నిమ్మల రామానాయుడు మంగళగిరి తెలుగుదేశం రాష్ట్ర పార్టీ కార్యాలయంలో జరిగిన ప్రజా దర్బార్ లో పాల్గొని ప్రజల నుండి అర్జీలు స్వీకరిస్తూ, వా రి న వ ం న్ య ల న్ ం అప్పటికప్పుడు ఆయా జిల్లాల కలెక్టర్లు, ఎమ్మార్వోల దృష్టికి తీసుకెళ్తూ వెంటనే సమస్యలను ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని తెలిపారు.

నాటి ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి కులం చూడం, మతం చూడం, ప్రాంతం చూడం పార్టీ చూడం అంటూ అసెంబ్లీలో కాకమ్మ కబుర్లు చెప్పారని తెలుగుదేశం పార్టీ సానుభూతి పరులంటూ ఉద్యోగులను ఎక్కడో రెండొందల కిలోమీటర్ల దూరం ట్రాన్స్‌ఫర్ చేయించి ఇబ్బందులకు గురి చేశారని, నాటి ప్రభుత్వ అరాచకాలకు వ్యతిరేఖంగా వత్తిడి తెచ్చి, అక్కడి వైసిపి నేతలు వారికి చెందకుండా అడ్డుకోవడం, కోర్టులకు వెళ్లినా కూడా కోర్టువారికి అప్పగించమని ఉత్తర్వులు ఇచ్చినా , కోర్టు ఉత్తర్వులను అమలు చేయని విధంగా పాలన చేయడంతో మళ్లీ ఇప్పుడు న్యాయం చేయాలంటూ ఆయా భాదితులందరూ అర్జీలతో వస్తున్నారని ఈ సమస్యలను సంబంధింత అధికారులకు వెంటనే ఫోన్ చేసి పరిష్కరిస్తున్నామని అన్నారు గత అయిదేళ్ళు కక్షలు, కేసులు వేదింపులతో సాగిన పాలన,రాక్షస పాలన పర్యవసానంగానే ప్రజల నుండి పెద్ద ఎత్తున అర్జీలుకులం చూడం మతం చూడం పార్టీ చూడం అంటూ అసెంబ్లీలో కాకమ్మ కబుర్లు చెప్పిన జగన్ ప్రజలకు సేవకులకు మాదిరిగా పనిచేయడానికే మంత్రుల సైతం గ్రీవెన్స్ కు హాజరవుతున్నామని మంత్రి నిమ్మల రామానాయుడు. అన్నారు.



## రాష్ట్రానికి రావాల్సిన ఆదాయాలు తగ్గాయి, ఖర్చులు పెరిగాయి:మాజీ సిఎం జగన్

**విజయవాడ అక్టోబరు 3 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అధికార దుర్వినియోగం తీవ్రంగా ఉందని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అన్నారు. రాజకీయాల్లో వ్యక్తిత్వం చాలా ముఖ్యం. కష్టం వచ్చినప్పుడు ప్రజలకు అండగా నిలబడగలిగాలి. అప్పుడే ప్రజల ఆశీస్సుల ఉంటాయి. రాజకీయాల్లో విశ్వసనీయత చాలా ముఖ్యం వైఎస్సార్ సీపీ ఐదేళ్ల కాలంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి మాటా నెరవేర్చాం అన్నారు. సాకులు వెతుక్కోకుండా మేనిఫెస్టోను అమలు చేశాం. ఎప్పుడూ చూడని కోవిడ్ లాంటి సంక్షోభాన్ని రెండేళ్లపాటు ఎదుర్కొన్నాం. రాష్ట్రానికి రావాల్సి న ఆదాయాలు తగ్గాయి. ఖర్చులు పెరిగాయని చెప్పుకొచ్చారు. ఇలాంటి పరిస్థితులు వచ్చినా ఎక్కడా వెనకడుగు వేయలేదు. ఈ కారణాలు చెప్పి మేనిఫెస్టో అమలును వాయిదా వేయొచ్చని చాలా మంది సలహా ఇచ్చారు అని వైఎస్ జగన్ పేర్కొన్నారు. ఇక ఇచ్చిన మాట 30 ఏళ్ల పాటు మన బాటను నిర్దేశిస్తుంది అని జగన్ మోహన్ రెడ్డి తెలిపారు. అందుకనే మాట తప్పకుండాహామీలు నెరవేర్చాం సమస్యలు, సాకులు చెప్పి తప్పించుకోలేదు. రాష్ట్ర చరిత్రలో ఎప్పుడూ లేనివిధంగా బడ్జెట్‌కు ముందే సంక్షేమ క్యాలెండర్ విడుదల చేశాం. ఆ తేదీకల్లా బటన్ నొక్కాం అన్నారు. అలాంటి పాలన మనం అందించాం. రాష్ట్ర చరిత్రలో దేశచరిత్రలో లేని విధంగా బడ్జెట్‌ను ప్రవేశ పెట్టలేదు. ప్రస్తుతం ఓటాన్ అకౌంట్ బడ్జెట్ తోనే నడిపిస్తున్నారని మాజీ సీఎం జగన్ విమర్శలు గుప్పించారు.

## ఎంబిబిఎస్, బిడిఎస్ కన్వీనర్ కోటా ఆర్మీ ప్రాధాన్య క్రమం వెల్లడి

**విజయవాడ అక్టోబరు 3 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలోని ప్రభుత్వ వైద్య కళాశాలల్లో 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి ఎంబీబీఎస్/బీడీఎస్ కోర్సుల ఆర్మీ కేటగిరి కన్వీనర్ కోటా సీట్ల ప్రాధాన్య క్రమాన్ని సైనిక్ వెల్ఫేర్ బోర్డు బుదవారం ప్రకటించింది. దరఖాస్తు చేసుకున్నవారిలో 447 మంది అర్హత పొందగా 31 మందికి సరైన పత్రాలు లేవని తేల్చింది.మొత్తం 478 మంది అభ్యర్థుల ప్రాధాన్య క్రమాన్ని విజయవాడ డాక్టర్ ఎన్టీఆర్ఆరోగ్య విశ్వవిద్యాలయానికి అందించింది. ఈ మేరకు విశ్వవిద్యాలయం తాజా ప్రకటన విడుదల చేసింది.

# సచివాలయ మహిళా ఉద్యోగులు కేన్సర్ స్క్రీనింగ్‌కు బ్రాండ్ అంబాసిడర్లు కావాలి

### స్విమ్స్ డైరెక్టర్, వైస్ ఛాన్సలర్ డా.ఆర్వీకుమార్

**విజయవాడ అక్టోబరు 3 ప్రభాతవార్త ప్రతినిధి:** సచివాలయం మహిళా ఉద్యోగులు క్యాన్సర్ స్క్రీనింగ్ కార్యక్రమానికి బ్రాండ్ అంబాసిడర్లుగా మారాలని వీరిని స్ఫూర్తిగా తీసుకుని ఇతర మహిళలు ముందుకురావాలని శ్రీ వెంకటేశ్వర వైద్యవిజ్ఞాన సంస్థ డైరెక్టర్ కమ్‌వైస్ చాన్సలర్ డాక్టర్ ఆర్వీ కుమార్ పిలుపునిచ్చారు. వెలగపూడిలోని ఆంధ్రప్రదేశ్ సచివాలయంలో మహిళా ఉద్యోగులకు గురువారం స్విమ్స్ శ్రీ బాలాజి ఇనిస్టిట్యూట్ ఆఫ్ అంకాలజీ ఆధ్వర్యంలో పింక్ బస్ ద్వారా ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథగా విచ్చేసిన డాక్టర్ ఆర్వీకుమార్ ముందుగా జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఆర్వీ కుమార్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వైద్య ఆరోగ్యశాఖ సచివాలయ మహిళా ఉద్యోగుల వెల్ఫేర్ అసోసియేషన్ అభ్యర్థన మేరకు సచివాలయంలో మహిళా ఉద్యోగుల కోసం పింక్ బస్సు ద్వారా ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపు నిర్వహిండచం ఎంతో సంతోషకరమన్నారు. స్విమ్స్ హాస్పిటల్ ఆధ్వర్యంలో పేద ప్రజల కోసం మొదటిగా తిరుపతి జిల్లాను పైలెట్ ప్రాజెక్టుగా ఎంచుకుని జిల్లాలోని గ్రామస్థాయిలో రెండు పింక్ బస్సుల ద్వారా క్యాన్సర్ స్క్రీనింగ్ నిర్వహిస్తున్నట్టు చెప్పారు.



ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించిన స్విమ్స్ శ్రీ బాలాజి ఇనిస్టిట్యూట్ ఆఫ్ అంకాలజీ విభాగం వైద్యులు,సిబ్బంది

మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ బస్సులో నోటి క్యాన్సర్ గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ రొమ్ము క్యాన్సర్ పరీక్షలు నిర్వహిస్తారని తెలియజేశారు. బయట ఆసుపత్రులతో ఈ క్యాన్సర్ వ్యాధి నిర్ధారణకు ఒక్కొక్కరికి దాదాపు రూ.10000/- దాకా ఖర్చు అవుతుందన్నారు.తొలిదశలోనే గుర్తించడం ద్వారా క్యాన్సరును పూర్తిగా నివారించవచ్చని, క్యాన్సర్ నిర్ధారణ అయితే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం డా॥ ఎన్.టి.ఆర్ వైద్య సేవ ట్రస్టు ద్వారా ఉచితంగా చికిత్స అందిస్తున్నామన్నారు.



## క్షయ నిర్మూలనకు అందరూ సహకరించాలి: గవర్నర్ సయ్యద్ అబ్దుల్ నజీర్

**విజయవాడ అక్టోబరు 3 ప్రభాతవార్త ప్రతినిధి:** టీబీ నియంత్రణ కోసం చేపట్టిన 75వ టీబీ సీల్ సేల్ ప్రచార కార్యక్రమాన్ని రాష్ట్ర గవర్నర్ జస్టిస్ సయ్యద్ అబ్దుల్ నజీర్ రాజ్‌భవన్‌లో ప్రారంభించారు. దేశంలో 2025 నాటికి టీబీపి నిర్మూలించే దిశగా సాగుతున్న ఈ సీల్ సేల్ ప్రచారంలో స్వచ్ఛందంగా భాగస్వాములు కావాలని ప్రజలకు పిలుపునిచ్చారు. గవర్నర్ మాట్లాడుతూ టీబీ ప్రాణాంతక వ్యాధిగా విస్తరిస్తుండడం అభివృద్ధి చెందిన దేశాల్లోనూ ఆందోళనకరంగా మారింది. ఆంధ్రప్రదేశ్‌లో టీబీ వ్యాధిగ్రస్తులు కోలుకుంటున్న రేటు 91 శాతంగా ఉంది. ఈ వ్యాధి నివారణలో భాగస్వాములైన వివిధ విభాగాల కృషి అభినందనీయం అని పేర్కొన్నారు. ఈ సందర్భ:గా టీబీ సీల్ సేల్ ప్రచారం కోసం ఏఎంజీ ఇంటర్‌నేషనల్ ప్రతినిధిలు రూ.5.01 లక్షల చెక్కును గవర్నర్‌కు అందజేశారు. రాష్ట్ర టీబీ నియంత్రణ అధికారిర టి.రమేష్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## 5న పిఎం కిసాన్ నిధులు విడుదల

**విజయవాడ అక్టోబరు 3 ప్రభాతవార్త ప్రతినిధి:** పీఎం కిసాన్ సమ్మాన్ నిధి యోజన కింద 18వ విడత నిధులను కేంద్రం ఈ నెల 5న విడుదల చేయనుంది. దీనిద్వారా 9 కోట్ల మందికి పైగా రైతులకు లబ్ది చేకూరనుంది.

పీఎం కిసాన్ పథకం కింద రైతులు విడతకు రూ.2 వేలు పొందాలంటే ఇ-కేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాలని అధికారిక వెబ్‌సైట్‌లో సూచించారు. ఎవరైనా ఇ కేవైసీ చేయించుకోకపోతే వెంటనే పూర్తి చేయాలని తెలిపారు. లబ్దిదారుడు కచ్చితంగా తతమ ఆధార్‌ను బ్యాంకు ఖాతాతో అనుసంధానం చేసుకోవాలి.

# మహాత్ముని మార్గం సదా ఆచరణీయం

### - మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రిలకు ఘనంగా నివాళులు అర్పించిన రైల్వే..
### - స్వభావ స్వచ్ఛత - సంస్కార్ స్వచ్ఛత పక్షోత్సవం ప్రారంభం



స్వచ్ఛత పక్షం ముగింపు సందర్భంగా ప్రతిజ్ఞ చేయిస్తున్న డిఆర్‌ఎం విజయ్‌కుమార్

**గుంతకల్లు రైల్వే, అక్టోబర్ 3 ప్రభాతవార్త** జాతిపిత మహాత్మా గాంధీ కలలుకన్న పరిశుభ్రమైన భారతావని సాధజంచడం సదా ఆచరణీయమని దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డిఆర్‌ఎం ఎం.విజయకుమార్ అన్నారు. మహాత్మా గాంధీ 154వ, పూర్వపు ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి జయంతి ఉత్సవాలు స్వచ్ఛత పక్షత ్వం ముగింపు సందర్భంగా బుధవారం స్థానిక రైల్వే స్టేషన్‌లో అట్టహాసంగా జరిగిన కార్యక్రమాల్లో స్వచ్ఛతను నిత్యం పాటిస్తామని డిఆర్‌ఎం విజయ్‌కుమార్ ఆంగ్లంలోను, డిపిఓ క్యాప్రిల్ ఆరోరా హిందీ భాషల్లో రైల్వే సిబ్బందిచే ప్రతిజ్ఞ చేయించారు.

**స్వచ్ఛత పఖ్వాడా ప్రారంభం :** స్వచ్ఛత పఖ్వాడా ప్రచారాన్ని డిఆర్‌ఎంప్రారంభించారు. స్వచ్ఛ భారత్ మిషన్‌పదవ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని స్వభావ స్వచ్ఛత-సంస్కార స్వచ్ఛత పక్షోత్సవాన్ని ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమం తొలి పక్షంలో జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రైల్వే స్టేషన్‌లు, రైళ్లు, రైల్వే కాలనీలు, ట్రాక్‌లు, కార్యాలయ ఆవరణలు, స్టేషన్లు, కార్యాలయాలు, వర్క్‌షాపులు, మెయింటెనెన్స్ డిపోలు, ఆసుపత్రులు/ఆరోగ్య కేంద్రాలలో పరిశుభ్ర అలవాట్లను పాటించడంపై ప్రజలకు అవగాహన కల్పించడానికి విస్తృతమైన అవగాహన ప్రచార కార్యక్రమాలు కూడా నిర్వహజంచబడుతాయన్నారు. స్వచ్ఛతా ప్రతిజ్ఞకు కట్టుబడి స్వచ్ఛతా ప్రచారంలో చురుగ్గా పాల్గొనాలని సిబ్బందికి, విద్యార్థులకు సూచించారు. స్వచ్ఛ భారత్ మిషన్‌లో భాగస్వాములయ్యేలా రైల్వే కుటుంబాలు ఇరుగుపొరుగు వారిని ప్రోత్సహించాలని అధికారులకు సూచించారు. స్వచ్ఛత అనేది కేవలం ఒకరోజు కార్యకలాపం మాత్రమే కాదని, ప్రతిరోజు ప్రతి ఒక్కరూ విధిగా పాటించాలని సూచించారు. ఇంట్లో అయినా, కార్యాలయంలో అయినా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడానికి మనం ఎల్లప్పుడూ కృషి చేయాలని ఆయన వక్కాణించారు. ఈ సందర్భంగా రైల్వే రక్షకదళం, డివిజన్ సెక్యూరిటీ కమిషనర్ మురళీ కృష్ణ ఆధ్వర్యంలో ఆర్‌పిఎఫ్ సిబ్బంది బంటనహళ్లు నుంచి పెంచలపాడు మీదుగా గుంతకల్లు చేరుకున్న పాదయాత్ర బృందానికి డిఆర్‌ఎం విజయ్‌కుమార్ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రైల్వే పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన ప్రదర్శనలు సూచనలను ఆకట్టుకున్నాయి.

# తిరుమల సమాచారం



## ఈ యేడాది అత్యంత వైభవంగా బ్రహ్మోత్సవాలు

### - నేడు ధ్వజారోహణం - నేటి నుండే వాహనసేవలు

**తిరుమల,అక్టోబర్ 3ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమలలో వెలసిన శ్రీవేంకటేశ్వరస్వామి సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలకు శుక్రవారం సాయంత్రం జరిగే ధ్వజారోహణంతో ఉత్సవాల వేడుకలు మొదలకానున్నాయి. శ్రీదేవిభూదేవి ఉభయ దేవేరులతో కలసి శ్రీమలయప్పస్వామికి నేటి ఉదయం బంగారువాకిలిలో విశేష సమర్పణ చేస్తారు. యాగశాలలో సంప్రదాయ కార్యక్రమాల అనంతరం ఉత్సవర్లతో బాటు అనంత, గరుడ, చక్రత్తాళ్వార్, సేనాధిపతి ధ్వజపటంను తిరుచ్చిలో నాలుగుమాఢవీధుల ప్రదక్షిణగా ఆలయానికి వేంచేపుచేస్తారు. సాయంత్రం 5.45గంటల నుండి 6గంటల మధ్య మీనలగ్నంలో ధ్వజస్తంభంపైకి గరుడపటాన్ని అధిరోహిస్తారు. ఆ తరువాత రాష్ట్రప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పట్టువస్త్రాలు సమర్పిస్తారు. ఈ కార్యక్రమం అనంతరం ఏడు కొండలవాని వాహనసేవలు ఆరంభమవుతాయి. తొలివాహనంగా నేటి రాత్రి 9గంటలకు వైకుంఠ శ్రీమహావిష్ణువు కలియుగ ప్రత్యక్షదైవంగా శ్రీనివాసుడు అవ తారంలో ఏడుతలల పెద్దశేషవాహనంపై అధి రోహించి ఆలయమాఢవీధుల్లో ఊరేగుతారు. అక్టోబర్ 12వతేదీ అశ్వవాహనసేవవరకు వివిధ వాహనసేవలు ఉదయం,రాత్రి వేళల్లో ఆగమోక్తంగా జరుగుతాయి.

బ్రహ్మోత్సవాలలో ఐదవరోజురాత్రి జరిగే గరుడసేవకు ప్రభుత్వం తరపున పట్టువస్త్రాలు సమర్పించడం ఆనవాయితీ. ఆర్జితసేవలు, ప్రత్యేక దర్శనాలు ,

విఐపి బ్రేక్ దర్శనాలు అన్నీ రద్దుచేశారు. బ్రహ్మోత్సవాలు జరిగే తొమ్మిదిరోజుల సమయంలో సర్వదర్శనం మాత్రమే వుంటుందని, భక్తులు ప్రశాంతంగా వాహన సేవలతో బాటు మూలవిరాట్టును దర్శించుకోవాలని టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ వెంకయ్యచౌదరి కోరారు. 7లక్షల లడ్డూలు నిల్వ ఉంచామన్నారు. 300 రూపాయలు దర్శనాల టిక్కెట్లు ఆన్‌లైన్‌లో 1.32లక్షల టిక్కెట్లు అందుబాటులో ఉంచామన్నారు. తిరుమలను పూర్తిగా సర్వాంగసుందరంగా తీర్చిదిద్దామని, గ్యాలరీల్లోని భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించామన్నారు.

## చంద్రబాబు నేడు పట్టువస్త్రాల సమర్పణ

### - రేపు ఉదయం వకుళమాత, పాంచజన్యం వంటశాలలు ప్రారంభం

**తిరుమల,అక్టోబర్ 3ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ ...ఇలవేల్పు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి ప్రభుత్వం తరపున పట్టువస్త్రాలు సమర్పించేందుకు ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు శుక్రవారం(నేటి)సాయంత్రం ఇక్కడకు వస్తున్నారు. ఆయన పర్యటనతో జిల్లా పోలీసు యంత్రాంగం,టిటిడి అధికారులు అవసరమైన ఏర్పాట్లు పూర్తిచేశారు.

తిరుమలలో తొమ్మిదిరోజులు జరిగే సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాల్లో 8వతేదీ గరుడసేవకు అలంకరించే పట్టువస్త్రాలు సమర్పించేందుకు ముఖ్యమంత్రి హోదాలో చంద్రబాబు నేడు వస్తుండటంతో ఆయన పర్యటన ఆద్యంతం భద్రత నడుమసాగుతుంది. ఇప్పటికే పలు దఫాలుగా ఇష్టదైవమ్‌కు ఆయన భక్తిపూర్వకంగా పట్టువస్త్రాలు సమర్పించారు. తిరుపతి,తిరుమల పర్యటనలో భాగంగా శుక్ర సాయంత్రం 5.20గంటలకు రేణిగుంట విమానాశ్రయం చేరుకుని రాత్రి 6.30గంటలకు తిరుమలకు వస్తారు. కొంతసమయం పద్మావతివిశ్రాంతి భవనంలో విశ్రాంతి తీసుకుని ఆ తరువాత రాత్రి 7.20గంటలకు బేడి ఆంజనేయాస్వామి ఆలయం వద్దకు వస్తారు. అక్కడ నుండి సిఎం దంపతులు, మంత్రులు పట్టువస్త్రాలు తీసుకెళ్ళి స్వామివారికి సమర్పించి ,ఏడుకొండలవాడిని దర్శించుకుంటారు. నేటి రాత్రి 9గంటలకు పెద్దశేషవాహన సేవలో పాల్గొని విశ్రాంతి భవనం వెళతారు. 5వతేదీ శనివారం ఉదయం తిరుమలలో పాంచజన్యం,వకుళమాత విశ్రాంతి భవనాల్లో వంటశాలలను ప్రారంభిస్తారు. అనంతరం ఉదయం 8గంటలకు తిరుపతికి బయలుదేరి వెళతారు. ముఖ్యమంత్రి తిరుమల పర్యటనతో జిల్లా పోలీసు యంత్రాంగం, టిటిడి గట్టి భద్రతా ఏర్పాట్లు, చేపట్టింది. తిరుమలలో ఇప్పటికే సిఎం పర్యటపై ముందుగానే రాష్ట్ర డిజిపి ద్వారకతిరుమలరావు పర్యవేక్షించారు. అనంతపురం డిఐజి షిమోషిబాజ్‌పేయి, జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్, జిల్లా ఎస్‌పి సుబ్బరాయుడు, టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ వెంకయ్యచౌదరి, సివిఎస్ఒ శ్రీధర్,తిరుమల డిఎస్పీ విజయశేఖర్ భద్రతా ఏర్పాట్లు పర్యవేక్షించారు. ఆలయం ముందు భాగం, తిరుమల పద్మావతి అతిధిగృహం వద్ద ప్రముఖులకు తప్ప మిగిలిన వారికి ఎవరికీ అనుమతివుండదు. భద్రతా పరంగా గట్టి చర్యలు తీసుకుంటున్నారు.

## బ్రహ్మోత్సవాలకు ‘అంకురార్పణ’



**తిరుమల,అక్టోబర్ 3ప్రభాతవార్తప్రతినిధి:** సాక్షాత్తు శ్రీమహావిష్ణువురూపమైన తిరుమల శ్రీవేంకటేశ్వరునికి ఆ బ్రహ్మదేవుడే విచ్చేసి నిర్వహించే బ్రహ్మోత్సవాలకు శాస్త్రోక్తంగా గురువారం రాత్రి అంకురార్పణ జరిగింది. సాయంత్రం నిత్య కైంకర్యాలన్నీ పూర్తిచేసుకున్న తరువాత రాత్రి 7గంటలకు శ్రీనివాసుడి సర్వ సేనాధిపతి విశ్వక్సేనుడు ఆలయం నుండి వెలుపలకు వచ్చి నాలుగుమాఢవీధుల్లో ఊరేగుతూ ఏర్పాట్లను పర్యవేక్షించారు. వైఖానస ఆగమంలోని క్రతువుల్లో అంకురార్పణం, బీజావహానం అత్యంత ముఖ్యమైంది. ఏదైనా ఉత్సవం నిర్వహించే ముందు అది విజయవంతం కావాలని కోరుతూ స్వామివారిని ప్రార్థించేందుకు అంకురార్పణ నిర్వహిస్తారు. గురవారం రాత్రి 7గంటలనుండి 9గంటలవరకు సేనాధిపతిని వసంతమండపానికి వేంచేపుచేసి అక్కడ మృత్సంగ్రహణం,ఆస్థానం నిర్వహించారు. ఆ తరువాత పవిత్రమండపంలోని యాగశాలలో వైదిక కార్యక్రమాలు చేపట్టారు. భూమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి పుట్టమన్నుసేకరించి సుగంధద్రవ్యాలను నాటారు. నవధాన్యాలకు మొలకలొచ్చేవరకు నీరుపోస్తారు. అంకురాలను ఆరోపింపజేసే కార్యక్రమం కావున “అంకురార్పణం” అయ్యింది.

ఈ కార్యక్రమంలో టిటిడి ఇఒ జె.శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, జెఇఒ వీరబ్రహ్మం, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ప్రధాన అర్చకుడు వేణుగోపాలదీక్షితులు, కిరణ్‌దీక్షితులు, ఆలయ పేష్కార్ రామకృష్ణ, విఎస్ఒ ఎన్టీవిరామ్ కుమార్,సురేంద్ర ,అర్చకులు పాల్గొన్నారు.

## శ్రీవారి దర్శనానంతరం గెస్ట్‌హౌస్‌కే పవన్ పరిమితం -జ్వరంతో విశ్రాంతి

**తిరుమల,అక్టోబర్ 3ప్రభాతవార్తప్రతినిధి:** ఉపముఖ్యమంత్రి ,జనసేనాని పవన్‌కల్యాణ్ మూడు రోజుల తిరుమల పర్యటనలో బుధవారం ఉదయం శ్రీవారి దర్శనానంతరం గెస్ట్‌హౌస్‌కే పరిమితమయ్యారు. ఆయన తిరుమలలో ఎవరినీ కలవడానికి సుముఖత చూపలేదు. మంగళవారం రాత్రి కాలినడకన తిరుమలకు వచ్చిన డిసిఎం పవన్‌కల్యాణ్ గదిలోనే విశ్రాంతి తీసుకున్నారు. ఆ తరువాత బుధవారం ఉదయం ఇద్దరు కుమార్తెలతో కలసి శ్రీవారిని దర్శించుకుని అన్నప్రసాదాలు స్వీకరించారు.అక్కడనుండి గెస్ట్‌హౌస్‌కు చేరుకున్న ఆయన బుధ, గురువారం మధ్యాహ్నం 3గంటల వరకు తిరుమలలోనే గడిపారు. ఆయన బసచేసిన గది నుండి వెలుపలకు రాకపోగా ఎవరినీ కూడా కలవడానికి అనుమతించలేదు.

ప్రాయశ్చిత్తదీక్షతో బాగా అలసిన ఆయన దీక్షవిరమణ అనంతరం జ్వరంతో బాధపడ్డారు.వైద్యులు ఆయనకు వైద్య చికిత్సలు చేశారు. గురువారం సాయంత్రం తిరుపతికి దిగారు.

### మహిళా కమిషన్ మాజీ ఛైర్‌పర్సన్ గజ్జల వెంకటలక్ష్మి పిటిషన్ కొట్టివేత..

**విజయవాడ అక్టోబరు 3 ప్రభాతవార్త ప్రతినిధి:** మహిళా కమిషన్ మాజీ ఛైర్‌పర్సన్ గజ్జల వెంకటలక్ష్మి పిటిషన్‌ను ఏపీ హైకోర్టు కొట్టివేసింది. గత నెల 23 న ఆమెను మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ పదవి నుంచి తొలగిస్తూ ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ క్రమంలో ఆ మెమో అమలును నిలుపుదల చేయాలంటూ ఆమె హైకోర్టులో పిటిషన్ దాఖలు వాదనలు విన్న న్యాయస్థానం గజ్జల వెంకటలక్ష్మి దాఖలు చేసిన అనుబంధ పిటిషన్‌ను కొట్టివేసింది. వైకాపా కార్యకర్తలావ్యవహరిస్తున్న ఆమెను మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ పదవి నుంచి రాష్ట్ర ప్రభుత్వం గత నెలలో ఉద్వాసన పలికింది.

వార్త

మన జీవితాన్ని మనం చేసిన పనులను బట్టి అంచనా వేస్తారు కానీ జీవించిన కాలాన్ని బట్టి కాదు.

-ఎ.బెర్గ్


# అంతర్థానమవుతున్న వన్యప్రాణులు

దేశంలో వన్యప్రాణుల సంరక్షణ యేటాకోట్లాది రూపాయల ప్రజాధనాన్ని వెచ్చిస్తున్నా కొందరు అధికారుల నిర్లక్ష్యం, అవినీతి, వీటన్నింటి కంటే మించి రాజకీయ జోక్యంతో ఆశించిన ప్రయోజనాలు చేకూరడం లేదు. అరణ్యాలను వన్యప్రాణులను స్మగ్లర్ల వేటగాళ్లకు వదిలి అధికారులు జనారణ్యానికి పరిమితం అవుతున్నారు. ఫలితంగా అధికారులు ఒక దిక్కు, అడవులు ఒక దిక్కు కావడంతో కాకులు దూరని కీకారణ్యాలు సైతం మైదానాలుగా మారిపోతున్నాయి. యేడాది యేడాదికి అడవుల విస్తీర్ణం తగ్గిపోతుండడం వన్యప్రాణులకే కాదు పర్యావరణానికి కూడా తీవ్ర విఘాతం కలిగిస్తుంది. రెండువేల సంవత్సరంనుంచి ఇండియాలోదాదాపు యాభైయేడు లక్షల ఎకరాల విస్తీర్ణంలో భారీ వృక్షాలతో పాటు పెద్దఎత్తున చెట్లు అదృశ్యమైపోయాయని ఇటీవల గ్లోబల్ ఫారెస్ట్ వాచ్ నివేదిక వెల్లడించింది. కారణాలు ఏమైనా, కారకులు ఎవరైనా రానురాను అటవీ సంపద తరిగిపోతున్నది. పర్యావరణానికి విఘాతం కలగడంతో పాటు ఈ అడవులను స్థావరాలుగా చేసుకొని వాటి ఆధారంగా బతుకుతున్న పెద్దపులులు, చిరుత పులులు, ఏనుగులు, దుప్పులు, జింకలు, అడవిపందులు, ఇలా ఒకటేమిటి సమస్త వన్యప్రాణులు వేటగాళ్లబారి నుండి తప్పించుకోలేక కాలగర్భంలో కలిసిపోతున్నాయి. అడవులను, వన్యప్రాణుల రక్షణ కోసం ప్రత్యేకంగా టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేసి నిరంతర నిఘా పెట్టినట్లు పాలకులు చెప్తున్నా అడవుల నరికివేత ఏమాత్రం తగ్గడంలేదు. ఆమధ్య కడప జిల్లాలో ఎర్రచందనం స్మగ్లర్ల వాహనం ప్రమాదానికి గురై లక్షలాది రూపాయల విలువైన ఎర్రచందనం దుంగలతోపాటు ఐదుగురు సజీవదహనం అయ్యారు. వీరంతా తమిళనాడు నుంచి చెట్లు నరకడానికి వచ్చిన కూలీలు మాత్రమే. ఎర్రచందనమే కాదు భారీ టేకు చెట్లతోపాటు విలువైన వృక్షసంపద తరలిపోతూనే ఉంది. దీంతో ఈ అడవులనే స్థావరాలుగా చేసుకొని నివసిస్తున్న అనేక వన్యప్రాణుల పరిస్థితి ప్రశ్నార్థకంగా మారుతున్నది. ఆహారం దొరక్క వన్యప్రాణులు జనారణ్యంలోకి ప్రవేశిస్తున్నాయి. అటు కర్ణాటక, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీకాకుళం, విజయనగరం, చిత్తూరు జిల్లాల్లో ఏనుగుల గుంపులు ఆహారం కోసంవచ్చి గ్రామాలపై దాడులు చేస్తున్నాయి. ముఖ్యంగా రైతుల పంటలు విధ్వంసానికి గురవుతున్నాయి. దేశవ్యాప్తంగా కూడా వన్యప్రాణులు మైదానాల్లోకి వచ్చేస్తున్నాయి. ఉత్తరప్రదేశ్‌లోని బహరాయిచ్ జిల్లాలో తోడేళ్ల గుంపు ఆ ప్రాంత ప్రజలకు కంటిమీద నిద్ర లేకుండా చేస్తున్నది. ఇప్పటికే పదిమందికిపైగా ఈ తోడేళ్ల దాడుల్లో మృతిచెందారు. గతనెల మొదటివారంలో తెల్లవారుజామున తన పక్కనే నిద్రిస్తున్న ఐదేళ్ల కుమారుడిని ఒక తోడేలు నోటకరుచుకొని లాక్కెళ్లుతున్న సమయంలో ఆ బాలుడు వేసిన కేకలకు ఆ తల్లి తోడేలుపై పోరాటం చేసింది. సహాయం కోసం కేకలు వేయడంతో దీంతో ఆ చిన్నారిని వదిలి ఆ తోడేలు పరారైంది. ప్రాణాలకు తెగించి బిడ్డను రక్షించుకున్న మాతృమూర్తి ధైర్య సాహసాలు ప్రదర్శించి కుమారుడిని కాపాడుకోగలిగింది. తోడేళ్ల గుంపును నియంత్రించేందుకు ఆ రాష్ట్ర ప్రభుత్వం కనిపిస్తే కాల్చివేత ఉత్తుర్వులు కూడా జారీ చేసింది. ఇక అడవుల్లో ఉండాల్సిన పందులు, కోతులు, కొండముచ్చులు, జనారణ్యంలోకి ప్రవేశించి ప్రధానంగా రైతుల పంటలకు భారీ నష్టం చేకూరుస్తున్నాయి. ఈ వన్యప్రాణుల నుంచి కాపాడమని రైతులు ఆయా స్థానిక అధికారుల చుట్టూ తిరుగుతున్నారు. తమ పొలాల రక్షణ కోసం విద్యుత్ కంచెలను ఏర్పాటు చేయడంతో ఎన్నో వన్యప్రాణులు విద్యుత్ ఘాతానికి గురై మరణిస్తున్నాయి. పెద్ద పులి సైతం ఇలా విద్యుత్ఘాతానికి గురైన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. మరికొందరు వ్యూహం ప్రకారం పెద్ద పులి, చిరుత పులులను మట్టుపెట్టేందుకు రసాయనికాలు వాడుతున్నారు. దండకారణ్యంలో పులుల వధ పెరిగిపోయిందనే వార్తలు అందుతున్నాయి. అంతర్జాతీయంగా పులుల శరీర భాగాలకు గిరాకీ పెరగడంతో స్మగ్లర్లు ఒక వ్యూహం ప్రకారం మట్టుపెడుతున్నట్లు సమాచారం. చర్మం, గోళ్లు, రక్తం, కనుగుడ్లు, ఎముకలు తదితర పదిహేను పులి శరీరభాగాలకు దేశంలో మంచి డిమాండ్ ఉంది. దంతాలతోపాటు ఇతర శరీరభాగాలకు డిమాండ్ పెరగడంతో ఏనుగులవధ కూడా జరుగుతున్నది. ముఖ్యంగా క్రిమిసంహారక మందులు, పేలుడు పదార్థాలతో ఏనుగులను చంపే కార్యక్రమం రానురాను పెరుగుతుండడం ఆందోళన కలిగిస్తున్నది. ఆ మధ్య కేరళలో పాలకాట్ జిల్లాలోని అట్టపురి గ్రామ సమీప సైలెంట్ వ్యాలి అటవీ ప్రాంతంలో పదిహేనేళ్ల గున్న ఏనుగు ఆహారం కోసం వచ్చింది. ఆకలి తీర్చుకునేందుకు ఎద్దైనా దొరుకుతుందేమోనని చూస్తున్న సమయంలో కొందరు వ్యక్తులు పేలుడుపదార్థాలు కుక్కిన పైనాపిల్ పండును ఏనుగుకు చూపించారు. ఆకలితో ఉన్న ఆ మూగజీవి నోటికందు కొని కొరకడంతో ఒక్కసారిగా పేలుడు సంభవించి నోరు, నాలుక, దవడ పూర్తిగా ముక్కలు ముక్కలుగా ఛిద్రమైపోయాయి. గాయాల నుంచి వెలువడే నొప్పి, మంట తాళ్లలేక ఆ ఏనుగు పసిపాపలా అల్లాడిపోయింది. ఎలాంటి విధ్వంసానికి పాల్పడకుండా చల్లటినీరు కోసం గ్రామంలోని వీధులగుండా పరుగెత్తి సమీపంలో ఉన్న విలియార్ నదిలో పడి ప్రాణాలు విడిచింది. అత్యంత హృదయవిదారకమైన సంఘటనపై దేశవ్యాప్తంగా పెద్దఎత్తున స్పందనలు వచ్చాయి. ఇలా ఎన్నో వన్యప్రాణులు బలైపోతున్నాయి. అడవుల్లో ఆహారం దొరక్క జనారణ్యంలోకి వచ్చి ప్రాణాలు వదులుతున్నాయి. అడవులు వాటి ఆధారంగా జీవనం సాగిస్తున్న వన్యప్రాణుల రక్షణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలి. మాటల్లో కాకుండా చేతల్లో చూపాలి.

> మిక్కిలి ధనం కానీ, గొప్ప విద్యకానీ, గొప్ప అధికారం కానీ పొందినప్పటికీ గర్వం లేక ఏ వ్యక్తి ప్రవర్తిస్తాడో అతడే పండితుడు.
>
> ప్లినీ



> లక్ష్యం మీద చూపించే శ్రద్ధ, దాన్ని సాధించే సాధనా విధానాల మీద కూడా చూపించినప్పుడే లక్ష్యసిద్ధి జరుగుతుంది.
>
> అరిస్టాటిల్



## ప్రజావాక్కు



### మద్యాన్ని నిషేధించాలి

నాదేశం బిచ్చగాళ్ల మయమయినా సహించవచ్చునేమో కానీ ఒక్క తాగుబోతు కూడా ఉండకూడదని మహాత్మా గాంధీ కలలు కన్నారంటే ఆనాడే ఈ దురాచార దుర్వ్యసనం దర్శనం ఇచ్చిందని తెలుస్తోంది. ఈ అనాచారం దినదినప్రవర్ధమానమవుతూ గాంధీయిజంనుండి బ్రాందీయిజంగా మారిపోయింది. ఆర్థికవనరుల కోసం ప్రభుత్వాలు కూడా లిక్కర్ అమ్మకాలకు అత్యంత ప్రాధాన్యం ఇస్తూ ప్రోత్సహిస్తున్నాయి. ఇందులోనూ కల్తీయే. వీటిని తాగి అనారోగ్యం పాలవుతూ మరణిస్తున్నారు. ఇందుకు ప్రభుత్వాలు బాధ్యత వహించాలి. నిజంచెప్పాలంటే ఆహారపదార్థాలన్నీటిలోనూ కల్తీలే కానవస్తున్నాయి. చివరకు భగవంతుడి ప్రసాదంలోనూ కల్తీయే. బ్రాందీషాపులున్నంత కాలం మహాత్మాగాంధీని స్మరించడం అపచారమే అవుతుంది. ఏలుతున్నవారు గుర్తించాలి.

-ఎన్.రామలక్ష్మి, సికింద్రాబాద్

### ఇదేనా మీ నిజాయితీ

కుబేరుల భరతం పడతామని, స్విస్ బ్యాంకులో ఉన్న నల్ల ధనాన్ని తెప్పిస్తామని, ప్రజలను ధనవంతులను చేస్తామని ఇలా ఎన్నో చెప్పిప్రజల అరచేతిలో వైకుంఠం చూపించారు. వారు తన మాటల మాయలో పడిపోయేలా చేసుకున్నారు. అధికారంలోకి వచ్చీరాగానే ఆర్భాటపు ప్రచారం చేసుకోవడం ధరలు పెంచడం మొదలుపెట్టారు. 2014నుంచి ఇప్పటి వరకు ప్రజలు నిత్యం వాడుకునే సరుకుల ధరలన్నీ పెరుగుతూనే ఉన్నాయి. రోజురోజుకు పేదజనం భుజాలమీద వాటి భారంపెరుగుతూ మోయలేనంతఅవుతోంది. వాటిని తగ్గించే ప్రయత్నం చేయకుండా విదేశాల్లో తిరుగుతున్నారు ప్రధాని.

-ఎమ్.ఎస్.శర్మ, హైదరాబాద్

### వ్యాధుల పట్ల అప్రమత్తత అవసరం

వాతావరణంలో వస్తున్న మార్పుల వల్ల మలేరియా, డేంగీ, టైఫాడ్ వంటి వ్యాధులు ప్రజలను భయపెడుతున్నాయి. వర్షపు నీరు రోడ్లపై సైడ్ కాలువలలో నిలువ ఉండడంతోదోమల గుడ్లుపెట్టి ఎక్కువపునరుత్పత్తి అయ్యే అవకాశంఉంది. సంబంధిత అధికారులు ఎప్పటికప్పు డు పర్య వేక్షిస్తూ డ్రైనేజీని క్లీన్ చేస్తూ బ్లీచింగ్ పౌడర్ చల్లుతూ దోమల మందు కొట్టాలి. అధికారుల ప్రజల సమిష్టి కృషి తో సీజనల్ వ్యాధులను అరికట్టవచ్చు.

-కె.నారాయణస్వామి, నల్గొండ

### రెచ్చిపోతున్న సైబర్ కేటుగాళ్లు

ప్రజల కష్టార్జితాన్ని సులువుగా నిమిషాలలో దోచేస్తున్నారు నేడు సైబర్ నేరగాళ్లు. వీరిబారిన పడి నిత్యం ఎందరో అమాయకులు మోసపోతున్నారు. రోజుకో తీరున, రోజుకో పేరున కొత్త రకాల మోసాలతో జనాలని దోచుకుంటున్నారు. ఇంట్లో డబ్బుకు దొంగలభయం, బ్యాంకులో డబ్బులకు సైబర్ నేరగాళ్ల భయం అనే విధంగా నేడు ధనంభద్రంగా దాచుకునే అవకాశం లేకుండాపోయింది. దీనిపై వెంటనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గట్టి చర్యలుతీసుకోవాలి. బ్యాంకులు కూడా కొత్తరకం టెక్నాలజీని వినియోగించి వినియోగదారుడి ధనాన్ని కాపాడే ప్రయత్నం చేయాలి. ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలి. కొత్త లింకులను పరిచయం లేనివారి నుండి వచ్చే కాల్స్ మెసేజ్లు నోటిఫికేషన్లు తెరవద్దు. ఓటిపిలు చెప్పకూడదు. ఒకవేళ ఏదైనా జరిగితే వెంటనే సైబర్ పోలీసులను ఆశ్రయించాలి.

-శ్రిష్టి శేషగిరి, సికింద్రాబాద్

### పెరుగుతున్న అంతర్జాల వినియోగం

ఇటీవల కాలంలో అంతర్జాల వాడకం విపరీతంగా పెరిగిపోయింది. రీల్స్ పేరిట వెర్రిచేష్టలు, ఆన్‌లైన్ గేమ్స్ మోసాలు, ఆన్‌లైన్‌లోనే వేధింపులు ఇంకా అనేక రకాల సైబర్ మోసాలను తరచూ మనం చూస్తూనే ఉన్నాం. వీటిబారిన పడకూడదంటే పాఠశాల, కళాశాలస్థాయి నుండి అంతర్జాల వాడకంపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది. పౌర సమాజం కూడా బాధ్యతగా వ్యవహరించాలి. అంతర్జాలం మంచికోసంవినియోగించుకుంటే ఎంతోసమాచారాన్ని ఇస్తుంది. అలాగే చెడుకోసం వినియోగిస్తే జీవితాలను నాశనం చేస్తుంది.

-ఎం. ముత్యంరెడ్డి, అందెగ్రామం, సిద్ధిపేటజిల్లా

### అండర్ బ్రిడ్జిలను నిర్మించాలి

రెండు తెలుగు రాష్ట్రాల్లో అండర్ బ్రిడ్జిలను నిర్మించాలి. ఇంకా చాలా చోట్ల అండర్ బ్రిడ్జిలు నిర్మించుటకు సంబంధిత అధికారుల నుంచి ప్రతిపాదనలు తీసుకోవాలి. రైల్వేశాఖ అండర్ బ్రిడ్జిలకు ప్రాధాన్యం ఇస్తుంది. కాబట్టి అవసరం ఉన్న చోట నిర్మితం కావడానికి టెండర్‌లను పిలవాలి. అండర్ బ్రిడ్జిల నిర్మాణం వల్ల ట్రాఫిక్‌కు అంతరాయం కలగదు. ఎక్కువగా ప్రజలు తిరిగే మార్గంలో, డిమాండ్ ఉన్నచోట వీటి నిర్మాణం తప్పకుండా జరగాలి. రైల్వేశాక సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకొని అండర్ బ్రిడ్జి నిర్మాణానికి శ్రీకారం చుడితే బాగుంటుంది.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# భావితరాలకు మార్గదర్శకులు ఉపాధ్యాయులే

**దేశాన్ని ముందుకు నడిపే అతిరథ మహారథులను తయారు చేయగల శక్తియుక్తులు ఉపాధ్యాయుల ఆలోచనల్లో నిక్షిప్తమై ఉన్నాయి. ఉత్తమ విద్యతో పాటు, క్రమశిక్షణ, అణకువ, పెద్దల పట్ల గౌరవం నేర్పగలిగిన ఏకైక వ్యవస్థ విద్యావ్యవస్థ. అలాంటి విద్యావ్యవస్థను మెరుగుపరచి, నైపుణ్యత గల విద్యను కుల, మత, ధనిక, పేద తారతమ్యాలు లేకుండా అందరికీ ఉచితంగా బోధించాలి. ఇకనైనా విద్యావేత్తలు, ప్రభుత్వాలు, ఉపాధ్యాయులు నాణ్యమైన విద్య కోసం విశేష కృషి చేయాలి. ఉపాధ్యాయులు తమ హక్కులతో పాటు భావితరాల పట్ల గురుతరమైన బాధ్యత ప్రదర్శించాలి.**



సుంకవల్లి సత్తిరాజు

ఉపాధ్యాయులు ఉత్తమమైన విద్యా బోధనతో విద్యార్థుల్లో నిద్రాణమైన ప్రతిభను, సామర్థ్యాన్ని వెలికితీసి, నవసమాజ నిర్మాణానికి ఉపకరించే విధంగా తీర్చిదిద్దటంలో తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలి. ఉపాధ్యాయులు విద్యాబోధనలో నిర్లక్ష్యం ప్రదర్శిస్తే, భావితరాల భవిష్యత్తు అంధకారబంధురమైపోతుంది. ప్రపంచంలోని సమస్యలన్నింటికీ విలువలతో, నైపుణ్యంతో కూడిన విద్య ద్వారా మాత్రమే పరిష్కారం లభిస్తుంది. నేటి ప్రపంచం అల్లకల్లోల సాగరంలా అగుపించటానికి మూలకారణం సహేతుకమైన, నిర్మాణాత్మకమైన విద్య లభించకపోవటమే. వర్తమాన ప్రపంచంలో అనేక విద్రోహసంఘటనలు జరుగుతున్నాయి. యువత చెడుదారుల్లో పయనిస్తున్నది. వ్యసనాల కోసం యువత అసాంఘిక శక్తులతో చేతులు కలిపి, ప్రపంచాన్ని అధోగతి పాలుచేస్తున్నది. విలువలు మృగ్యమైపోతున్నాయి. స్వార్థం పరాకాష్ఠకు చేరింది. డబ్బుకోసం ఎంతకైనా తెగించే పరిస్థితులు నెలకొంటున్నాయి. పెద్దరికానికి విలువ లేకుండా పోయింది. విలాసాలు పెరిగిపోతున్నాయి. వివేకం నశించిపోయింది. విద్య వ్యాపారంగా మారిపోయింది. ఉద్యోగాలు బ్రతుకు భద్రత కోసమే తప్ప బాధ్యత కోసం కాదన్న భావన చాలా మంది మనస్సుల్లో ప్రబలంగా నాటుకుపోయింది. సంస్కారం కనుచూపుమేరలో కానరావటం లేదు. సమాజంలో అనైతిక ధోరణులు పెరిగిపోతున్నాయి. అరాచకాలు, మోసాలు, హత్యలు, అత్యాచారాలు నిత్యకృత్యంలా మారిపోతున్నాయి. ఎందుకు ఇలాంటి ధోరణులు పెరిగిపోతున్నాయి? మనిషి విలువ ఎందుకిలా దిగజారిపోతున్నది? అని ఒక్కసారి విశ్లేషిస్తే సకల అనర్థాలకు మూలకారణం అవగతమవుతుంది. పూర్వకాలంలో కూడా ఎన్నో అరాచకాలు, అనైతిక చర్యలు కొనసాగిన మాట నిజం. అప్పట్లో నిరక్షరాస్యత అధికం. పుస్తక జ్ఞానం, లోకజ్ఞానం తక్కువ. చదువుకున్న కొద్దిమంది సంస్కారయుతమైన జీవనం కొనసాగించేవారు. సత్ప్రవర్తనతో జీవించేవారు. సమాజహితానికి పాటుపడేవారు. విలువల ఆధారంగా విద్యకొనసాగింది. సమాజంలో కొన్ని కట్టుబాట్లు యువత భవితకు మార్గాన్ని నిర్దేశించేవి. నాడు మంచిచెడుల విచక్షణవలన దేశం, ప్రపంచం ఒక క్రమపద్ధతిలో ముందుకు సాగిన పరిస్థితులుండేవి. ప్రస్తుతం అలాంటి పరిస్థితులు కనిపించటంలేదు. చదువులు కేవలం వ్యక్తిగత స్వార్థం కోసం, జీవనోపాధి కోసంమాత్రమే ఉపయోగపడుతూ విశాలమైన ప్రజా ప్రయోజనాలు విస్మరించబడుతున్నాయి. ఇలాంటి పరిస్థితులను చక్కదిద్ది, సమాజాన్ని అభ్యుదయ పథంలో నడిపించటానికి నికార్సయిన, నిర్మాణాత్మకమైన చదువులు కావాలి. కేవలం ఉపాధ్యాయుల వలనే ఈ మహత్కార్యం సాధ్యపడుతుంది. ఒకప్పుడు అక్షరాస్యత వలన మాత్రమే అజ్ఞానం హరించబడుతుందనే వాదనతో అక్షరాస్యత పెంపుదలకోసం అనేక ప్రయత్నాలు జరిగాయి. అయితే అక్షరాస్యత పెరిగినా, విద్యావంతుల శాతం పెరిగినా ప్రపంచంలో నెలకొన్న అస్తవ్యస్త పరిస్థితులు మాత్రం అలాగేఉన్నాయి. సరైన విద్య అందకపోవటం, విద్య యొక్క నిజమైన విలువను గుర్తించకపోవటమే సకల సమస్యలకు కారణమని చెప్పటంలో అతిశయోక్తి లేదు. ఈ విషయాన్ని గుర్తించిన యునెస్కో, ఐ.ఎల్.ఓ., ఎడ్యుకేషన్ ఇంటర్నేషనల్ వంటి సంస్థలు నేటి ప్రపంచానికి ఉన్నతమైన భావాలు గల ఉపాధ్యాయులు అవసరమని, ఉపాధ్యాయులవలనే ప్రపంచంలో సకారాత్మకమైన మార్పులు సంభవిస్తాయని భావించాయి. ఉపాధ్యాయులపట్ల గౌరవ భావాన్ని పెంపొందించటానికి, భావి పౌరుల పట్ల వారి గురుతరమైన బాధ్యతను గుర్తు చేయటానికి, 1994వ సంవత్సరంనుండి ప్రతి ఏటా అక్టోబర్ 5వ తేదీన "ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవం' నిర్వహిస్తున్న విషయం విదితమే.



ఉపాధ్యాయులంతా సమావేశమై భావితరాల కోసం కార్యాచరణ ప్రణాళిక నిర్దేశించుకోవటమే ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవ ముఖ్య ఉద్దేశ్యం. మారుతున్న పరిస్థితుల నేపథ్యంలో ఉపాధ్యాయులు తమ వృత్తిపట్ల అంకిత భావం ప్రదర్శించాలి. విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దాలి. ప్రపంచంలో ఈనాటికీ నాణ్యమైన విద్యఅందటం లేదు. అమెరికా, స్వీడన్, కెనడా, జర్మనీ, డెన్మార్క్, యు.కె, ఆస్ట్రేలియా, జపాన్ నెదర్లాండ్ లాంటి దేశాలు ఉత్తమ విద్యావ్యవస్థలను కలిగి ఉన్నాయి. భారతీయ విద్యావ్యవస్థలో మరికొన్ని మార్పులు జరగాలని, నాణ్యమైన విద్య కోసం కార్యాచరణ ప్రణాళికలు రూపొందించవలసిన అవసరం ఉందని కొన్ని నివేదికలు సూచిస్తున్నాయి. ప్రపంచం మొత్తంలోవిదేశాల్లో విద్యనభ్యసిస్తున్న భారతీయ విద్యార్థులు ఉన్నతంగా రాణిస్తున్నారు. భారతీయుల మేధస్సు వివిధ దేశాల అభివృద్ధికి ఆలంబనగా మారుతున్న నేపథ్యంలో మనదేశంలోని విద్యావ్యవస్థను మెరుగుపరచి, నాణ్యమైన విద్యాప్రమాణాలతో కూడిన విద్యను అందజేయగలిగితే, బ్రెయిన్ డ్రెయిన్ సమస్యను అరికట్టవచ్చు. పాఠశాలల్లోను, కళాశాలల్లోను, విశ్వవిద్యాలయాల్లోను మెరుగైన విద్యా ప్రమాణాలను నెలకొల్పాలి. విద్యార్థి దశలో పాఠశాల విద్య అత్యంత కీలకం. పాఠశాలల్లో మౌలిక సదుపాయాలనుకల్పించి, నాణ్యమైన విద్య కోసం నిష్ణాతులైన ఉపాధ్యాయులను నియమించాలి. ఉపాధ్యాయుల్లో నైపుణ్యం పెరిగితే, విద్యార్థులు కూడా చదువుల్లో ఉన్నతంగా రాణించగలరు. భావితరాలకు ఉజ్వలమైన భవిష్యత్తును అందించటం ఉపాధ్యాయుల బాధ్యత. ఉపాధ్యాయులను కేవలం విద్యాబోధనకు మాత్రమే వినియోగించుకోవాలి. ఉపాధ్యాయులు బోధనేతర అంశాలపై దృష్టి కేంద్రీకరించటం వలన అంతిమంగా విద్యార్థులు తీవ్రంగా నష్టపోతారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం ఉపాధ్యాయులు నిరంతరం శ్రమించాలి. విద్యాబోధనలో సులభమైన పద్ధతులు అందుబాటులోకి వచ్చాయి. వీటి ద్వారా నాణ్యతా ప్రమాణాలు గల విద్యను భావితరాలకు అందించాలి. విద్యార్థులకు ఉపాధ్యాయులకు మధ్య గల సంబంధం కేవలం తరగతి గదులకే పరిమితమయ్యే గురుశిష్యుల సంబంధం మాత్రమే కారాదు. జ్ఞానాన్ని ప్రపంచం నలుచెరగులా వ్యాపింపచేసి, అభివృద్ధికి భావిపౌరులు దోహదపడేలా ఉపాధ్యాయులు తమను తాము తీర్చిదిద్దుకోవాలి. ప్రపంచ ఉపాధ్యాయుల దినోత్సవానికి ఫ్రాన్స్ రాజధాని పారిస్ నాందీవాక్యం పలికింది. అజ్ఞానమనే అంధకారం నుండి విజ్ఞానమనే వెలుగువైపు పయనింపజేసే శక్తి కేవలం ఉపాధ్యాయులకే సాధ్యం. ఉపాధ్యాయుల ఆలోచనల్లోనే నిజమైన ప్రపంచ నిర్మాణం ఆధారపడి ఉంది. విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దే క్రమంలో ముందుగా ఉపాధ్యాయులు తమను తాము ఉన్నతంగా సంస్కరించుకోవాలి. వారి ధ్యాసంతా విద్యార్థులపై కేంద్రీకరించినప్పుడే ఉత్తమఫలితాలు సాధించవచ్చు. ఏ దేశమైనా అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించినప్పుడే ప్రజలకు సజావుగా జీవించటానికి మౌలిక సదుపాయాలు అందుతాయి. జీవనోపాధి లభిస్తుంది. ప్రజలంతా ఎలాంటి ఒడిదుడుకులు లేకుండా జీవించగలిగినప్పుడే అలజడులు, అరాచకాలు తగ్గి ప్రశాంత వాతావరణం ఏర్పడి, శాంతిభద్రతలు నెలకొని, దేశం, ప్రపంచం అభివృద్ధి పథంలో పయనించటానికి ఆస్కారం ఏర్పడుతుంది. వీటన్నింటికీ మూలాధారం విద్య. విద్య ద్వారా సాధించలేనిదంటూ ఏదీ లేదు. అలాంటి నాణ్యమైన విద్య ప్రతి ఒక్కరికీ అందాలి. ప్రభుత్వాలు ఈ విషయంలో దృష్టి సారించాలి. ఉపాధ్యాయులకు ఇతర బాధ్యతలను అప్పగించకూడదు. ప్రస్తుత ప్రపంచ విద్యావ్యవస్థలో చోటుచేసుకుంటున్న పరిణామాలను గమనిస్తూ ఉపాధ్యాయులంతా నిరంతరం ద్విగుణీకృతోత్సాహంతో పని చేయాలి. లేకపోతే ప్రభుత్వ విద్య కనుమరుగైపోయే ప్రమాదం ఉంది. ప్రభుత్వ రంగాల్లోని పరిశ్రమలు ఎలా మూతపడి ప్రైవేటు రంగం గుప్పిట్లోకి వచ్చాయో, అలాగే సత్వరమే మేలుకోకపోతే ప్రభుత్వ విద్యావ్యవస్థ కూడా సమీప భవిష్యత్తులో కుప్పకూలిపోయి పేద విద్యార్థులు చదువుకు దూరమయ్యే పరిస్థితులు అగుపిస్తున్నాయి. దేశాన్ని ముందుకు నడిపే అతిరథ మహారథులను తయారు చేయగల శక్తియుక్తులు ఉపాధ్యాయుల ఆలోచనల్లో నిక్షిప్తమై ఉన్నాయి. ఉత్తమ విద్యతో పాటు, క్రమశిక్షణ, అణకువ, పెద్దల పట్ల గౌరవం నేర్పగలిగిన ఏకైక వ్యవస్థవిద్యావ్యవస్థ. అలాంటి విద్యావ్యవస్థను మెరుగుపరచి, నైపుణ్యత గల విద్యను కుల, మత, ధనిక, పేద తారతమ్యాలు లేకుండా అందరికీ ఉచితంగా బోధించాలి. ఇకనైనా విద్యావేత్తలు, ప్రభుత్వాలు, ఉపాధ్యాయులు నాణ్యమైన విద్య కోసం విశేష కృషి చేయాలి. ఉపాధ్యాయులు తమ హక్కులతో పాటు భావితరాల పట్ల గురుతరమైన బాధ్యత ప్రదర్శించాలి.

# శబ్దకాలుష్య నివారణ చర్యలు అమలవుతాయా?

డి.జె మోహన రావు

హైదరాబాద్ నగరంలో ఊరేగింపుల సందర్భంగా డిజె సౌండ్స్, బాణాసంచా కాల్చడాన్ని పోలీసులు నిషేధించడం చాలా శుభపరిణామ నిర్ణయం. నిషేధిత నిర్ణయాలు తీసుకున్న దేశవ్యాప్తంగా చర్చలజరిగి దేశమంతా ఇటువంటి చట్టాలు తేవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఎందుకంటే ఈ మధ్యకాలంలో డిజె బాక్స్ శబ్దాల హోరులో డాన్స్ చేస్తూ ఉన్న సమయంలోనే కొంతమంది యువకులు కుప్పకూలి మరణించిన వార్తలు చూస్తున్నాం. అకస్మాత్తుగా కలిగే ఈ చావులకు డిజె సౌండ్స్ నుండి వచ్చే అధిక తీవ్రత కలిగిన శబ్దాలు నేరుగా ఈ కంపనాలు హృదయం మీద ప్రభావం చూపుతున్నాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ జీవులకు ప్రమాదం కలిగించే ఎటువంటి శబ్దన్నయినా శబ్దకాలుష్యమే అని, అరవై ఐదు డెసిబెల్స్ కంటే ఎక్కువ శబ్దాన్ని శబ్దకాలుష్యంగా పరిగణించాలని తెలిపింది. శబ్దతీవ్రతను డెసిబెల్స్ (డిబి) ప్రమాణాలలో కొలుస్తారు. ఈ తీవ్రత నివాస ప్రాంతాలలో 55డిబి వరకు, ట్రాఫిక్లో 70 డిబి వరకు ఉండొచ్చని తేల్చింది. యుఎన్ఈపి ఫ్రాంటియర్ 2022 నివేదిక ప్రకారం దక్షిణాసియాలోని 13శబ్దకాలుష్య నగరాలలో ఐదు మనదేశంలో ఉన్నాయి. ఉత్తరప్రదేశ్‌లో మొరదాబాద్ 114 డిబిలతో మొదటిస్థానంలో, కోల్‌కతా 89 డిబి, ఆసన్సోల్ 89 డిబి, జైపూర్ 84 డిబి, ఢిల్లీ 83 డిబిలతో తరువాత నాలుగు స్థానాలను ఆక్రమించాయి. వృద్ధులు, పిల్లలు ఎక్కువగా ఈ కాలుష్యానికి గురవుతారు. పిల్లల శారీరక, మానసిక ఆరోగ్యానికి ముప్పుతోపాటు వారి విద్యాభ్యాసంపైనా, ప్రవర్తనపైనా ప్రతికూల ప్రభావాలను చూపుతుంది. బిగ్గర శబ్దం మానవులలో శాశ్వత వినికిడి లోపాన్ని, అల్జీమర్స్ వ్యాధులను, అధిక రక్తపోటు, హృదయ సంబంధ వ్యాధులు, జీర్ణకోశ వ్యాధులు, ఒత్తిడి, చిరాకు, కోపం వంటి మానసికమైన సమస్యలను కలుగచేస్తాయి. రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం కూడా ఉంది. పనులు చేసే వారి ఏకాగ్రతపై ప్రభావం చూపి వారు చేసే పనిలో నాణ్యతను దెబ్బతీస్తుంది. పాఠశాలల చుట్టూ అధిక శబ్దాకారకాలు విద్యార్థుల చదువుపై పడుతుంది. రాత్రివేళల్లో జనావాసాలలో ప్రజలకు నిద్రాభంగం కలుగుతుంది. ఇంకా సాధారణ శబ్దానికి మించి ఒక డెసిబుల్ పెరుగుదల గుండె, మెదడు వ్యాధుల ప్రభావాన్ని 0.17 నుండి 0.66 శాతం పెంపునకు కారణం అవుతుందని తాజా అంతర్జాతీయ అధ్యయన నివేదికలు తెలుపుతున్నాయి. సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు శబ్దస్థాయిలను ట్రాక్ చేయడం, ప్రమాణాలను నిర్ణయించడం, అధికశబ్దం మూలాలను నియంత్రించేలా రాష్ట్రయూనిట్ల ద్వారా నిర్ధారించడం చేస్తుంది. ఏజెన్సీ మాన్యువల్ మానిటరింగ్ సిస్టమ్ ద్వారా సెన్సార్‌లు ప్రధాన నగరాల్లో బిగించబడ్డాయి. కొన్ని నగరాల్లో రియల్‌టైమ్‌లో శబ్దస్థాయిలను ట్రాక్ చేసేసౌకర్యం కూడా ఉంది. మనదేశంలో శబ్దకాలుష్యం రూల్స్ 2000 ద్వారా ప్రత్యేకంగా శబ్దకాలుష్యం నియంత్రించబడుతుంది. మోటారు వాహనాలు, ఎయిర్ కండిషనర్లు, రిఫ్రిజిరేటర్లు, డీజిల్ జనరేటర్లు, కొన్ని రకాల నిర్మాణ సామాగ్రి కోసం శబ్దప్రమాణాల పర్యావరణ నియమాలు-1986 చట్టంఉంది. ముందుగా డిజె సౌండ్ సిస్టం వినియోగించే వారిపై చట్టాలు అమలు చేసి సరైన చర్యలు తీసుకోవాలి. వాహనాలలో అధిక తీవ్రత కలిగిన హారన్లు, ఆటోలు, ట్రాక్టర్లలో లౌడ్‌స్పీకర్ల వినియోగాన్ని ఆపాలి. బోధనా సంస్థలు, ఆస్పత్రులు మొదలైన బహిరంగ ప్రదేశాల్లో అధిక శబ్దంచేయడాన్ని నిషేధించాలి. వాణిజ్య ఆస్పత్రి పారిశ్రామిక భవనాలలో, తగినంత ధ్వని నిరోధక వ్యవస్థలను ఏర్పాటుచేయాలి. సంగీత వాయిద్యాల ధ్వనికి పరిమితులుండాలి. అటవీ పర్వత ప్రాంతాల్లో మైనింగ్ వద్ద తక్కువ శబ్దం పేలుడు పదార్థాలను వినియోగించాలి. దట్టమైన చెట్లు శబ్దకాలుష్య నివారణలో ఉపయోగపడతాయి. వీటిని రోడ్లు, పరిశ్రమల ఆవరణలోపెంచాలి. చట్టాలను అతిక్రమించిన వారిపై కఠినచర్యలు తీసుకోవాలి.

# ఉగ్రవాదానికి పాక్ వత్తాసు ఇంకెంతకాలం?

రవికాంత్ నూతలపాటి

పాకిస్థాన్ ప్రధాన మంత్రి షెహబాజ్ షరీఫ్ ఇటీవల ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీలో తన ప్రసంగంలో కాశ్మీర్‌పై మంట రగిలించేలా చేసిన వ్యాఖ్యలు చూస్తుంటే పాకిస్థాన్‌కి ప్రధానిగా ఉన్నారా, లేదా టెర్రరిస్ట్ గ్రూప్‌లకు అధినేతగా ఉన్నారా అన్న విషయం విస్మయానికి గురిచేస్తున్నది. ప్రపంచ ప్లాట్‌ఫారమ్‌లపై పాకిస్థాన్ తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేస్తోందని, దీనివలన ఇప్పుడిప్పుడేప్రశాంత వాతావరణానికి అలవాటుపడుతున్న జమ్మూకాశ్మీర్, పాకిస్థాన్ ఆక్రమిత గిల్గిట్ బాల్టిస్థాన్‌ల మధ్య తీవ్ర వైరుధ్యాలను ప్రతిబింబించేలా ఉన్నాయి. ఇటీవల జెనీవాలో జరిగిన ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల మండలి 57వ సెషన్‌లో పాల్గొన్న పాక్‌ప్రధాని కాశ్మీర్‌పై దశాబ్దాలుగా పాకిస్థాన్ చేస్తున్న వ్యతిరేక కథనాలను చూస్తుంటే ఇది పాకిస్థాన్ దిగజారుతనానికి, అస్తవ్యస్తతకు ప్రతిబింబంగా కనపడుతుంది. ప్రజాస్వామ్యబద్ధ పరిపాలనలో ఉన్నట్లు బాహ్యప్రపంచంలో పాకిస్థాన్ నటిస్తుంది. కానీ నిజానికి పాకిస్థాన్ ప్రభుత్వాన్ని గానీ, ప్రభుత్వ పెద్దలను గానీ నడిపించేది మాత్రం ఆ దేశ సైనిక వ్యవస్థ, ఐఎస్ఐ గూఢచార సంస్థల నియంత్రణలోనే ఉన్నాయి, ఉంటాయి కూడా. కాబట్టి పాకిస్థాన్ ఎప్పటికి ఒక టెర్రరిస్ట్ దేశంగా ప్రపంచంలో ముద్రపడింది. ఇన్నితెలిసి కూడా ప్రధాని షరీఫ్ వ్యాఖ్యలు చూస్తుంటే ఆ ప్రభుత్వం చట్టబద్ధతపై అనుమానాలు రేకెత్తిస్తున్నాయి. ప్రస్తుతం పాకిస్థాన్ దేశఆర్థికవ్యవస్థ పూర్తిగా క్షీణించి అన్నిరంగాలు దివాలా తీశాయి. వికసిత భారత్ స్ఫూర్తితో భవిష్యత్లో భారత దేశం విశ్వగురు కలను నిజం చేయాలంటే కచ్చితంగా పాక్ ఆక్రమిత గిల్గిత్ బాల్టిస్థాన్, పాక్ ఆక్రమిత జమ్మూ కాశ్మీర్‌లను సాధ్యమైనంత త్వరగా తిరిగి భారత్ ఆధీనపరుచుకోవాలి అది చాలా అవసరం. ఎందుకంటే భారతదేశంలోని కాశ్మీర్ ముస్లింలు క్రీడలు, విద్య, సాంస్కృతిక వంటి రంగాలలో అంతర్జాతీయ ప్రతినిధులుగా వెలుగొందుతున్నప్పటికీ, పాకిస్థాన్, భారతదేశానికి వ్యతిరేకంగా పాక్ ఆక్రమిత కాశ్మీర్ యువతను ఫిరంగుల్లా ఉపయోగించుకుంటూ వారి భవిష్యత్‌ను సమూలంగా నాశనం చేస్తున్నారు. అంతేకాకుండా జమ్మూకాశ్మీర్‌లోని అమాయకులను చంపడానికి మతం ముసుగులో జిహాద్ అని నూరిపోసి ఉగ్రవాదులుగా పంపుతోంది. అందుకు ఉదాహరణ ఇటీవల రైసిజిల్లాలో జరిగిన ఉగ్రవాద దాడిలో మరణించిన రెండేళ్ల చిన్నారి, యువత, ఒక వృద్ధుడి వృతాంతమే నిదర్శనం. ఇవి మానవ హక్కుల ఉల్లంఘనకే వర్తిస్తాయి. వీటన్నింటికి కారణం పాకిస్థానేనని ప్రపంచ సమాజం గుర్తించాలి. ఇంత దారుణాలకు తెగిస్తున్న పాకిస్థాన్ చింత చచ్చినా పులుపు చావలేదన్నట్లు ఐక్యరాజ్యసమితిలో పాక్‌ప్రధాని షరీఫ్ చేసిన ప్రసంగంలో ఆర్టికల్ 370 రద్దును భారతదేశం వెనక్కి తీసుకోవాలని, జమ్మూకాశ్మీర్ సమస్యకు 'శాంతియుత' పరిష్కారం కోసం పాకిస్థాన్‌తో చర్చలు జరపాలని చెప్పడం, ఇంకా తన ప్రసంగంలో పాక్‌పై భారత్ ఎలాంటి దురాక్రమణకు దిగినా పాకిస్థాన్ అత్యంత నిర్ణయాత్మకంగా స్పందిస్తుందని చెప్పడం, ఇరు దేశాల మధ్య శాంతిని కాపాడుకోవాలంటే ఆగస్టు 2019లో భారత ప్రభుత్వం తీసుకున్న జమ్మూకాశ్మీర్ రీఆర్గనైజేషన్ బిల్ చట్టవిరుద్ధమైనదని ఆ చట్టాన్ని వెనక్కి తీసుకోవాలని, శాంతియుత తీర్మానంకోసం పాకిస్థాన్‌తో సంభాషణకు దిగాలనే గొంతెమ్మ కోరికలు కోరడం కూడా విడ్డూరంగా ఉన్నది. ఇంకా ప్రధాని షరీఫ్ మాట్లాడుతూ భారతదేశం తన సైనిక సామర్థ్యాలనుపాకిస్థాన్ సరిహద్దుల్లో భారీగా విస్తరించడంలో నిమగ్నమై ఉందని చెప్పడం, ఇంకా ఐక్యరాజ్యసమితి భద్రతా తీర్మానాలు, కాశ్మీరీ ప్రజల కోరికలను అనుగుణంగా జమ్మూకాశ్మీర్ వివాదాన్ని పరిష్కరించాలని ఆయన పేర్కొనడం చూస్తుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లున్నది. పాక్ ప్రధాని ప్రసంగానికి భారత్ దీటుగా జవాబివ్వటం ఆ దేశానికి మింగుడుపడటం లేదు.



ఐక్యరాజ్యసమితిలో భారతదేశ శాశ్వత మిషన్ ఫస్ట్ సెక్రటరీ భావికా మంగళానందన్ చేసిన ప్రసంగంలో పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తూ ఈ ప్రేళాపణలు కేవలం జమ్మూకాశ్మీర్‌లో ప్రశాంతత లేకుండా చూడాలనే అనుక్షణం పాకిస్థాన్ ఉగ్రవాదాన్ని ఉపయోగించుకుందని ప్రపంచ దేశాలకు ఎత్తిచూపారు. లోతుగా పరిశీలిస్తే పాకిస్థాన్ మనభూభాగాన్ని తన భూభాగంలో కలుపుకోవాలనుకుంటుందని అన్నారు. భారతదేశంలో అంతర్భాగమైన జమ్మూకాశ్మీర్‌లో జరుగుతున్న ఎన్నికలకు అంతరాయం కలిగించడానికి ఉగ్రవాదాన్ని నిరంతరం ప్రోత్సహిస్తుందని చెప్పారు. అందుకు ఉదాహరణలుగా దేశ పార్లమెంట్‌పై, కార్గిల్, ఎయిర్ ఇండియా హైజాక్, ముంబై తదితర ప్రాంతాల్లో జరిగిన పలు హింసాత్మక దాడుల ప్రస్తావన చేయడం జరిగింది. అన్నిదాడులు జరిగినా శాంతియుతంగా ఉన్న భారత్‌పై మరోమారు 2019లో పుల్వామాదాడి జరగడం దారుణం అయినా కూడా పాకిస్థాన్‌తో సాధారణ ద్వైపాక్షిక సంబంధాలను భారత్ కోరుకోవడం, ఉగ్రవాదం, శత్రుత్వాలకు తావులేని అనుకూల వాతావరణాన్ని సృష్టించాల్సిన బాధ్యత భారత్‌పై ఉన్నదని ప్రపంచానికి తెలియచేస్తూ ఆ విధంగా దశాబ్దాల నుండి శాంతినే స్ఫూర్తిగా తీసుకుని భారత్ ప్రయాణిస్తుంది అనడానికి ఎన్నో నిదర్శనాలు. కానీ దశాబ్దాలుగా బుద్ధి మార్చుకొని పాకిస్థాన్ అనేక ఉగ్రవాద గ్రూపులను సృష్టిస్తూ వాటి ఎదుగుదలకు మద్దతిస్తూ నిరంతరం భారత్‌పై దాడులు చేయాలనే యోచనలో ఉంటూ కూడా ఐక్యరాజ్యసమితి లాంటి అంతర్జాతీయ వేదికలపై భారత్ మీద విషం చిమ్ముతూ మరోపక్క కపటవేషాలతో రాక్షసానందం పొందుతుంది.

# ఇజ్రాయెల్ ప్రధాని, రక్షణమంత్రే ఇరాన్ టార్గెట్!



**టెహ్రాన్, అక్టోబరు 3:** లెబనాన్‌లోని హెజ్‌బొల్లా స్థావరాలపై విరుచుకుపడి నిర్వీర్యంచేసిన ఇజ్రాయెల్‌కు ఇపుడు కొత్తచిక్కువచ్చింది. నిన్నటివరకూ ఇరాన్ సుప్రీంనేత ఆయతుల్లా ఖొమైనీయే మా టార్గెట్ అని ప్రకటించుకున్న ఇజ్రాయెల్‌కు ధీటుగా ఇపుడు ప్రధాని బెంజమిన్ నెతన్యాహుతో పాటు రక్షణ మంత్రి యోవ్ గ్యాలంట్‌లే తమ టార్గెట్ అని చెపుతోంది. వారితో పాటు ఇజ్రాయెల్ ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్ కమాండర్లను కూడా మట్టుబెట్టాలని ఇరాన్ టార్గెట్‌గా పెట్టుకుంది. ఇందుకు సంబంధించి ఒక పోస్టర్ కూడా సోషల్‌మీడియా ఎక్స్‌లో చక్కర్లు కొట్టింది. అయితే ప్రభుత్వం నుంచి ఈ పోస్టర్‌పై ఎలాంటి స్పందన రాలేదు. అయితే ఇరాన్ మాత్రం సీనియర్ ఇజ్రాయెల్ లీడర్లు తమపై దాడికి మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని, నెతన్యాహు అని స్పష్టంగా చెప్పక పోయినా సీనియర్లే మా టార్గెట్ అని చెపుతోంది. అలాగే చీఫ్ ఆఫ్ జనరల్ స్టాఫ్ హెర్జి హాలేవి, ఆయన డిప్యూటీ ఆమిర్ బారామ్ ఉత్తర, దక్షిణ, సెంట్రల్‌కమాండ్‌మేజర్ జనరళ్లు ఓరి గోర్డిన్, యెహుదా ఫాక్స్, ఎలీజర్ తోలేదాని తదితరులు కూడా ఇరాన్ టార్గెట్‌లో ఉన్నట్లు తెలుస్తోంది. ఇరాన్ తమ టార్గెట్‌లో ఇజ్రాయెల్ ఇంటెలిజెన్స్ చీఫ్ అహరాన్ హాలివాకూడా టార్గెట్‌చేసుకున్నట్లుగా వ్యూహాలు స్పష్టం అవుతున్నాయి.

ఈ జాబితా సహేతుకమైనదే అయితే ఇరాన్ తన శత్రుదేశం ప్రధాని బెంజమిన్ నెతన్యాహును టార్గెట్‌చేస్తూ నేరుగా స్పందిస్తుందని పరిశీలకుల అంచనా. అయతుల్లా ఖొమైనీయే మా టార్గెట్ అని చెపుతున్న ఇజ్రాయెల్‌కు ఇపుడు మరింతగా ఈ దాడులనుంచి పరిరక్షించుకోవాల్సిన అవసరం ఏర్పడుతోంది.

ఇదిలా ఉంటే ఇజ్రాయెల్ హెజ్‌బొల్లా ఎలైట్ రాద్వాన్ ఫోర్స్ చీఫ్‌ను టాప్ కమాండర్లను అంతంచేసామని ప్రకటించుకుంది. మొత్తం 11 మంది హెజ్‌బొల్లా కమాండర్లను మట్టుబెట్టామని ఐడిఎఫ్ తన ఇన్‌స్టాలో పోస్టు చేసింది. ఇరాన్ భారీ ఎత్తున దాడులుచేసిన తర్వాత ఇరాన్ స్పందిస్తూ తమపై దాడిచేసి ఇరాన్‌పెద్ద తప్పుచేసిందని ప్రకటించింది. రక్షణమంత్రి గ్యాలంట్‌ను టార్గెట్‌చేస్తూ ఈ దాడికి ఆతడే కారకుడని ప్రకటించింది. గాజా స్ట్రిప్‌పై దాడిచేసి లక్షలాదిమంది పౌరుల హత్యకు కారణమయ్యాడని ఇరాన్ ఆరోపించింది. అయితే గ్యాలంట్ పాలస్తీనియన్లను జంతువులు అంటూ సంభోదించడం ఇరాన్‌కు ఆగ్రహం కలిగించింది. ఇజ్రాయిల్ జరిపిన దాడుల్లో లెబనాన్‌లోని 19900 మంది చనిపోయారు. మరో తొమ్మిది వేలమందికిపైగా తీవ్ర గాయాలపాలయినట్లు తేలింది. అలాగే పాలస్తీనా ఆరోగ్యశాఖ కథనం ప్రకారం ఇజ్రాయిల్ దాడుల్లో 41 వేలమంది మహిళలు, చిన్నారులుతో సహా పౌరులు చనిపోయారని ప్రకటించింది.



## సిరియా తీరంలోని ఆయుధ డిపోపై ఇజ్రాయెల్ బాంబుల వర్షం

**డమాస్కస్, అక్టోబరు 3:** తన దేశానికి ముప్పు పొంచి ఉందని భావించిన ప్రతి లక్ష్యంపై ఇజ్రాయెల్ వరుస దాడులు చేస్తోంది. గాజా, లెబనాన్, సిరియాలోని తన శత్రువులను మట్టుబెడుతోంది. గురువారం సిరియా పశ్చిమతీరంలోని ఆయుధగారంపై బాంబుల వర్షం కురిపించిందని సమాచారం. హెజ్‌బొల్లాకు అధునాతన ఆయుధాల బదలీని అడ్డుకోవడమే ఈ ఆపరేషన్ లక్ష్యమని ఇజ్రాయెల్ సైనిక వర్గాలు తెలిపాయి. బెంజమిన్ నెతన్యాహు ప్రభుత్వం హెజ్‌బొల్లా గ్రూప్‌పై వరుస దాడులు చేస్తూ అగ్ర కమాండర్లను హతమారుస్తోంది. ఆ గ్రూప్ చీఫ్ హసన్ నస్రల్లా కూడా ప్రాణాలు కోల్పోయాడు.

ఇలా వరుసగా దెబ్బతీస్తున్నప్పటికీ.. హెజ్‌బొల్లా ప్రతిదాడులు చేస్తూనే ఉంది. దాంతో దాని ఆయుధాల సరఫరాను దెబ్బతీసే లక్ష్యంతో ఈ డిపోను టార్గెట్ చేసినట్లు సమాచారం. సిరియా తీరప్రాంత నగరాలపై జరిగిన దాడికి సంబంధించిన చిత్రాలు కొన్ని వెలుగులోకి వచ్చాయి.

## మాజీ మంత్రి హత్యకేసులో మాజీఎమ్మెల్యేకు జీవితఖైదు

**పాట్నా,అక్టోబరు 3:** బీహార్ కేబినెట్‌లోని మాజీ మంత్రి బ్రిజ్‌బిహారీ ప్రసాద్ హత్యకేసులో మాజీ ఎమ్మెల్యే విజయ్‌కుమార్ శుక్లా అలియాస్ మున్నా శుక్లాతోపాటు మరొకరికి సుప్రీంకోర్టు యావజ్జీవశిక్షను ఖరారుచేసింది. పాట్నాహైకోర్టు 2014లో ఇచ్చిన ఉత్తర్వులను పాక్షికంగా రద్దుచేసింది. ఆనాడు హైకోర్టు ఈకేసులో నిందితులయిన ఎనిమిది మందిపై అభియోగాలు కొట్టివేసింది. తాజాగా సుప్రీం విచారణలో సమాజీ ఎంపి సురజ్‌భాన్‌సింగ్; మరో ఐదుగురిని కొట్టివేయడాన్ని సమర్ధించినా మాజీ ఎమ్మెల్యే మరొకరికి మాత్రం ప్రత్యక్షప్రమేయం ఉన్నందున వారికి జీవితఖైదు శిక్షను విధించింది. 55 ఏళ్ల మున్నా శుక్లాకు నేరచరిత్ర ఉంది. ఆతని సోదరులు ఛోటన్ శుక్లా, భుత్కన్ శుక్లాలు నేరపూరిత గ్యాంగ్‌లకు నాయకత్వం వహించేవారు. ఛోటన్ గ్యాంగ్‌వార్‌లో హతుడయ్యాడు. మరోసోదరుడు భుత్కన్ గోపాల్‌గంజ్ జిల్లా మేజిస్ట్రేట్ జి కృష్ణయ్య హత్యకేసులో నిందితుడు. వైశాలిజిల్లాలోని లాల్‌గంజ్ అసెంబ్లీ స్థానంనుంచి మున్నా శుక్లా ఎన్నికయానయరు. ఇటీవలి లోక్‌సభ ఎన్నికల్లో వైశాలిస్థానంనుంచి ఆర్జేడి టికెట్‌పై పోటీచేసి ఓటమి పాలయ్యారు. 26 ఏళ్లక్రితం 1998 జూన్ 13వ తేదీ రబ్రీదేవి ప్రభుత్వంలోమంత్రిగావనిచేసిన బ్రిజ్‌బిహారి ప్రసాద్ హత్యకు గురయ్యారు. ఐజిఐఎంఎస్ క్యాంపస్‌లో తిరుగుతున్న సమయంలో ఆయన్ను హత్యచేసారు. మంత్రి బ్రిజ్‌బిహారి ప్రసాద్ కూడా దేవేంద్ర దూబే హత్యకేసులో నిందితుడు. విద్యాసంస్థల్లో ప్రవేశాలకు సంబంధించిన కుంభకోణంలో అరెస్టుచేసిన తర్వాత బ్రిజ్‌బిహారి ఛాతీలో నొప్పి రావడంతో ఐజిఐఎంఎస్‌లో చేరారు. పాట్నాలోని గర్దానిబాగ్ పోలీసులు ఈ హత్యకు సంబంధించి కేసు నమోదుచేసారు. మంతు తివారి, భూపేంద్ర నాథ్ దూబే, శ్రీప్రకాష్‌శుక్లాలు ఒక అంబాసిడర్ కారులోను, ఒక ఎస్‌యువిలోను వచ్చి బ్రిజ్ బిహారిపై విచక్షణారహితంగా కాల్పులుజరిపారు. మంత్రిగా ఉన్న బ్రిజ్‌బిహారి బాడీగార్డుకూడా ఈ సంఘటనలో చనిపోయాడు. ఈకేసులో నమోదయిన ఎనిమిది మంది నిందితుల్లో ఆనాటి ఎమ్మెల్యే మున్నా శుక్లాతోపాటు సూరభ్‌జాన్ సింగ్‌కూడా ఉన్నారు.

## అశోక్ తన్వర్ ఘర్ వాపసీ

### గంటలోపే కాంగ్రెస్‌లో చేరిన మాజీ ఎంపి



**చండీఘర్, అక్టోబరు 3:** లోక్‌సభ మాజీ ఎంపి అశోక్ తన్వర్ బిజెపినుంచి కాంగ్రెస్‌లోకి మారారు. గత జనవరిలోనే బిజెపి అభ్యర్థిగా పోటీచేసిన తన్వర్ మళ్లీ కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. కాంగ్రెస్ పార్టీనుంచి గెలిచి సిర్సాన ఎంపిగా కూడా కొనసాగారు. హర్యానా కాంగ్రెస్ చీఫ్‌గా కూడా పనిచేసిన అశోక్ తన్వర్ ఆ తర్వాత పార్టీనివీడారు. 2014 నుంచి 2019 వరకూ ఆయన హర్యానా పిసిసి చీఫ్‌గా పనిచేసిన తన్వర్ ఆతర్వాత తృణమూల్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆపార్టీనుంచి మరుసటి సంవత్సరమే ఆమ్ ఆద్మీపార్టీలో చేరారు. ఆపై ఆప్‌నుకూడా వీడి లోక్‌సభ ఎన్నికల సమయంలో బిజెపిలో చేరిపోయారు. ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ కాంగ్రెస్‌తో కలిసి వెళ్లడాన్ని వ్యతిరేకిస్తూ ఆయన పార్టీని వీడి బిజెపిలో చేరారు. ఆప్‌నుంచి వైదొలిగిన వెంటనే బిజెపిలో చేరి సార్వత్రిక ఎన్నికల్లో సిర్సానుంచి పోటీచేసి కాంగ్రెస్‌చీఫ్ కుమారి సెల్జా చేతిలో ఓటమి పాలయ్యారు. బిజెపి ప్రచార కమిటీలో కూడా పనిచేసిన తన్వర్ స్టార్ క్యాంపెయినర్‌గా కూడా బిజెపికి ఓట్లు అడిగిన అశోక్ తన్వర్ చివరకు మా పార్టీలోకి రావడం ఎంతో సంతోషంగా ఉందని కాంగ్రెస్ పార్టీ ఈసందర్భంగా ప్రకటించింది. అశోక్‌తన్వర్‌కు ఎంఫిల్, పిహెచ్‌డి డిగ్రీలున్నాయి. జవహర్‌లాల్‌నెహ్రూ వర్సిటీలో ఆయన చదువుకున్నారు. ఎన్‌ఎస్‌యుఐనుంచి ఆయన రాజకీయ జీవితంప్రారంభించారు. కాంగ్రెస్ యువజన విభాగం, ఐవైసి తదనంతరం పిసిసిలోకి వచ్చారు. గురువారం ఉదయమే తన్వర్ బిజెపి అభ్యర్థులకు మద్దతుగా ప్రచారంచేసారు. కేవలం గంటసమయంలోనే ఆయన కాంగ్రెస్ ర్యాలీలో కనిపించారు. రాహుల్‌తో కలిసి వేదికపై ఆయన ఘర్‌వాపసీ అవుతున్నట్లు తెలిపారు. హర్యానా అసెంబ్లీ ఎన్నికలకు ప్రచారం చివరిరోజున తన్వర్ బిజెపి నుంచి కాంగ్రెస్‌లోకి రావడం అందరినీ విస్మయానికి గురిచేసింది. బిజెపి మూడోసారి అధికారంలోకి రావాలనిచూస్తుంటే కాంగ్రెస్‌పార్టీ తిరిగి అధికారం చేపట్టేందుకు కసరత్తులు ముమ్మరంచేసింది.

## సింగపూర్ మాజీ మంత్రి ఈశ్వరన్‌కు 12నెలలు జైలు



**సింగపూర్, అక్టోబరు 3:** భారత సంతతికి చెందిన సింగపూర్ మాజీ మంత్రి ఎస్ ఈశ్వరన్‌కు గురువారం సింగపూర్ హైకోర్టు 12 నెలలపాటు జైలుశిక్ష విధించింది. ఆయన మంత్రిగాపనిచేసిన కాలంలో ఇద్దరు వ్యాపారవేత్తలనుంచి గడచిన ఏడేళ్లకాలంలో సుమారు 4,03,300 సింగపూర్ డాలర్ల విలువైన బహుమతులు అందుకున్నారని ఆయనపై అభియోగాలు నమోదయ్యాయి. 62 ఏళ్ల ఈశ్వరన్ తనపై నమోదుచేసిన అభియోగాలు కొట్టివేయాలని తాను నిర్దోషినని అభ్యర్థించారు. అంతేకాకుండా ఆయనపై గత సెప్టెబరు 24న విచారణ మొదటి రోజున కోర్టుప్రొసీడింగ్స్‌కు అంతరాయం కలిగించారన్న అభియోగం కూడా ఉంది. మొత్తం 56 మంది ప్రాసిక్యూషన్ సాక్షులను ఈకేసులో కోర్టు విచారణచేసింది. జస్టిస్ విన్సెంట్ హూంగ్ మాట్లాడుతూ ప్రాసిక్యూషన్, డిఫెన్స్ వాదనలు విన్న తర్వాత ఇరువురి వాదనలను పరిగణనలోనికి తీసుకుని శిక్షార్హమైన నేరం అయినందున మాజీ మంత్రి శిక్షార్హుడేనని నిర్ధారించింది. మాజీ మంత్రి తన హోదాను దుర్వినియోగంచేసి 3.13,200 డాలర్ల బహుమతులు తీసుకున్నారని ఏకీభవించారు. ఒకప్రజాప్రతినిధి తన హోదాకు తగినట్లు వ్యవహరించలేదని, దిగజారుడుప్రమాణాలు అనుసరించి దేశ సమైక్యతకు భంగం కలిగించారని అభిప్రాయపడింది. అంతేకాకుండా ఈశ్వరన్ తనపై నమోదయిన అభియోగాలు అబద్ధం అంటూ బహిరంగప్రకటనలు చేయడాన్నికూడా తప్పుపట్టారు. ప్రధానమంత్రికి రాసిన లేఖలో ఈశ్వరన్ తనపై అభియోగాలు తప్పు అని తాను అమాయకుడినని అవసరమైతే తాను వైదొలుగుతానని పేర్కొన్నారు. అయితే జడ్జిమాత్రం మాజీ మంత్రి కచ్చితంగా ఈ అభియోగాలకు శిక్షార్హుడేనని ప్రకటించింది. మంత్రి తరపున న్యాయవాది దావిందర్‌సింగ్ తన క్లయింట్‌కు ఎనిమిది వారాలకు మించిశిక్ష వేయవద్దని కోరారు.

అయితే ప్రభుత్వం తరపున వాదించిన డిప్యూటీ అటార్ని జనరల్ తాయ్‌వేయిష్యాంగ్ ఆరునుంచి ఏడునెలల జైలుశిక్ష వేయాలని డిమాండ్‌చేసారు. అక్టోబరు ఏడవ తేదీలోపు లొంగిపోవాలని కూడా ఆదేశించారు. అవినీతి కార్యకలాపాల పరిశోధక బ్యూరో (సిపిఐబి) మొదట ఈశ్వరన్ వ్యవహారాన్ని దర్యాప్తుచేసి ప్రభుత్వానికి నివేదిక ఇచ్చింది. పదినెలల తర్వాత ఈశ్వరన్‌పై అభియోగాలు కోర్టుకు దఖలుపడ్డాయి. అధికారంలో ఉన్నపీపుల్స్ యాక్షన్ పార్టీకి చెందిన రాజకీయ వృద్ధనాయకుడుగా ఈశ్వరన్ కొనసాగుతున్నారు. గత జనవరిలోనే ఆయన పార్టీకి రాజీనామా చేసారు. ప్రభుత్వ నిధులు 3,80,305.95 సింగపూర్ డాలర్ల నిధులు దుర్వినియోగం చేసారని అభియోగాలు నమోదయ్యాయి. బహుమతుల్లో ఖరీదైన వైన్, విస్కీ బాటిళ్లు, గోల్ఫ్‌క్లబ్లు, బ్రాంప్టన్ బైస్కిల్‌వంటివి ఆయన్నుంచి స్వాధీనం చేసుకున్నట్లు సిపిఐబి కోర్టుకు నివేదించింది.

## పేషెంట్లుగా వచ్చి వైద్యుణ్ణి హత్యచేసిన దుండగులు




**న్యూఢిల్లీ, అక్టోబరు 3:** ఆసుపత్రిలో చికిత్సకు చేరిన ఇద్దరు టీనేజర్లు రాత్రిపొద్దుపోయాక 55 ఏళ్ల ఆసుపత్రి వైద్యుడినే హత్యచేసి పరారయ్యారు. జైత్‌పూర్ కాలనీలో ఉన్న నిమా ఆసుపత్రికి ఇద్దరు టీనేజర్లు వచ్చారు. తన కాలికి అయిన గాయానికి కట్టు మార్చాలని కోరాడు. అంతకుముందు ఆటీనేజనరును ఆసుపత్రిలోనే చికిత్సచేసారు. డ్రెస్సింగ్ అయిన తర్వాత ఈ టీనేజర్లు తమకు ప్రిస్క్రిప్షన్ కావాలని ఆసుపత్రి వైద్యుడు డా.జావేద్ అక్తర్ కేబిన్ వద్దకు వెళ్లారు. జావేద్ ఉనాని వైద్యునిగా ఆప్రాంతంలో క్లినికల్ సేవలు అందిస్తున్నాడు. కొన్ని నిమిషాల తర్వాత సిబ్బంది గజాలా ప్రవీణ్, ఎండి కమిల్‌లకు తుపాకీ కాల్పులు వినిపించాయి. వెంటనే డాక్టర్ కేబిన్‌వద్దకు పరుగులు తీయగా డాక్టరు తలనుంచి రక్తస్రావం అవుతున్నట్లు చూసారు. వెంటనే పోలీసులకు ఫోన్‌చేసారు. నిందితులు ఇద్దరూ కూడా 16 లేదా 17 ఏళ్లవయసు వారని తేలింది. ఈ హత్య ఒక టార్గెట్ హత్యగా భావిస్తున్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ముందురోజురాత్రి నిందితులు వచ్చి రెక్కీ నిర్వహించారని తెలుసుకున్న పోలీసులు ముందు ఆసుపత్రిలో ఏర్పాటుచేసిన సిసిటివి ఫుటేజిలను పరిశీలిస్తున్నారు. ఢిల్లీఆసుత్రిలో వైద్యుని హత్య ఇపుడు ఆమ్ ఆద్మీపార్టీకి అస్త్రాన్ని అందించింది. ఢిల్లీలో శాంతిభద్రతల నిర్వహణలో కేంద్రం, లెఫ్టినెంట్ గవర్నర్ వికెసక్సేనాలు విఫలం అయ్యారని ఆరోపణలు గుప్పించారు. ఇటీవలి కాలంలో ఢిల్లీ నేరరాజధానిగా మారుతోంది. గ్యాంగ్‌స్టర్లు యధేచ్ఛగా కార్యకలాపాలు సాగిస్తున్నారు. దోపిడీ బెదిరింపులు కాల్పులు నిత్యకృత్యం అయ్యాయి. ఢిల్లీ మంత్రి సౌరభ్ భరద్వాజ్ మాట్లాడుతూ లెఫ్టినెంట్ గవర్నర్, కేంద్ర ప్రభుత్వం ఘోరంగా విఫలం అయ్యాయని విమర్శించారు. రెసిడెంట్ డాక్టర్ల సమాఖ్య ఇందుకు సంబంధించి తీవ్ర నిరసన వ్యక్తం చేసింది. డాక్టర్లనే ఎందుకు టార్గెట్‌చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేసింది. నిమా ఆసుపత్రిలోని డాక్టరును పాయింట్ బ్లాంక్ రేంజిలో కాల్చి హత్యచేసారని బియుఎంఎస్ వైద్యుడుగా డాక్టర్ అఖ్తర్ అందరికీ తెలుసునని అన్నారు.

## మూడా స్కాం.. సిద్ధరామయ్యపై మరో ఫిర్యాదు



**బెంగళూరు, అక్టోబరు 3:** ముడా కుంభకోణం వ్యవహారం కర్ణాటక సిఎం సిద్ధరామయ్యను ముప్పుతిప్పలు పెడుతున్నది. ఈ నేపథ్యంలోనే సిద్ధరామయ్య ముడా స్కామ్‌లో సాక్ష్యాలను తారుమారు చేశారనే ఫిర్యాదు నమోదైంది. ముడా కేసులో ఫిర్యాదుదారుల్లో ఒకరైన ప్రదీప్ కుమార్ ఈ మేరకు ఇడికి ఫిర్యాదు దాఖలు చేశారు. ఇక తాజా ఫిర్యాదులో సిఎం కుమారుడు యతీంద్ర పేరును సైతం జోడించడం గమనార్హం. ఇదిలా ఉండగా ముడా కుంభకోనం కేసులో విచారణ ఎదుర్కొంటున్న సిద్ధరామయ్య ఎప్పటికైనా సత్యమే గెలుస్తుందన్న నమ్మకం తనకు ఉందన్నారు. మైసూరులోని చాముండేశ్వరి ఆలయ ప్రాంగణంలో దసరా ఉత్సవాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఆయన ఈ మేరకు వ్యాఖ్యానించారు. ప్రజలు అమ్మవారి ఆశీస్సులు ఉన్నంత వరకు తనను ఎవరూ ఏమీ చేయలేరని తప్పు చేసి ఉంటే ఇంతకాలం రాజకీయాల్లో ఉండడం అసాధ్యమన్నారు. జెడిఎస్ ఎమ్మెల్యే ముడా సభ్యుడు జెటి దేవెగౌడకు నిజం ఏమిటో తెలుసు కాబట్టే వేరే పార్టీలో ఉన్నా నిజం మాట్లాడుతున్నారు. ఈ సందర్భంగా ఆయనకు ధన్యవాదాలు తెలిపారు. దేవెగౌడ సైతం సిద్ధరామయ్యకు మద్దతుగా మాట్లాడుతూ బిజెపిపై విరుచుకుపడ్డారు.

## నేడు అధికార నివాసం ఖాళీచేయనున్న కేజ్రీవాల్

**న్యూఢిల్లీ, అక్టోబరు 3:** ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్‌కేజ్రీవాల్ శుక్రవారం తన అధికారిక సిఎం నివాసాన్ని ఖాళీచేయనున్నట్లు ప్రకటించారు. కేజ్రీవాల్ ఆమ్ ఆద్మీపార్టీ ఎంపి అశోక్‌మిట్టల్ ఇంట్లో నివసించాలని నిర్ణయించారు. ఆయన నివాసం న్యూఢిల్లీ అసెంబ్లీ నియోజకవర్గంలో ఉంది. కేజ్రీవాల్‌కు వివిధ పనుల నిర్వహణ పరంగా ఈ నివాసం ఎంతో అనువుగా ఉంటుందని ఈ ఇంటినే ఎంపిక చేసుకున్నారు. న్యూఢిల్లీ నియోజక వర్గానికి సమీపంలో ఉండే ఇంటికోసం అన్వేషించిన కేజ్రీవాల్‌కు అశోక్ మిట్టల్‌నివాసం ఎంపికఅనువుగా కనిపించింది. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు మరికొద్ది నెలలు మాత్రమే మిగిలి ఉన్నందున కేజ్రీవాల్ తన సమయాన్ని వనరులను ఉపయోగించుకునేందుకు అనువుగా ఉండే ఇంటికోసం వెతికి చివరకు మిట్టల్ ఇంటికి చేరుతున్నారు.

## ఈశా ఫౌండేషన్‌పై దర్యాప్తు ఆపండి

### మద్రాస్ హైకోర్టు ఆదేశాలపై సుప్రీం స్టే



**చెన్నై, అక్టోబర్ 3:** మహిళలు సన్యాసం తీసుకునేలా ప్రేరేపిస్తున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటోన్న ఈశా ఫౌండేషన్ తాజాగా సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఫౌండేషన్‌పై నమోదైన క్రిమినల్ కేసుల వివరాలను సమర్పించాలని తమిళనాడు పోలీసుల్ని మద్రాస్ హైకోర్టు ఆదేశించిన నేపథ్యంలో అత్యున్నత న్యాయస్థానం మెట్లెక్కింది. దీనిపై తాజాగా కోర్టులో విచారణ జరిగింది. హైకోర్టు ఆదేశాలను అనుసరించి ఫౌండేషన్‌పై తదుపరి చర్యలు తీసుకోవద్దని సుప్రీం ధర్మాసనం పోలీసుల్ని ఆదేశించింది. అలాగే ఆ స్టేటస్ రిపోర్టు వివరాలను తమకు సమర్పించాలని వెల్లడించింది. ఇక ఈ వ్యవహారంపై ఇద్దరు యువతుల తండ్రి దాఖలు చేసిన హెబియస్ కార్పస్ పిటిషన్‌ను హైకోర్టు నుంచి సుప్రీం ధర్మాసనం ముందుకు బదిలీ చేసింది. కోయంబత్తూర్‌లో ఆధ్యాత్మిక గురువు జగ్గీ వాసుదేవ్ నిర్వహిస్తున్న ఈశా యోగా కేంద్రంలో ఉంటున్న తన ఇద్దరు కుమార్తెలను అప్పగించాలని కోయంబత్తూర్ వ్యవసాయ యూనివర్సిటీ విశ్రాంతి ప్రొఫెసర్ కామరాజ్ మద్రాస్ హైకోర్టులో హెబియస్ కార్పస్ పిటిషన్ దాఖలు చేశారు. అందులో తన ఇద్దరు కుమార్తెలు గీత, లత ఈశా యోగా కేంద్రంలో యోగా నేర్చుకునేందుకు వెళ్లి అక్కడే ఉండిపోయారన్నారు. ఈ విషయమై ఇదివరకే దాఖలు చేసిన హెబియస్ కార్పస్ పిటిషన్‌పై విచారణ జరిపిన మద్రాస్ హైకోర్టు పరిశీలించి నివేదిక దాఖలు చేయాలని కోయంబత్తూర్ న్యాయమూర్తి ఉత్తర్వులు ఇచ్చిందన్నారు. ఆ తర్వాత తమను ఇబ్బందికి గురిచేయకూడదని కుమార్తెలు సివిల్ కేసు వేశారని, దీంతో తాను, తన భార్యమానసికంగా ప్రభావితమైనట్లు పిటిషన్ తెలిపారు. తమ కుమార్తెలను గదిలో నిర్బంధించి చిత్రహింసలకు గురిచేస్తున్నట్లు తెలుస్తోందన్నారు. ఈశా యోగా కేంద్రానికి వ్యతిరేకంగా తాను ఏ ఆందోళన చేయకూడదని, అలా చేస్తే చనిపోయేవరకు నిరాహారదీక్ష చేపడతానని తన రెండో కుమార్తె తెలిపిందన్నారు. తమ కుమార్తెలు అక్కడినుంచి బయటికొస్తే వారిని ఇబ్బందిపెట్టమని, ప్రత్యేక స్థలంఇచ్చి వారి ఏకాంతాన్ని కాపాడతానని, కుమార్తెలను అప్పగించాలని కోరారు.

విచారణలో భాగంగా జగ్గీ వాసుదేవ్ తన కుమార్తెకు వివాహం చేసినఫొటో చూసిన న్యాయమూర్తులు ఇతరుల పిల్లలను సన్యాసినులుగా ఎందుకు మార్చాలని అనుకుంటున్నారని ప్రశ్నించారు. ఈ పరిణామాల వేళ ఫౌండేషన్ ప్రకటన విడుదలచేసింది. పెళ్లిచేసుకోమని కానీ, సన్యాసులుగా మారాలని కానీ తాము ఎవరినీ అడగమని స్పష్టం చేసింది. ఇవి ఆయా వ్యక్తుల వ్యక్తిగత విషయాలని పేర్కొంది. అలాగే హైకోర్టు ఆదేశాలను సవాల్ చేస్తూ సుప్రీంను ఆశ్రయించింది. ఫౌండేషన్ తరఫున వాదనలు వినిపించిన సీనియర్ న్యాయవాది ముకుల్‌రోహత్గీ సుమారు 150 మంది పోలీసులు ఆశ్రమంలోకి ప్రవేశించి, ప్రతి మూల శోధించారని తెలిపారు. హైకోర్టు ఆదేశాలపై స్టే విధించాలని కోరిన నేపథ్యంలో పోలీసు చర్యలను ఆపాలని సుప్రీం ఆదేశాలు ఇచ్చింది. తదుపరి విచారణను అక్టోబర్ 14కు వాయిదా వేసింది.

## మణిపూర్‌లో ఇద్దరు బందీల విడుదల

### తొలిసారి హత్తుకున్న మైతీ, కుకీలు

**ఇంఫాల్, అక్టోబరు 3:** జాతుల మధ్య ఘర్షణలతో రగులుతున్న మణిపూర్‌లో అరుదైన సంఘటన జరిగింది. పొరపాటున కుకీ ప్రాంతంలోకి ప్రవేశించిన మైతీ యువకులను ప్రాణాలతో విడిచిపెట్టారు. ఈ నేపథ్యంలో ఘర్షణలు మొదలైన తర్వాత తొలిసారి మైతీ, కుకీ సభ్యులు ఒకరినొకరు హత్తుకున్నారు. సెప్టెంబరు 27న మైతీ వర్గానికి చెందిన ఇద్దరు వ్యక్తులు మరో మైతీ వ్యక్తితో కలిసి జనరల్ డ్యూటీ కానిస్టేబుల్ రిక్రూట్‌మెంట్ పరీక్షకు హాజరయ్యేందుకు అస్సాం రైఫిల్స్ క్యాంప్‌నకు బయలు దేరారు. అయితే గూగుల్ వ్యాప్స్ ఆధారపడిన వారు పొరపాటున కాంగ్‌పోక్పిలోని కుకీ ఆధిపత్య గ్రామంలోకి ప్రవేశించారు.

ఈ నేపథ్యంలో కుకీ గ్రామ వలంటీర్లు వారిని నిర్బంధించారు. ఒక వ్యక్తిని తర్వాత విడుదల చేశారు. కాగా, ఇద్దరు మైతీ వ్యక్తుల నిర్బంధం గురించి సిఎం బీరెన్ సింగ్ దృష్టికి వచ్చింది. ఈ నేపథ్యంలో వారి విడుదల కోసం అన్ని ప్రయత్నాలు చేశారు. కాంగ్‌పోక్పి జిల్లాలోని కుకీ సివిల్ సొసైటీ గ్రూప్ కమిటీల గిరిజన ఐక్యత సంఘం మధ్యవర్తిత్వం వహించింది. ఇంఫాల్ జైలులో ఉన్నకుకీ జో ఖైదీలందరిని వారి ఆధిపత్య ప్రాంతమైన చురచంద్‌పూర్‌కు తరలించాలని, కాంగ్‌పోక్పి జిల్లాలోని ఫైలెంగ్ మోంగ్‌లో కొత్త పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయాలని ఇద్దరు మైతీలను నిర్బంధించిన కుకీ గ్రామ వలంటీర్లు డిమాండ్ చేశారు.

## ఐదుదేశాల్లోని బంగ్లా రాయబారుల రీకాల్

**ఢాకా,అక్టోబరు 3:** బంగ్లాదేశ్‌లోని తాత్కాలిక ప్రభుత్వం వివిధ దేశాల్లో ఉన్న తమ దేశ రాయబారులను వెంటనే రీకాల్‌చేసింది. వీరంతా వెంటనే వెనక్కురావాలని విదేశాంగ మంత్రిత్వ శాఖ గురువారం ఆదేశాలు జారీచేసింది. దక్షిణాసియా దేశంలో నెలకొన్న రాజకీయ అనిశ్చితిలో ఏర్పడిన తాత్కాలి ప్రభుత్వం ఇపుడు విదేశాంగశాఖప్రక్షాళనలో పడింది. బ్రస్సెల్స్, కాన్‌బెర్రా, లిస్బన్, న్యూఢిల్లీ, ఐక్య రాజ్యసమితిలో శాశ్వత రాయబారులను వెంటనే వెనక్కురావాలని ఆదేశించింది. వారంతా వారి బాధ్యతలను అప్పగించి వెంటనే వెనక్కురావాలని విదేశాంగశాఖలోని అధికారి ఒకరు తెలిపారు. బ్రిటన్‌లోని సైదా మునా తస్నీమ్‌ను వెనక్కి పిలిపించిన ఢాకా ప్రభుత్వం ఇపుడు మరికొందరు దౌత్యవేత్తలను వెనక్కిపిలిచింది. రిజర్వేషన్ల ఘర్షణలు కాస్తా రాజకీయ రంగు పులుముకుని షేక్ హసీనా ప్రభుత్వం వైదొలిగేందుకు దారితీసిన సంగతి తెలిసిందే.

## జైలులో ఖైదీలపై కుల వివక్ష తగదు : సుప్రీంకోర్టు

**న్యూఢిల్లీ, అక్టోబరు 3:** కారాగారాల్లో ఖైదీల మధ్య కులవివక్ష చూపడం సరికాదని సుప్రీం కోర్టు పేర్కొంది. తమ నిబంధనల ప్రకారం ఖైదీలతో ఆయా రాష్ట్రాలు ప్రవర్తిస్తున్న తీరుపై అత్యున్నత న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తంచేసింది. జైలులో కులప్రాతిపదికగా వివక్ష, పని విభజన ఉందంటూ ఆరోపిస్తూ దాఖలైన పిటిషన్‌పై విచారణ చేపట్టింది. కులం ఆధారంగా ఊడ్చడం, శుభ్రంచేయడం వంటి పనులను అప్పగిస్తున్నారని పిటిషనర్ పేర్కొన్నారు. వీటిలో ఊడ్చడం, మురుగు శుభ్రం చేయడం వంటి పనులను అట్టడుగువర్గాలకు అప్పగిస్తున్నారని.. వంట చేయడం వంటి ఇతర పనులను అగ్ర వర్ణాలకు కేటాయిస్తున్నట్లు ఆరోపించారు. దీనిపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం తాజాగా విచారణ చేపట్టింది.

కులం ఆధారంగా పనుల్లో వివక్ష చూపడం అనేది రాజ్యాంగంలోని ఆర్టికల్ 15ను అతిక్రమించడమేనని వ్యాఖ్యానించింది. ఇలాంటి నిబంధనలను అమలుచేస్తున్న ఆయా రాష్ట్రాలపై ఆగ్రహం వ్యక్తం చేసింది. అలాంటి పనులు విభజనకు దారితీస్తాయని.. కులం ఆధారంగా పనులు కేటాయించడం ఆమోదయోగ్యం కాదని హితవు పలికింది. ఇది సమానత్వానికి వ్యతిరేకమని తెలిపింది. ప్రమాదకర పరిస్థితుల్లో ఖైదీలను మురుగు ట్యాంకులు శుభ్రంచేయడానికి అనుమతించరాదని పేర్కొంది. దీనిపై వివరణ ఇవ్వాలని కేంద్రంతోపాటు యుపి, పశ్చిమ బెంగాల్ సహా 11 రాష్ట్రాలకు ఆదేశాలు జారీ చేసింది. ఈ వివక్షకు సంబంధించి కేసులను పరిష్కరించడంలో పోలీసులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించింది. ఖైదీలను న్యాయ ప్రకారం.. పనులను కేటాయించాలని సుప్రీం ఆదేశించింది. ఇలాంటి నిబంధనలను సవరించాలని ఆయా రాష్ట్రాలకు ఆదేశాలు జారీ చేసింది.


VIZIANAGARAM MUNICIPAL CORPORATION

e-Proc.Short (3days) /NIT No.756/09/E/TO/2024-25, Dt.01-10-2024

Battery Chargers repair various pump houses, Paintings, Concrete Blocks, MS Grills, Public Address Systems, Traffic Signal Repairs, Compound Wall, School toilet Repairs, 1 to 25 divisions fountain Maintainance, Mural Arts, CC Roads, Drains, Culvert, Zebra crossing, Sign boards, Speed breakers Motor repairs, O&M etc., Est.Rs.241.54 Lakhs.

| | | |
|---|---|---|
| Download start date & time | 04-10-2024 from 10.30 A.M. | 05-10-2024 from 3.30 P.M. |
| Download end date & time | 08-10-2024 upto 10.30 A.M. | 21-10-2024 upto 10.30 A.M. |
| Bid Submission Closing Date&Time | 08-10-2024 upto 11.00 A.M. | 21-10-2024 upto 11.00 A.M. |
| Bid opening date & time | 08-10-2024 after 11.30 A.M. | 21-10-2024 after 11.30 A.M. |

Contact Nos. 9849906481, 9849908296.
Further details can be seen at www.apeprocurement.gov.in
COMMISSIONER

# పుణ్యక్షేత్రంలో పారిశుధ్యానికి పెద్ద పీట

## మున్సిపల్ కమిషనర్ బియస్ గిరికుమార్

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 3 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో పారిశుద్యానికి మొదటి ప్రాధాన్య కల్పిస్తామని అభివృద్ధికి బాట వేస్తామని ఆర్థిక సంఘ నిధులతో ప్రత్యేక పథకాలు అమలు చేస్తామని మున్సిపల్ కమిషనర్ బియస్ గిరికుమార్ వివరించారు. గురువారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ పుణ్యక్షేత్రంలో నిత్యం అతిధులతో కళ కళ లాడుతుంటుందన్నారు. యువశాసనసభ్యులు బబొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి ఆదేశాలతో అభివృద్ధి పనులు చేపడతామని వివరించారు. కొత్తగా బాధ్యతలు స్వీకరించిన కమిషనర్ బియస్ గిరికుమార్ వారం రోజుల పాటు పట్టణంలోని అన్ని ప్రాంతాల్లో పర్యటించి సమీక్షించారు.

**భూగర్భ డ్రైనేజ్‌కు పరిశీలన:** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రం పురాతన పట్టణమని ఇక్కడ సుమారు 50 సంవత్సరాల క్రితం నిర్మించిన మురుగునీటి కాలువలు నేటి అవసరాలను తీర్చలేకున్నాయన్నారు. ఇక్కడ నేటి అవసరాలకు తగ్గట్లు కాలువల నిర్మాణాన్ని చేపట్టాల్సి ఉందన్నారు. ఇందుకు ఇక్కడ సుమారు 80లక్షలతో ప్రతిపాదనలు సిద్ధం చేసిఉన్నాయని వాటికి సంబంధించి నిధులు సేకరించాల్సి ఉందన్నారు. అయితే శాసనసభ్యులు భూగర్భ డ్రైనేజ్‌ను అమలు చేయాలనే లక్ష్యంతో ఉన్నారని దానికి సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తామన్నారు. అంతేకాక పట్టణంలోని మురుగునీరు అంతా చెంబేడు కాలువలోకి మళ్ళించబడుతుందని దానికి సంబంధించి ఓటేరు కాలువ, కొత్తపేట నుంచి వచ్చే కాలువల్లో సిల్టు నిండి ఉందన్నారు. అంతేకాక వర్షపు నీరు మళ్ళించేందుకు నిర్మించిన కన్నలి కాలువ అర్థాంతరంగా ఉందన్నారు. గతంలో ఈ కాలువల మరమ్మత్తులకు కొంత నిధులు వ్యయం చేసి ఉన్నారని వాటిని పూర్తి చేయాల్సి ఉందన్నారు. ఇటీవల శాసనసభ్యులు సుధీర్‌రెడ్డి ప్రభుత్వం నుంచి రూ.59 లక్షలు నిధులు సాధించి ఓటేరు కాలువలోని సిల్టు తొలగింపు పనులు చేపట్టినట్లు వివరించారు. ఎప్పటి కప్పుడు మురుగునీటి కాలువలు పరిశుభ్రం చేయటానికి పారిశుధ్య శాఖ ఇన్స్పెక్టర్ మోతీలాల్, బాలకృష్ణలతో సమన్వయంతో పని చేస్తున్నామన్నారు. రోజూ కాలువలు శుభ్రం చేయటానికి ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు వివరించారు. ఉన్న సిబ్బంది సేవలను సద్వినియోగం చేసుకుంటూ పారిశుద్యానికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు వివరించారు.

**మంచినీటి సరఫరాకు ప్రాధాన్యత:** శ్రీకాళహస్తి మున్సిపాలిటిలో మంచినీటి సరఫరాకు ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. ఇక్కడి పట్టణ ప్రజలకు అందిస్తున్న మంచినీరు జీవనది స్వర్ణముఖి, తెలుగుగంగ నుంచి వినియోగిస్తున్నామన్నారు. తెలుగుగంగ నీటిని ఎప్పటికప్పుడు క్లోరినేషన్ చేసుకుంటూ ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని సరఫరా చేస్తున్నామన్నారు.


కనకదుర్గమ్మ అమ్మవారి పూజలో పాల్గొన్న ఇఒ తదితరులు

# దక్షిణ కైలాసంలో అంగరంగ వైభవంగా దసరా మహోత్సవాలు, కనకదుర్గమ్మకు ప్రత్యేక పూజలు

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 3 ప్రభాతవార్త** దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి చెందిన శ్రీకాళహస్తిలో ఆలయంలోనూ, అనుబంధ ఆలయాల్లో దసరా ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. గురువారం శ్రీకాళహస్తీశ్వరాలయంలోనూ, అనుబంధ ఆలయాల్లో నవరాత్రి ఉత్సవాలు కన్నుల పండువగా ప్రారంభమయ్యాయి. వివిధ అలంకారాలతో భక్తుల్ని ఆకట్టుకుంటున్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలోని మూలవిరాట్టు జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారికి ఎదురుగా బొమ్మల కొలువు ఆకర్షణీయంగా మారింది. అనుబంధ ఆలయాలైన ముత్యాలమ్మ ఆలయం, ఏడుగంగమ్మల ఆలయాల్లో పూజలు వెలువెత్తుత న్నాయి. జగన్మాత ఆదిపరాశక్తి, ఏడు గంగమ్మల అమ్మవారు గురువారం చంద్రఘంటాదేవి అలంకారంతో దర్శనం ఏర్పాటు చేసారు. ఉదయం నుంచి అమ్మవారి ఆలయాల్లో మహిళా భక్తులు విశేష సంఖ్యలో హాజరౌతున్నారు. పూజలు నిర్వహించుకుంటున్నారు. అలంకారాల్లో ఒక ఆలయం మించి మరో ఆలయంలో అలంకారాలు నిర్వహిస్తున్నారు.

**శక్తి ఆలయాల్లో దసరా మహోత్సవాలు:** శ్రీకాళహస్తిలోని ఆలయానికి అనుబంధంగా నిర్వహిస్తున్న కనకాచలం పై వెలసిన కనకదుర్గమ్మ ఆలయంలో తొమ్మిదిరోజులు నిర్వహించే ఉత్సవాలకు దేవస్థానం భారీ ఎత్తున ఏర్పాటు చేసారు. గురువారం శ్రీకాళహస్తీశ్వరాలయం నుంచి అమ్మవారికి సారెను ఆలయ ఇఒ ఎస్ ఎస్ చంద్రశేఖర్ ఆజాద్ సారథ్యంలో సమర్పించారు. ఆలయ అర్చకులు, వేదపండితులు సారధ్యంలో అంకుర్పారణ కార్యక్రమాలను భక్తి శ్రద్దలతో నిర్వహించారు. ఆలయ పొరోహితులు అర్థగిరి హోమాలు ఏర్పాటు చేసారు. కలశ స్థాపన గావించి పూజలు జరిపారు. తరువాత అమ్మవారికి షోడషాభిషేకాలం నిర్వహించారు. భక్తులు భక్తి పారవశ్యంతో పులికిస్తూ దుర్గమ్మ అమ్మవారి నామసర్మణ గావించారు. ఇటీవల కాలంలో శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో అమ్మవారి మాలధారణగా ఎర్రటిదుస్తులు ధరించి భక్తి శ్రద్దలతో పూజలు జరుపుతున్నారు. ఆలయాలలో ఒక్కొక్క రోజు ఒక్కొక్క అవతారంలో పూజలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమాల్లో ఇఇ మురళీధర్‌రెడ్డి ఉభయదారులు కాసరం బాలాజి, వారితో పాటు పగడాల రాజు, దేవస్థానం ఎఇఒ లోకేష్‌రెడ్డి, దఫేదార్ దామోదరం, మునిరాజ, దుర్గా ప్రసాద్, ఆలయ ఉప ప్రధానార్చకులు గోవిందస్వామి అలయ అర్చకులు తులసీ శర్మ తదితరులు హాజరయ్యారు.

**వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు:** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలోని ఆలయానికి సమీపంలో వెలసిన శ్రీకన్యకాపరమేశ్వరి ఆలయంలో దసరా నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ నేపథ్యంలో గురువారం ఉదయం ఆలయం నుంచి ఆర్యవైశ్యసంఘానికి చెందిన ప్రముఖులు, మహిళలు, యువకులు వెంటరాగా ఉభయదారులు అమ్మవారి ఉత్సవమూర్తితో నాలుగుమాడావీధుల్లో భారీ ఎత్తున ఉత్సవం నిర్వహించారు. ఉత్సవంలో సంఘాధ్యక్షుడు జూలుగంటి మురళి సారధ్యంలో ఉత్సవం నిర్వహించారు. ఉభయదారులు పొట్టి భాస్కర్, పొట్టి హరీష్‌లు వెంటరాగా సంఘ ప్రముకులు బాలాజి , మోహన్, చీరాల రమేష్, రాజేష్, సత్య, జనార్ధన్, కార్తీక్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుప్రమాదంలో వ్యక్తి మృతి

**విఙమూరు (నెల్లూరు), అక్టోబర్3, ప్రభాతవార్త :** వింజమూరు పంచాయతీపరిధిలోని బొమ్మరాజుచెరువు గ్రామ మెయిన్‌రోడ్డులో జరిగిన ప్రమాదంలో ఒక వ్యక్తి మృతిచెందిన సంఘటన గురువారం చోటుచేసుకుంది. కడపజిల్లా పెండ్లిమర్రి గ్రామానికి చెందిన రామసుబ్బారెడ్డి , కడపకు చెందిన ఇల్లూరు శ్రీకాంత్‌రెడ్డి లు యుపిసి విండోస్ కంపెనీకి చెందిన వారు. వీరు కడప నుండి కావలి పట్టణంలోని షిర్డీ సాయి ఎల్క్‌ట్రికల్ షాపు కారులో వెళ్ళి తిరిగి స్వగ్రామమైన కడపకు ప్రయాణమయ్యారు. ఆసమయంలో బొమ్మరాజు చెరువు వద్ద కుక్క అడ్డు రావడంతో కుక్కను తప్పించబోయి కంకర గుట్ట ఎక్కి కారు తిరగబడడంతో ముందు సీట్లో ఉన్న రామసుబ్బారెడ్డి(35) కి కారు అద్దం పగిలి కారు డోర్ ఓపెన్ కావడంతో ఆయన దూరంగా పడిపోయాడు. దాంతో తల నుదిటిభాగం నుజ్జునుజ్జు అయ్యింది. దాంతో ఆయన అక్కడికక్కడే మృతిచెందాడు. శ్రీకాంత్‌రెడ్డి సీట్ బెల్ట్ వేసుకోవడంతో స్వల్పగాయాలైనాయి. విషయం తెలుసుకున్న వింజమూరు పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని కేసునమోదు చేశారు. మృతిచెందిన రామసుబ్బారెడ్డికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. గాయపడిన శ్రీకాంత్‌రెడ్డిని వైద్యచికిత్సకై ఆసుపత్రికి తరలించారు. ఎస్ఐ వీరప్రతాప్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

# ఆర్యవైశ్య ప్రముఖుడు మృతి

**శ్రీకాళహస్తి, అక్టోబర్ 3 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి ప్రజలకు సుపరిచయస్తుడైన ఆర్యవైశ్యప్రముఖులు పిజె చంద్రయ్యశెట్టి(74) గురువారం హఠాన్మరణం చెందారు. 1950లో జన్మించిన ఆయన వ్యాపార రీత్యా శ్రీకాళహస్తిలో స్థిర పడ్డారు. 30సంవత్సరాల ముందు శ్రీకాళహస్తిలో సివిల్ సప్లైయిస్‌లో రారాజుగా వెలుగొందిన ఆయన వ్యాపార రంగంలో రాణించారు. బొజ్జల గోపాలకృష్ణారెడ్డి హయాంలో తెలుగుదేశం పార్టీలో కీలకంగా వ్యవహరించారు. శ్రీకాళహస్తీశ్వరస్వామి ధర్మకర్తల మండలిలో 1999-2001లో సభ్యుడుగా ఉన్న ఆయన ఆలయానికి సంబంధించి ప్రచారంలో ఎస్‌పి బాలసుబ్రమణ్యం చే అదిగో దక్షిణ కైలాసం అనే పాటతో భక్తులకు సమగ్ర సమాచారం అందించటానికి పూనుకున్నారు. అలాగే రాహుకేతుదోష నివారణ పూజల్లో వాడుతున్న మెటల్ నాగపడగల బదులు వెండి నాగపడగలను ఉపయోగించేందుకు నిర్ణయం తీసుకోవటంలో పిజె చంద్రయ్య శెట్టి కీలకంగా వ్యవహరించారు. శ్రీకాళహస్తిలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయం చైర్మెన్‌గా అభివృద్ధికి బాటలు వేసారు. నిరుపేదలకు తక్కువ ధరలకు కళ్యాణమండపాన్ని లక్ష్మీకామాక్షి కళ్యాణ మండపాన్ని నిర్మించారు. అలాగే ఆధ్యాత్మిక చింతనకు మారుపేరైన పి జె చంద్రయ్యశెట్టి రాజీవ్‌నగర్ సమీపంలో 'వెంకయ్యస్వామి గుడిని' నిర్మించారు. ప్రస్తుతం భారత్‌గ్యాస్ డీలర్‌గా వేలాది మందికి పరిచయమయ్యారు.


పిజె చంద్రయ్యశెట్టి మృతదేహానికి నివాళులర్పిస్తున్న ఎంఎల్‌ఏ

**పలువురి సంతాపాలు:** శ్రీకాళహస్తికి సంబంధించిన పిజెచంద్రయ్యశెట్టి హఠాన్మరణానికి సంబందించిన సమాచారం తెలిసిన వెంటనే మాజీ శాసనసభ్యుడు ఎస్‌సివి నాయుడు కుటుంబాన్ని పరామర్శించారు. కాగా శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి హాజరై నివాళులర్పించారు. కుటుంబాన్ని పరామర్శించారు. శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి మాజీ చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, పట్టణ ప్రముఖులు హాజరయ్యారు.

# దత్తాత్రేయమందిరంలో దేవీనవరాత్రులు

**తిరుపతి,అక్టోబర్ 3ప్రభాతవార్తప్రతినిధి:** నెల్లూరుజిల్లా లింగసముద్రం మండలం మొగలిచెర్లగ్రామంలో అవధూత దత్తాత్రేయస్వామి మందిరంలో దేవీనవరాత్రులు వేడుకలు అత్యంత భక్తితో ప్రారంభమయ్యాయి. నవరాత్రుల సందర్భంగా మందిరంలో ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త పవని నాగేంద్రప్రసాద్ దంపతులు ప్రత్యేకంగా దుర్గామాతఅమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్టించారు. దత్తక్షేత్రంలో గురువారం నుండి దేవీనవరాత్రులు పూజలతో మరింత ఆధ్యాత్మికత అలముకుంది. 11రోజులపాటు భవానీదీక్షపారులతో, దత్త భక్తులతో దత్తాత్రేయ మందిరం ఎరుపువర్ణాన్ని అలముకుంది. భక్తులు కూడా దీక్షచేపట్టి మందిరంలో అత్యంత భక్తిశ్రద్ధలతో దీక్ష చేపడతారు. భక్తులకు అవసరమైన సౌకర్యాలు, అన్నప్రసాదాలు ఏర్పాట్లు పూర్తిగా ధర్మకర్త నాగేంద్రప్రసాద్ దంపతులు, ఆయన కుమారుడు కౌశిక్ ,ఆలయ అర్చకులు, సిబ్బంది దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూస్తామని తెలిపారు. దాతల సహకారం కూడా అందించేందుకు ముందుకువచ్చారని ప్రసాద్ తెలిపారు. అమ్మవారి నవరాత్రుల్లో దీక్షకు, ఇతర వివరాలకు 9908973699,9 652429852నంబర్లకు సంప్రదించాలని కోరారు.



## నేడు అసోంలో పర్యటించనున్న మంత్రి జనార్ధన్ రెడ్డి బృందం

**సచివాలయం,అక్టోబర్ 3,ప్రభాతవార్త :** రాష్ట్రంలో రహదారుల ఆస్తుల నిర్వహణ విధానం అమల్లో సంస్థాపరంగా వచ్చే సమస్యలు ఎదుర్కొనే తీరుపై పరిశీలించనున్న రాష్ట్రప్రభుత్వ ఉన్నతస్థాయి ప్రతినిధుల బృందం. నేటినుంచి రెండు రోజులపాటు అస్సాంలో పర్యటించనున్న మంత్రి బిసి జనార్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ఉన్నతస్థాయి ప్రతినిధుల బృందం. తొలిరోజు పర్యటనలో భాగంగా అస్సాంలో ఆల్ఫోస్కో గ్రాండ్‌లో బ్రహ్మపుత్ర క్రూయిజ్, రాజధాని గౌహతి-పంబబజార్‌లో బ్రహ్మపుత్ర రివర్ ఫ్రంట్ లను సందర్శించునున్న మంత్రి జనార్ధన్‌రెడ్డి బృందం. రెండోరోజు పర్యటనలో భాగంగా అష్టాదశ శక్తిపీఠాల్లో ఒకటైన కామాఖ్య అమ్మవారి దేవాలయాన్ని సందర్శించనున్న రాష్ట్ర ఉన్నతస్థాయి ప్రతినిధుల బృందం, బ్రహ్మపుత్ర నదిపై నిర్మాణంలో ఉన్న కీలక మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల్లో ఒకటైన గౌహతి-ఉత్తర గౌహతి వంతెనను సందర్శిం చనున్న బృందం. రహదారుల ఆస్తుల నిర్వహణ విధానంపై ప్రత్యక్ష డేటా సేకరణపై ప్రదర్శన కోసం అసోమ్ మాలా కారిడార్‌లోని పలాష్‌బరి మీర్జా చందుబీ రోడ్"ను రేపు సందర్శించనున్న మంత్రి నేతృత్వంలోని బృందం.

# చెరువులో మునిగి ఇద్దరు యువకులు మృతి

**బంగారుపాళ్యం, అక్టోబర్ 3 ప్రభాతవార్త:** చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం పంచాయతీ పరిధిలోని ఉటవంక గ్రామ సమీపంలోని కామాక్షమ్మ చెరువులో పడి ఇద్దరు యువకులు మృతి చెందారు. మరో యువకుడు ప్రాణాలతో బయటపడ్డాడు. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలిలా వున్నాయి. గురువారం సాయంత్రం చెరువులో ఈత కొట్టడానికి ముగ్గురు యువకులు చెరువుకు వెళ్ళారు. ముగ్గురు ఈత ఆడటానికి చెరువులోకి దిగగా లోతైన గుంత వుండటంతో ఇద్దరు యువకులు అందులోకి జారుకున్నారు. ఈ విషయంను గుర్తించిన మరో యువకుడు కేకలు వేస్తూ సమీప వ్యవసాయ పొలాల వద్ద వున్న రైతులకు తెలిపాడు. అప్పటికే వారిద్దరు మరణించారు. మండలంలోని తగ్గువారిపల్లి ఇందిరమ్మకాలనీకి చెందిన ఖాదర్‌భాష కుమారుడు ఎస్.తౌషిద్(16), అదే కాలనీకి చెందిన షరీఫ్ కుమారుడు ఇర్ఫాన్(16)లు చెరువులో మునిగి మృతి చెందారు. మరో యువకుడు తౌషిత్(16) ప్రాణాలతో బయటపడ్డాడు. ఈ ముగ్గురు యువకులు ఈత ఆడడానికి చెరువుకు వెళ్ళారు. చెరువులో దిగిన కొద్ది సేపటికే చెరువులోని పెద్ద గుంతలోకి ఇద్దరు జారుకుని మృత్యువాత పడ్డారు. ఈ విషయంను గుర్తించిన తౌషిత్ కేకలు వేస్తూ సమాచారంను సమీపంలోని రైతులకు తెలిపాడు. అప్పటికే వారిద్దరు మృతి చెందారు. కొందరు యువకులు చెరువులోకి దూకి తౌషిత్ మృతదేహంను ఒడ్డుకు చేర్చారు. ఇర్ఫాన్ మృతదేహం లోతైన గుంతలోకి వెళ్ళడంతో బయటికి తీయడానికి కష్టతరమైంది. ఈ విషయంను చిత్తూరు అగ్నిమాపక కేంద్రంకు పోలీసులు సమాచారం అందజేశారు. అనంతరం అగ్నిమాపక సిబ్బంది చెరువు వద్దకు చేరుకుని చెరువు గుంతలో వున్న ఇర్ఫాన్ మృతదేహంను బయటికి తీశారు. మృతి చెందిన ఇద్దరు యువకుల మృతదేహాలను శవపరీక్ష నిమిత్తం బంగారుపాళ్యం ప్రభుత్వ ఆసుపత్రికి ఎఎస్ఐ మల్లప్ప తరలించగా, ఇన్స్పెక్టర్ కత్తి శ్రీనివాసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.


ఇద్దరు యువకులను బలి తీసుకున్న కామాక్షమ్మ చెరువు

## డ్రగ్స్ వల్లే రాష్ట్రంలో రెట్టింపైన యువత ఆత్మహత్యలు : హోం మంత్రి వంగలపూడి అనిత

**విజయవాడ,అక్టోబరు 3,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో గత ప్రభుత్వ విధానాలు కారణంగానే యువత, నాసిరకం మద్యం, మాదక ద్రవ్యాలకు యువత బానిసగా మారారని ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత వ్యాఖ్యానించారు.. ఆ ప్రభుత్వం అనుసరించిన దుర్మార్గపు విధానలే ఇందుకు కారణమన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా గత ప్రభుత్వంలో ఆత్మహత్యలు రెట్టింపయ్యాయని హోంమంత్రి వెల్లడించారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ ఎన్ఆర్‌సిబీ-2020 లెక్కల ప్రకారం దేశంలో డ్రగ్స్, ఆల్కాహాలు తీసుకొని ఆత్మహత్య చేసుకునే వారి సంఖ్యలో ఏపీ ఐదో రాష్ట్రంగా నిలవడమే అందుకు నిదర్శనమన్నారు. సైబర్ ఇంటెలిజెన్స్ ద్వారా డ్రగ్ నెట్ వర్క్‌లను ప్రక్షాళన చేయడమే ధ్యేయంగా పోలీస్ వ్యవస్థ పని చేయనుందని హోం మంత్రి అనిత పేర్కొన్నారు. సోషల్ మీడియా వేదికల ద్వారా యువత డ్రగ్స్ బారిన పడకుండా అవగాహన కల్పించడమే కాకుండా ప్రత్యేక సదస్సులు నిర్వహించి మత్తు వల్ల జీవితం చిత్తవకుండా సమాజాన్ని చైతన్యవతం చేసే రూట్ మ్యాప్ పై కసరత్తు జరుగు తుందన్నారు. గంజాయి రవాణా ఎక్కువగా జరిగే రాష్ట్ర సరిహద్దులు, అంతరాష్ట్ర ప్రాంతాలను గుర్తించి ఆయా చోట్ల పటిష్ట నిఘా వ్యవస్థను ఏర్పాటు చేస్తామని ఆమె తెలిపారు. గంజాయి నివారణకు తీసుకుంటున్నట్లు తెలిపారు.


రిలే నిరాహార దీక్ష చేస్తున్న పేరం శివనాగేశ్వరరావు తదితరులు

## కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా కృష్ణా నదిపై చెక్‌డ్యాంలు కట్టించాలి

**విజయవాడ, అక్టోబర్ 3, ప్రభాత'వార్త' :** ఇటీవల సంభవించిన వరదల్లో బుడమేరు పొంగి ఇళ్ళల్లోకి రావడంతో ఇబ్బందులెదుర్కొన్న ప్రజలకు న్యాయం చేయాలని, తిరిగి బుడమేరు ముంపు రాకుండా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని, కృష్ణానది నుండి వృథాగా సముద్రంలో కలిసిన 14 లక్షల క్యూసెక్ల నీటిని ప్రజలకు ఉపయోగపడేలా రక్షించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణం చర్యలు తీసుకోవాలని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (అథవాలే) నేషనల్ సెక్రటరీ పేరం శివనాగేశ్వర రావు డిమాండ్ చేశారు. గురువారం విజయ వాడ ధర్నాచౌక్‌లో పార్టీ ఆధ్వర్యంలో జరిపిన రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ పలు చెక్‌డ్యాంలను నిర్మించి వరద నీటిని చెరువులు, కుంటలకు మళ్ళించడం ద్వారా భూగర్భ జలాలు పెంచుకునేలా తక్షణ చర్యలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టాలని, కోరారు. కార్యక్రమంలో పార్టీ నేతలు పాల్గొన్నారు.

# తెలుగు రాష్ట్రాల మీదుగా గోవాకు మరో బైవీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు

**గుంతకల్లు రైల్వే, అక్టోబర్ 3 ప్రభాతవార్త** తెలుగు రాష్ట్రాల నుంచి గోవా వెళ్లే ప్రయాణికుల/యాత్రికుల సౌకర్యార్థం రైల్వేశాఖ ప్రస్తుతం నడుపుతున్న వీక్లీ ఎక్స్‌ప్రెస్‌కు అదనంగా మరో బైవీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసును నడిపేందుకు రైల్వేశాఖ నిర్ణయించింది. సికింద్రాబాద్ నుంచి వాస్కోడి గామా(గోవా) వెళ్లే నెంబర్ 17039 బై వీక్లీ ఎక్స్‌ప్రెస్ ఈ నెల 06 నుంచి ప్రతి బుధ, శుక్రవారాల్లో సికింద్రాబాద్ నుంచి ఉదయం 10:05 గంటలకు బయల్దేరి కాచిగూడ 10:18/20, షాద్‌నగర్ 11:04/05, జడ్చర్ల 11:37/38, మహబూబ్ నగర్ 11:55/57, గద్వాల 12 : 49/50, కర్నూలు సిటీ మధ్యాహ్నం 01:50/52, డోన్ మధ్యాహ్నం 03:20/25, గుంతకల్లు సాయంత్రం 4:50/05:05, బళ్లారి 06:35/40, హోస్పేట్ 07:50/55, కొప్పళ్ 08:28/30, గదగ్ 09:32/34, హుబ్లీ రాత్రి 10:50/11:00 ధార్వాడ్ 11:23/25లోండా అర్ధరాత్రి 12:50/52, క్యాజల్ రాక్ 01:30/40, కూలేం 03:20/25, సన్వోర్డెమ్ 03:44/45, మడ్గావ్ 04:15/20, వాస్కోడిగామాకు గురు, శనివారాల్లో తెల్లవారుజామున 05:45 గంటలకు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో వాస్కోడిగామా (గోవా) నుంచి సికింద్రాబాద్ వెళ్లే నెంబర్ 17040 బై వీక్లీ ఎక్స్‌ప్రెస్ ఈ నెల 10వ తేది నుంచి ప్రతి గురు, శనివారాల్లో ఉదయం 9:00 గంటలకు వాస్కోడిగామా నుంచి బయల్దేరి, మడ్గావ్ 09:30/35, సన్వోర్డెమ్ 09:49/50, కూలేం 10:15/20, క్యాజల్‌రాక్ 11:30/35, లోండా 12:10/12, ధార్వాడ్ 01:38/40, హుబ్లీ మధ్యాహ్నం 02:20/30, గదగ్ 03:30/32, కొప్పళ్ 04:18/20, హోస్పేట్ 05 :00/05,

బళ్లారి సాయంత్రం 07:10/15, గుంతకల్లు రాత్రి 08:40/55, డోన్ 10:50/55, కర్నూలు సిటీ 11:48/50, గద్వాల అర్ధరాత్రి 12:49/50, మహబూబ్ నగర్ తెల్లవారు జామున 03:38/40, జడ్చర్ల 04:04/05, షాద్‌నగర్ 04:19/20, కాచిగూడ 05:18/20 సికింద్రాబాద్‌కు శుక్ర ఆదివారాల్లో ఉదయం 06:20 గంటలకు చేరుకుంటుంది.

# బాలా త్రిపుర సుందరీ దేవిగా దుర్గమ్మ

ఇంద్రకీలాద్రి, అక్టోబర్ 3, ప్రభాత'వార్త' : సామాన్యభక్తులకు సంతృప్తికరంగా దుర్గమ్మవారి దర్శనం కల్పించడమే ప్రధానంగా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి దసరా ఉత్సవాలను విజయవంతం చేయాలని రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి అన్నారు. దసరా ఉత్సవాలను ఆయన గురువారం నాడు మంత్రి కొలుసు పార్ధసారధితో కలిసి ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ దేవాలయ ప్రాంగణమంతా పరిశీలించిన ఆయన ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేశారు. దుర్గమ్మవారిని దర్శించుకునే క్రమంలో క్యూలైన్లలో కానీ ఆలయంలోని ఏ ఇతర చోట్ల నయినా తొక్కిసలాటలు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలిచ్చామన్నారు. రోజుకు లక్షన్నర మంది భక్తులు వస్తారనే అంచనాతో ఏర్పాట్లు సిద్దం చేశామని, అధికారులు చేసిన ఏర్పాట్లన్నీ సంతృప్తికరంగా వున్నాయన్నారు.

**- దుర్గమ్మవారికి వజ్రాల కిరీటం:** దుర్గమ్మవారికి భక్తులు బహుకరించిన వజ్రాల కిరీటాన్ని దుర్గమ్మవారికి గురువారం అలంకరించారు.

- నామసంకీర్తన ఆడియోక్యాసెట్ ఆవిష్కరణ:

భవానీ నామ సంకీర్తన ఆడియో క్యాసెట్లను రామనారాయణరెడ్డి, కొలుసు పార్ధసారధిలు ఆవిష్కరించారు.

- శ్రీబాలా త్రిపుర సుందరీ దేవిగా భక్తులకు అనుగ్రహం: ఇంద్రకీలాద్రిపై వెలసిన బెజవాడ దుర్గమ్మ దసరా ఉత్సవాల్లో మొదటిరోజు శ్రీ బాలా త్రిపుర సుందరీ దేవిగా అభయ ప్రదానం చేశారు. బాల రూపంలో వున్న శ్రీ అమ్మవారు భక్తుల ఆరాధనలు అందుకుని అనుగ్రహించారు. జై దుర్గా, జై దుర్గా నామస్మరణతో దుర్గమ్మను భక్తజనం దర్శించుకుని తరించారు. మొదటిరోజు అయినప్పటికి భక్తులు పెద్దఎత్తున తరలిరావడంతో క్యూలైన్లన్నీ క్రిక్కిరిసిపోయాయి.

- ఉదయం 9 గంటలకు దర్శనం ప్రారంభం : దుర్గమ్మ ఆలయంలో దసరా ఉత్సవాలలో దుర్గమ్మవారిని దర్శించుకోటానికి వచ్చే భక్తులకు ఉదయం 9 గంటలకు దర్శనం ప్రారంభించారు. ముందుగా ఉదయం 3 గంటలకు దుర్గమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం భక్తులకు దర్శనం ఏర్పాట్లు చేశారు. రాత్రి 11 గంటలవరకు దర్శనాలు కొనసాగాయి. దుర్గమ్మను దర్శించుకున్న భక్తులకు పులిహోర, కట్టుపొంగలి, ప్రసాదాలను ఉదయం 10 గంటల వరకు ఉచితంగా పంపిణీ చేశారు. ఉదయం 10 నుండి సాయంత్రం 4 వరకు మహామండపం వద్ద ఖాళీ స్థలంలో ఏర్పాటు చేసిన అన్నప్రసాద పంపిణీ వద్ద భక్తులు పెద్దఎత్తున పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఇఒ కెవిస్ రామారావు అన్నప్రసాద వితరణను పరిశీలించి భక్తులకు పంపిణీ చేయడం విశేషం.




**- వైభవంగా నగరోత్సవం:** దసరా ఉత్సవాల సందర్భంగా శ్రీ గంగా భవానీ సమేత శ్రీ మల్లేశ్వర స్వామివార్ల నగరోత్సవాన్ని గురువారం వైభవంగా నిర్వహించారు. వేలాది భక్తుల జయజయ నాదాల నడుమ, వేదమంత్రాలు, మంగళవాయిద్యాల నడుమ శ్రీ స్వామి అమ్మవార్లు పల్లకీపై నగరోత్సవం చేస్తూ భక్తులను అనుగ్రహించారు. ముందుగా డక్క, ఢమరుక, కాకల, మురజ, దుంధుబి, పతహ ధ్వనులతో, భూత, ప్రేత, పిశాచ, టక్కు, టమార, గోకర్ణ, గజకర్ణ వేషధారణలతో వివిధ దేవతా స్వరూపదారులు శ్రీ స్వామి అమ్మవార్లను సేవిస్తూ సాగుతుండగా కోలాహలంగా నగరోత్సవాన్ని నిర్వహించారు. అనంతరం శ్రీ స్వామి అమ్మవార్లను తిరిగి ఆలయంలోకి తీసుకెళ్లిన అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు.



**- నేడు శ్రీ గాయత్రిదేవిగా దుర్గమ్మ:** దుర్గమ్మవారు దసరా ఉత్సవాల్లో రెండవరోజు శుక్రవారం శ్రీ గాయత్రి మాతగా దర్శనమివ్వనున్నారు.

సకల వేదస్వరూపం, సకల దేవతల ప్రతిరూపం అయిన గాయత్రిమాతగా దర్శనమిచ్చే దుర్గమ్మవారిని దర్శించుకుంటే సకల శుభప్రదమని వేదోక్తి. శుక్రవారం నాడు కావడంతో భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చే అవకాశమున్నట్లు అధికారులు అంచనాలు వేసి ఆమేరకు ఏర్పాట్లను చేస్తున్నారు. కలెక్టర్ జి సృజన, విజయవాడ సిపి రాజశేఖర్‌బాబు, దేవదాయ శాఖ కమీషనర్ ఎస్ సత్యనారాయణలు ఉత్సవ ఏర్పాట్లను పరిశీలిస్తూ ఎప్పటికప్పుడు చర్యలు తీసుకునే ఏర్పాట్లు చేస్తున్నారు.

## లక్ష గోవులతో పాల డెయిరీ ఏర్పాటు చేయాలి

### టిటిడిని కోరిన యాదవ హక్కుల పోరాట సమితి

**తిరుపతి హెల్త్, అక్టోబర్ 3, ప్రభాతవార్త** లడ్డు నెయ్యి కల్తీ వివాదంకు స్వస్తి పలికి ఇది తిరిగి పునరావృతం కాకుండా గోదానం ద్వారా భక్తులచే లక్ష గోవులను సేకరించి పాల డైయిరీని టిటిడి స్వయంగా నిర్వహించాలని యాదవ కుల పోరాట సమితి జాతీయ కార్యదర్శి పూల వెంకటాద్రి యాదవ్ కోరారు. తిరుపతి ప్రెస్ క్లబ్‌లో గురువారం మీడియా ముందు యాదవ నాయకులు శీను యాదవ్, చెంగల్ రాయల్ చంద్ర యాదవ్, ధన, మాసుమయ్య తదితరులతో కలిసి వెంకటాద్రి మాట్లాడుతూ ఇటుకలను విరాళంగా సేకరించి అయోధ్య రామాలయాన్ని ఎలా నిర్మించారో అదే విధంగా గోమాతలను భక్తుల ద్వారా సేకరించి తద్వారా టిటిడి ఆధ్వర్యంలో పాల డెయిరీని స్థాపించాలన్నారు. బీసీవై పార్టీ స్థాపకులు యాదవ నేత బోడె రామచంద్ర యాదవ్ టిటిడికి లక్ష గోవులు ఇస్తానని ప్రకటించడం హర్షనీయమన్నారు. ఈ అవకాశాన్ని టిటిడి వినియోగించుకోవాలని కోరారు.

## వరద బాధితుల సహాయార్థం సిఎం సహాయ నిధికి భారీగా విరాళాలు

**విజయవాడ,అక్టోబరు3,ప్రభాతవార్తప్రతినిధి:** వరద బాధితుల సహాయం కోసం సీఎం చంద్రబాబు సహాయ నిధికి భారీగా విరాళాలు అందు తున్నాయి, గురువారం సీఎం జగన్‌ను కరమ్‌చంద్‌థాపర్ అండ్ బ్రదర్స్(కోల్‌సెల్స్) లిమిటెడ్ ప్రతినిధులు కలసుకుని రూ.కోటి చెక్కును విరాళంగా అందజేసారు. ఎంబీజీ గ్రూప్ బిజయ్ మందని, గ్లోబల్‌కోల్ అండ్ మైనింగ్ ప్రైవేటు లిమిటెడ్ ప్రీతిష్ సర్దాలు రూ.1కోటిని విరాళం చెక్కు రూపంలో అందించారు. చింతలపూడి ఎంఎల్‌ఏ సొంగ రోషన్‌కుమార్ నియోజకవర్గ ప్రజలు, కార్యకర్తలు పక్షాన రూ. 51.56లక్షల విరాళంగా అంద జేసారు. చెన్నయి ఫెర్టిలిటీ అండ్ రిసెర్చి ఇన్‌స్టిట్యూట్ ప్రతినిధి డాక్టర్ వీఎం థామస్ అందజేసారు. సింఫనైజ్ ఎంటర్‌ప్రైజ్ సోల్యూషన్స్ ప్రైవేటు లిమిటెడ్ ప్రతినిధి రూ.10లక్షల చెక్కును అందచేశారు.

# పసలపూడిలో అక్రమ బియ్యం పట్టివేత



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, అక్టోబర్ 3, ప్రభాతవార్త:** రాయవరం మండలం పసలపూడిలో గురువారం పేదల బియ్యాన్ని అక్రమంగా నిల్వ ఉంచడంతో వాటిని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. రాజమండ్రి రీజనల్ విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. పిడిఎస్ (రేషన్ బియ్యం) అక్రమ నిల్వలకు సంబంధించిన సమాచారం మేరకు విజిలెన్స్ అధికారులు, రెవెన్యూ సివిల్ సప్లయ్స్ అధికారులతో రాయవరం మండలంలోని పసలపూడిలో జి.వెంకన్న షెడ్‌ను తనిఖీ చేశారు. షెడ్‌లో టాటా ఏస్ వాహనంలో 65 బ్యాగులలో సుమారు 3,185 కిలోల పిడిఎస్ బియ్యంను గుర్తించారు. పిడిఎస్ బియ్యంను రామచంద్రపురంకు చెందిన నల్లమిల్లి శ్రీనివాసరెడ్డి గుమస్తా ర్యావడ వీరబాబు సహాయంతో వివిధ ప్రాంతాల్లోని మోటార్ సైక్లిస్ట్‌ల నుంచి రూ.20లకు బియ్యం కొనుగోలు చేసి రూ.23లకు జి.మామిడాడ పరిసర ప్రాంతంలోని చేపల చెరువులకు అమ్ముతున్నారని అధికారులు చెప్పారు. పిడిఎస్ బియ్యంను అక్రమంగా నిల్వ చేసిన కారణంతో సుమారు రూ.5,46,419లు విలువ గల 3,185 కిలోల పిడిఎస్(రేషన్ బియ్యం)ను, తూకం యంత్రాన్ని వాహనాన్ని సివిల్ సప్లయ్స్ అధికారులు సీజ్ చేశారు. 6-ఏ క్రింద కేసు నమోదు చేశారు. పిడిఎస్ (రేషన్ బియ్యం) అక్రమ నిల్వ చేసిన వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదుకు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. విజిలెన్స్ అధికారులు నాగ వెంకటరాజు, విజయ్ కుమార్, కిషోర్, లోవరాజు, సిఎస్‌డిటి అలిషా పాల్గొన్నారు.

# నూతన అబ్కారీ పాలసీ 12నుంచి ప్రారంభం

## -ప్రోషిబిషన్ అండ్ ఎక్సైజ్ కమీషనర్ నిషాంత్ కుమార్

**విజయవాడఅక్టోబర్ 3 ప్రభాతవార్త ప్రతినిధి:** నూతన ఎక్సైజ్ పాలసీ అమలును ఈ నెల 12నుంచి అమలు చేస్తామని ఆ శాఖ సంచాలకులు నిషాంత్ కుమార్ తెలిపారు. ఈ పాలసీ 2026 సెప్టెంబరు30 వరకు అమలులో ఉంటుందన్నారు. పాఠశాలలు, దేవాలయాలకు 100మీటర్లు అవతలే మద్యం దుకాణాలుండాలన్నారు. నూనత పాలసీకి అనుగుణంగా రాష్ట్ర వ్యాప్తంగా అబ్కారీ శాఖ సంసిద్ధంగా ఉండాలని ఆదేశించారు. నూతన పాలసీలో పర్మిట్ రూమెలు, బెల్టు షాపులకు అనుమతి లేదని స్పష్టం చేసారు. అబ్కారీ శాఖ గురువారం విడుదల చేసిన ప్రకటనలో నిషాంత్‌కుమార్ అధికారులకు పలు సూచనలు చేసారు. ఎఅవసరమైన మౌలిక సదుపాయాలు, యంత్రాంగాన్ని సిద్ధం చేసుకోవాలని సూచించారు, ప్రస్తుతమున్న దేశీయ తయారీ విదేశీ మద్యం డిపోలు, రిటైల్ అవుట్‌లెట్ ల పనితీరును ఈ సందర్భంగా మదింపు చేశారు. అదికారులు డిపోలు, ప్రభుత్వ రిటైల్ అవుట్‌లెట్‌లో నిల్వలలను ఎప్పటికప్పుడు అంచనా వేయాలని నిషాంత్ కుమార్ సూచించారు. ప్రభాత్వానికి నష్టం వచ్చే విధంగా షాపులను నిర్దేశించిన సమయానికంటే ముందుగా మూసివేయటాన్ని అంగీకరించబోమని, తప్పని సరిగా సమయ పాలన పాటించాలని స్పష్టం చేశారు. ప్రతి షాపులోనూ తగినంత మేర నిల్వలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ప్రొహిబిషన్, ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్‌లు తమ పరిధిలోని స్టేషన్‌లను సందర్శించాలని ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న కేసులు ప్రస్తుతం విచారణలో ఉన్న కేసులను పరిశీలించి కార్యాలయానికి నివేదించాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సబార్డినేట్ కార్యాలయాల్లో త్రైమాసికఅర్థ వార్షిక తనిఖీలు నిర్వహించాలన్నారు. దిగువ స్థాయి సిబ్బందికి సంబంధించి అవసరమైన బదిలీలలను నిర్వహించాలని నియామక అధికారులకు నిషాంత్ కుమార్ ఆదేశాలు జారీచేశారు. పాలసీ మార్పులు నేపథ్యంలో ప్రస్తుతం ఉన్న ప్రభుత్వ రిటైల్ అవుట్‌లెట్‌లు ప్రైవేటు నిర్వహణకు మారుతున్న పరిస్థితులలో రిటైల్ అవుట్‌లెట్‌ల వద్ద ఆస్తుల భద్రతపై ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. ఎలక్ట్రానిక్ గాడ్జెట్‌లు, పిఓఎస్ మెషీన్‌లు, నగదు భద్రతా బీరువాలు, రిఫ్రిజిరేటర్లు ఇతర పరికరాలకు సంబంధించి జాబితాలు సిద్ధం చేయాలని ఆయా ప్రాంతాల స్టేషన్ హౌస్ ఆఫీసర్లు ఈ విషయంలో బాధ్యత తీసుకోవాలని సూచించారు. ఈ సమస్యలను అధికమించటానికి అక్కడి ప్రతి అంశాన్ని నిశితంగా పరిశీలించాలని సమస్యాత్మకంగా గుర్తించబడిన ప్రాంతాలలో అవసరమైన ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. నూతన మద్యం పాలసీకి అనుగుణంగా ఇప్పటికే మద్యం దుకాణాల ఏర్పాటుకు దరఖాస్తులు స్వీకరిస్తున్నామన్నారు.

# ఇనుప కంచెల 'బందీ'లో తిరుమల !

## - అడుగడుగునా బారీకేడ్ల గేట్లతో కష్టాలు
## - బ్రహ్మోత్సవాలు ఆరంభానికి ముందే తప్పని ఇబ్బందులు



**పి.పద్మనాభమ్/తిరుమల:** కలియుగవైకుంఠం తిరుమలకొండను అధికారుల అత్యుత్సాహంతో ఇనుపకంచెల "బందీ"గా మార్చేశారు. ఏడుకొండల స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల వాహనసేవలు ఆరంభానికి ముందే కొండపై స్వామివారి ఆలయం ముందుభాగం పూర్తిగా బారేఇనుపకేడ్లను అమర్చి గేట్లకు తాళాలు వేసేశారు. వాహనసేవలు మొదలయ్యే వరకు ఇక్కడ భక్తులు అడుగుపెట్టడానికి వీలులేకుండా చేశారు. అఖిలాండం వద్ద నుండి ఆలయం వైపు వెళ్ళేందుకు, ఆలయం ముందునుండి అఖిలాండం వైపు, బేడి ఆంజనేయస్వామి గుడివరకు చేరుకునేందుకు ఏ మాత్రం వీలులేకుండా పూర్తిగా ఎక్కడికక్కడ పటిష్టంగా కంచెలాగా వేశారు. ఈ ప్రాంతమంతా అడుగుకో పోలీసును పెట్టి భక్తులేగాకుండా టిటిడి ఉద్యోగులు, సిబ్బంది చివరకు ఆలయ అర్చకులు, మీడియాప్రతినిధులు కూడా ముందుకు కదలలేని పరిస్థితి చేశారు. ఇదంతా స్వామివారిపై భక్తితోనా? లేక నేడు తిరుమలకు పట్టువస్త్రాలు తీసుకువస్తున్న ముఖ్యమంత్రి మెహర్బానీ కోసమా!? అనే అనుమానాలు భక్తులు బహిరంగంగా వ్యాఖ్యానిస్తున్నారు. ముఖ్యమంత్రి పర్యటన పూర్తిగా అత్యంత పోలీసు భద్రతనడుమ సాగేలా టిటిడి అధికారులు, జిల్లా యంత్రాంగం చూస్తోందనే అపవాదు తెచ్చుకునేలా వ్యవహారం తయారైంది. గతంలో పలు బ్రహ్మోత్సవాలకు ముఖ్యమంత్రి పట్టువస్త్రాలు సమర్పించే సమయంలో ఇలా వ్యవహరించలేదు. ముఖ్యమంత్రి రాకకు ముందే ఈ ఏడాది పూర్తిగా ఆలయం ముందుభాగం ఇనుపకంచెలతో బందీగా మార్చేయడం భక్తుల్లోనేగాక తిరుమలవాసుల్లోనూ చర్చనీయాంశంగా మారింది.

**-సిఎం మెప్పు కోసమేనా!:** బ్రహ్మోత్సవాల్లో పట్టువస్త్రాల సమర్పణకు శుక్రవారం సాయంత్రం ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు తిరుమలకు 6.30గంటలకు రానున్నారు. ఆయన పద్మావతి అతిధిగృహం నుండి రాత్రి 7.20గంటల ప్రాంతంలో ఆలయానికి ఎదురుగా ఉన్న బేడి ఆంజనేయస్వామిగుడివద్దకు వస్తారు. అక్కడ నుండి తలపాగాను అర్చకులు చుట్టిన తరువాత పవిత్రమైన పట్టువస్త్రాలను తలపై పెట్టుకుని ముందుకు నడిచి వెళ్ళి మహద్వారం మీదుగా ఆలయంలోనికి వెళతారు. ఇదీ ప్రతి ఏడాది జరిగే సంప్రదాయం. ఆ సమయంలో ముఖ్యమంత్రితోబాటు విధుల్లో ఉండే పోలీసు అధికారులు, టిటిడి ఉన్నతాధికారులు పరిమితంగా, మీడియాప్రతినిధులు వెనుక ఉంటారు. అయితే ఈ ఏడాది బ్రహ్మోత్సవాలకు అందుకు భిన్నంగా పరిస్థితి మార్చేశారనేది అర్థమవుతోంది. ముఖ్యమంత్రి పర్యటనకు ముందే గురువారం మధ్యాహ్నం నుండి పోలీసులు ఇటుగా భక్తులను ఎవరినీ అనుమతించడంలేదు. పైగా ఆలయం ముందు నుండి బయటకు ఎటు వెళ్ళాలనే దిక్కుతోచని పరిస్థితిలో భక్తులు ఉండటం విచిత్రంగా మారింది. గురువారం మధ్యాహ్నం ఒంటిగంట ప్రాంతంలో ఆలయం ముందుభాగంలో గ్యాలరీలతో బాటు పూర్తిగా క్యూలైన్లను ఇనుపకంచెల గేట్లతో మూసేసి తాళాలు వేశారు. అఖిలాండం వద్దకు వెళ్ళేందుకు వీలులేకుండా అన్ని దారులు మూసేసి చివరకు భక్తులను కంచెలోపలే బందీ చేశారు. ఇటు బేడి ఆంజనేయస్వామి గుడి వద్దనుండి మినీషాపింగ్ కాంప్లెక్స్ వైపు దిగువకు వెళ్ళే గేట్లను మూసేసి పోలీసులు తాళాలేసేశారు. దీంతో మధ్యాహ్నం దాదాపుగా అర్థగంటకుపైగా భక్తులు ఎటు వెళ్ళాలో తెలియని పరిస్థితి నెలకొంది.

**-సిఎం రాకముందే అత్యుత్సాహమెందుకో!?:** సహజంగా ఏడుకొండల వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలకు అశేషసంఖ్యలో భక్తులు తరలిరావడం ప్రాధాన్యత ఉంటుంది. ఈ ఏడాది పెరటాసి మాసం, దసరా సెలవులు కూడా కలసి రావడంతో వార్షిక సాలకట్ల బ్రహ్మోత్సవాలకు భక్తులు భారీగా తరలివస్తారనే సమాచారం ఉంది. దీంతో ప్రతిరోజూ జరిగే వాహనసేవల వీక్షణతోబాటు శ్రీవారి మూలవిరాట్టు దర్శనం చేసుకునేందుకు సామాన్యభక్తులు ఆసక్తిచూపుతారు. వాహనసేవలు ఆరంభానికి ముందే ఆలయానికి ఎదురుగా టిటిడి అధికారులు పూర్తిగా ఇనుపకంచెలను ఏర్పాటుచేసి బందీఖానాలా మార్చేయడంతో భక్తులు తంటాలు పడకతప్పదనేది తెలుస్తోంది. సాధారణంగా గరుడసేవకు ఒక్కరోజు మాత్రమే ఇంతలా అత్యంత పటిష్టంగా ఈ అదనపు ఏర్పాట్లుచేస్తారు. అయితే వాహనసేవలు ప్రారంభానికి ముందే ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటనకు ఒకరోజు ముందుగానే టిటిడి అధికారులు, పోలీసు అధికారులు అత్యుత్సాహం చూపడం ఎంతవరకు సమంజసమనేది వారికే తెలియాలి. మరీ టిటిడిలో నూతనంగా ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒగా చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరితోబాటు తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు, సివిఎస్ఒ శ్రీధర్ కూడా బ్రహ్మోత్సవాలు తొలిసారే వారి పర్యవేక్షణలో జరుగుతున్నాయి. టిటిడి జెఇఒ వీరబ్రహ్మం, తిరుమల అదనపు ఎస్పీ రామకృష్ణ, డిఎస్పీ కె.విజయశేఖర్ .టిటిడి సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవికి మాత్రమే తిరుమలలో శ్రీవారి బ్రహ్మోత్సవాల నిర్వహణలో అనుభవం, అవగాహన ఉన్న అధికారులు. మరీ వీరి పర్యవేక్షణలో బ్రహ్మోత్సవాలు భక్తులకు సంతృప్తినిచ్చేలా వ్యవహరిస్తారా? లేక భద్రత పేరుతో ఇబ్బందులు పెడతారా! చూడాల్సిందే.

# మంగళగిరిలో మంత్రి నారా చొరవతో ఊపందుకున్న గడ్డితొలగింపు పనులు



**తాడేపల్లి,అక్టోబర్ 3,ప్రభాతవార్త :** మంగళగిరి పరిసరాల పరిశుభ్రతకు విద్య, ఐటి, శాఖల మంత్రి నారా లోకేష్ ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఇందులోభాగంగా మంత్రి లోకేష్ సొంత నిధులతో నియమించిన కార్మికులు గత 5రోజులుగా తాడేపల్లి మండలం ఉండవల్లి కరకట్టపై రోడ్డుకు ఇరువైపులా ఏపుగా పెరిగిన గడ్డి, పిచ్చిమొక్కలను తొలగిస్తునా న్నరు. అలాగే గురువారం నాడు సీఎం నివాసం వద్ద పరిసర ప్రాంతాల్లో పెరిగిన గడ్డిని తొలగించారు. టిడిపి నాయకులు దగ్గరుండి పనులను పర్యవేక్షిస్తు న్నారు. గడ్డి, పిచ్చిమొక్కలు తొలగింపుకు మంత్రి లోకేష్ సొంతంగా 5గడ్డి తొలగింపు మిషన్లు కొనుగోలుతోపాటు 5గురు కార్మికులను

# జాతిపిత మహాత్మా గాంధీ లీడర్‌షిప్ మేడం మెడల్‌ను లండన్‌లో అందుకున్న కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు




అవార్డును అందుకుంటున్న ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు

**అనంతపురం, అక్టోబర్ 3 ప్రభాతవార్త బ్యూరో** అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం టిడిపి ఎమ్మెల్యే ప్రముఖ నిర్మాణ సంస్థ అధినేత అమిలినేని సురేంద్రబాబు లండన్‌లో ప్రతిష్టాత్మకమైన అవార్డును అందుకున్నారు. గాంధీ జయంతి రోజు ప్రతి ఏటా ఇచ్చే అవార్డును ఈ ఏడాది సురేంద్రబాబు అందుకున్నారు. మహాత్మా గాంధీ లీడర్‌షిప్ మెడల్‌ను లండన్‌లోని ఆక్స్‌ఫర్డ్ మేయర్ మైక్ రోలే నుంచి సర్టిఫికెట్‌ను ఎన్నారై వెల్ఫేర్ సొసైటీ అంబాసిడర్ జడ్జి డాక్టర్ అజిత్ స్వరణ్‌సింగ్ చేతుల మీదుగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు అందుకోవడం విశేషం. ఎమ్మెల్యే ప్రత్యేకంగా ప్రతిష్టాత్మక అవార్డు అందుకునే సమయంలో పలువురు ఎమ్మెల్యే బిసిలు లండన్‌కి వెళ్లడం గమనించ దగ్గ

# మూసీపై కెటిఆర్‌ది రెండు నాల్కల ధోరణి

## టిపిసిసి అధికార ప్రతినిధి బండి సుధాకర్‌గౌడ్

**హైదరాబాద్, అక్టోబరు 3, ప్రభాతవార్త:** మూసినది ప్రక్షాళనపై మాజీ మంత్రి కెటిఆర్‌ది రెండు నాలుకల ధోరణి అని, ఆయన దిగజారుడు తనానికి నిదర్శనం అని టిపిసిసి అధికార ప్రతినిధి బండి సుధాకర్‌గౌడ్ అన్నారు. కెటిఆర్ మున్సిపల్ మంత్రిగా ఉన్నప్పుడు ఆయన అధ్యక్షతన నానక్‌రాంగూడాలోని హెచ్‌జిసిఎల్‌లో జనవరి 2022లో సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారన్నారు. ఈ సమావేశంలో మూసినది బఫర్ జోన్‌లో నిర్ధారించేందుకు ఎడమవైపు, కుడివైపు 55 కిలోమీటర్లు హద్దులు నిర్ధారించాలని ఆదేశించిన విషయం వాస్తవం కాదా అంటూ ప్రశ్నించారు. కేవలం తాగు, సాగునీరు కోసం అనంతగిరి కొండల్లో పుట్టి మిర్యాలగూడాలోని నడికుడి దగ్గర కృష్ణానదిలో కలిసే మూసినది ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రజలకు సాగు, తాగు నీరుకు ఉపయోగిపడిందన్నారు. మూసినది నగర పరిధిలో కలుషితమవుతుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మూసి ప్రక్షాళన కార్యక్రమం చేపడితే కెటిఆర్ అధికారంలో ఉన్నప్పుడు ఒకవిధంగా, అధికారం లేనప్పుడు ఒకవిధంగా వ్యవహ రిస్తున్నారన్నారు. ప్రజలను రెచ్చగొట్టి ద్వంద నీతిలో వ్యవహరిస్తున్నారన్నారు. ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్, మూసి, ఈసాల కలయితే బాపూఘాట్ సంగమం అన్నారు. ఈ రెండు జలాశయాలు కలుషిత కాకూడదని 84 గ్రామాల్లో క్యాచ్‌మెంట్ ఏరియాను నిర్ధారిస్తూ 1996లో 111 జిఓను అప్పటి ప్రభుత్వం తీసుకుని వచ్చిందన్నారు. కెటిఆర్ మున్సిపల్ మంత్రిగా ఉన్నప్పుడు ప్రకృతి సహజసిద్ద సంపదను ద్వంసం చేసి ఇష్టానుసారంగా దనదాహానికి కక్కుర్తి పడి జోన్లను మార్చి వచ్చిల విడిగా అనుమతులు ఇచ్చింది మీరు కాదా కెటిఆర్? అంటూ ప్రశ్నించారు. అధికారం ఉన్నప్పుడు ఇష్టారాజ్యంగ వ్యవహరించి అధికారం కోల్పోయేసరికి అంధకారంలో వ్యవహరిస్తున్నారా అంటూ ప్రశ్నించారు. కేవలం రాజకీయ కక్షసాధింపు చర్యల్లో భాగంగానే మూసిపై విమర్శలు చేస్తున్నారన్నారు. మూసినది నిర్వాసితులకు మెరుగైన నష్టపరిహారం చెల్లించడానికి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందన్నారు.

# బతుకమ్మ నవరాత్రి ఉత్సవంలో 'అటుకుల బతుకమ్మ'

**హైదరాబాద్ (రవీంద్రభారతి), అక్టోబరు 3, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వపరంగా తెలంగాణ ఆడబిడ్డలు అందరూ ఎంతో భక్తిశ్రద్ధలతో సంబరంగా జరుపుకునే బతుకమ్మ నవరాత్రోత్సవ వేడుకలను తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతికశాఖ ఆధ్వర్యంలో మహిళలు, చిన్నారుల ఆట పాటలు, వివిధ సాంస్కృతిక, సాహిత్య ప్రదర్శనలతో నేత్రపర్వంగా, అంగరంగ వైభవంగా జరుపుకొంటున్న విషయం మా పాఠకులకు విదితమే. సకలజనులు, సబ్బండ వర్గాలు కలిసి ఏకత్వ స్ఫూర్తిని చాటుతూ జరుపుకునే ఈ బతుకమ్మ పండుగను 9రోజులపాటు కన్నులపండువగా నిర్వహించుకోవడానికి తెలంగాణ ప్రజాప్రభుత్వం చేసిన సన్నాహాల్లో 2వ రోజు గురువారం (అటుకుల బతు కమ్మ) రవీంద్రభారతి ప్రధాన మందిరంలో రాత్రి 6గంటల నుండి బతుకమ్మ పాటలుపాడుతూ సకలవర్గాల స్త్రీలందరూ ఉత్సవం జరుపుకున్నారు. రేపు మూడవరోజు 4 శుక్రవారం (ముద్దపప్పు బతుకమ్మ) రవీంద్రభారతి ప్రధాన మందిరంలో ఉదయం 10నుండి మధ్యాహ్నం 2వరకు బతుకమ్మ నేపథ్యంగా తెలంగాణ సాహిత్య అకాడమీ, భాషా సాంస్కృతికశాఖ సంయుక్త నిర్వహణలో కవిసమ్మేళనం; రాత్రి 6గంటల నుండి వసుమతి పరకాల బృందంచే రవీంద్రభారతి ప్రధాన మందిరంలో కాళి-భద్రకాళి పేరిణి నృత్యరూపకం ప్రదర్శనలుంటాయని ప్రభుత్వ భాషా సాంస్కృతికశాఖ సంచాలకుడు డా. మామిడి హరికృష్ణ తెలిపారు.

# లాసెట్ తుది విడతలో 2,991 మందికి సీట్ల కేటాయింపు

## 7వ తేదీ వరకు కాలేజీల్లో చేరాలి

**హైదరాబాద్, అక్టోబరు 3, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని మూడు సంవత్సరాలు, 5 సంవత్సరాల.. లా కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన లాసెట్- 2024 కౌన్సెలింగ్‌లో భాగంగా రెండో, తుది విడత సీట్ల కేటాయింపును గురువారం చేశారు. రాష్ట్రంలో 3158 సీట్లు కన్వీనర్ కోటాలో అందు బాటులో ఉండగా.. వాటిలో 2991 సీట్లను కేటాయించినట్టు అడ్మిషన్ల కన్వీనర్ ప్రొఫెసర్ పి రమేష్‌బాబు ఒక ప్రకటనలో తెలిపారు. సీటు పొందిన అభ్యర్థులు ఈ నెల 7లోపుగా ఫీజు చెల్లించి కాలేజీల్లో చేరాలని సూచించారు. జులై 24న కౌన్సెలింగ్‌కి సంబంధించిన నోటిఫికేషన్‌ను జారీ చేయగా.. ఆగస్టు 5 నుంచి 24 వరకు విద్యార్థులు తమ వివరాలను అప్‌లోడ్ చేయడానికి అవకాశం కల్పించారు. దరఖాస్తు సమయంలోనే సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను కూడా నిర్వహించారు. కౌన్సెలింగ్‌కి అర్హులైన వారి జాబితాను ఆగస్టు 25న ప్రకటించగా.. అర్హులైన వారు 27, 28 తేదిల్లో వెబ్ ఆప్షన్లు ఇవ్వడానికి గడువును ఇవ్వగా.. మొదటి విడత సీట్ల కేటాయింపును సెప్టెంబర్ 2న చేశారు. 3 సంవత్సరాలు, 5 సంవత్సరాల లా కోర్సులో కన్వీనర్ కోటాలో 6324 సీట్లు అందుబాటులో ఉండగా.. వాటి కోసం 14,817 మంది వెబ్ ఆప్షన్లను ఇచ్చారు. వారిలో 5363 మందికి మొదటి విడత సీట్ల కేటాయింపు చేశారు. మూడు సంవత్సరాల లా కోర్సులో 4,285 సీట్లు అందుబాటులో ఉండగా.. 3901 సీట్లను కేటాయించారు. 5 సంవత్సరాల లా కోర్సులో 2039 సీట్లు అందుబాటులో ఉంటే.. వాటిలో 1,462 సీట్లు కేటాయించారు. మొత్తంగా 6,324 సీట్లు కన్వీనర్ కోటాలో అందుబాటులో ఉంటే.. వాటిలో మొదటి విడతలో 5363 సీట్లను కేటాయించగా.. 3,374 మంది కాలేజీల్లో చేరారు. రెండో విడతలో కన్వీనర్ కోటాలో 3,158 సీట్లు అందుబాటులో ఉండగా.. 10,610 మంది వెబ్ ఆప్షన్లను ఇచ్చారు. వాటిలో 2,991 సీట్లను కేటాయించారు. సీటు పొందినవారు 7లోపుగా కాలేజీల్లో చేరాలి.

# రిజర్వేషన్లకు కాంగ్రెస్ వ్యతిరేకం కాదు

## పార్టీ సీనియర్ నేత వి.హనుమంతరావు

**హైదరాబాద్, అక్టోబరు 3, ప్రభాతవార్త:** జవహర్‌లాల్ నెహ్రూ, ఇందిరాగాంధీ రిజర్వేషన్‌లకు ఏనాడు వ్యతిరేకం కాదని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు వి.హనుమంతరావు అన్నారు. గురువారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ నరేంద్రమోడీ దేశానికి ఏమీ చేయకున్నా చాలా చేసినట్లు ప్రచారం చేసుకుంటున్నాడని ఆరోపించారు. అననురాగ్ ఠాకూర్ జవహర్, ఇందిరాలపై రిజర్వేషన్ వ్యతిరేకులని చేస్తున్న ప్రచారం ప్రజలు నమ్మరని ఆయన అన్నారు.

# బిఆర్ఎస్ అధికారం కోల్పోవడానికి కారణం కెటిఆరే

## గజ్వేల్ పోలీస్‌స్టేషన్‌లో కెసిఆర్‌పై ఫిర్యాదు చేయండి

## అటవీ, పర్యావరణం, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ

**గజ్వేల్, అక్టోబర్ 3, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ పార్టీ అధికారం కోల్పోవడానికి ముఖ్య కారణం కెటి. రామారావు అని అటవీ పర్యావరణం, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ సంచలన వ్యాఖ్యలు చేశారు. గురువారం గజ్వేల్ పట్టణంలోని మార్కెట్ యార్డులో నిర్వహించిన మార్కెట్ చైర్మన్, పాలకవర్గం ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.
మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావును కెటిఆర్ చంపే ప్రమాదం ఉందని, కెసిఆర్‌కు ఏమైంది, ఎక్కడ ఉన్నారు, ఎలా ఉన్నారో ప్రజలకు తెలియకుండా కెటి. రామారావు చేస్తున్నారని, కెసిఆర్‌కు తెలియకుండా కెటిఆర్ కొన్ని వేల కోట్ల రూపాయలు సంపాదించారని అన్నారు.
మెదక్ ఎంపి ఎన్నికల్లో బిఆర్ఎస్ బిజెపికి అమ్ముడుపోయిందని, అంతేకాకుండా రాష్ట్రంలో కాంగ్రెస్ ఎంపిలు రాకుండా రెండూ ఒక్కటై మోడీ, అమిత్‌షాతో కెసిఆర్ ఒప్పందం కుదుర్చుకొని తన కూతురు కవితను జైలు నుండి విడుదల చేయించుకున్నారని ఆరోపించారు. ప్రజలను పక్క దారి పట్టించేందుకు సోషల్ మీడియాలో కెటిఆర్ ప్రచారాలు చేసినా ప్రజలు ఎవరూ నమ్మరన్నారు. అసెంబ్లీకి రాని కెసిఆర్ ప్రతిపక్ష నేతగా ఉండి లాభం లేదని, కనీసం గజ్వేల్ ప్రజలకైనా ఎమ్మెల్యేగా ఉండి కనబడక పోవడం ఆయన నియంత పాలనకు నిదర్శనమన్నారు. కెటిఆర్ హైడ్రా గురించి, మూసీ గురించి మాట్లాడుతూ ప్రజలను రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా కెటిఆర్ తనకు భేషరతుగా క్షమాపణ చెప్పాలని హెచ్చరించారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న మంత్రి కొండా సురేఖ

# 15శాతం వృద్ధి లక్ష్యం

>> కేవలం 0.16 శాతం మాత్రమే ఉంటే గత ప్రభుత్వంలో అది 1.84 శాతానికి పెరిగిందన్నారు. దక్షిణాది రాష్ట్రాల్లో ఎపి తలసరి ఆదాయంలో 5వ స్థానంలో ఉందని సిఎం అన్నారు. వీటిని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వ శాఖలు విజన్ సిద్ధం చేసుకునినిర్దిష్ట లక్ష్యాలతో పనిచేయాలని సిఎం అధికారులకు సూచించారు. కొన్ని శాఖలు బాగా వెనకబడి ఉన్నాయని వారు యాక్టివ్ కావాల్సిన అవసరం ఉందని సూచించారు. త్వరలో ఈ మూడు రంగాల్లో లక్ష్యాలపై ప్రణాళికలతో రావాలని సిఎం అధికారులను ఆదేశించారు. జనవరిలో పి4 విధానాన్ని ఆచరణలోకి తెస్తున్నామన్నారు. ఈ విధానం ద్వారా సమాజంలో ఆర్థికంగా ఉన్నతస్థానంలో ఉన్నవారు ఆర్థికంగా అట్టడుగున ఉన్న 10 శాతం మందని పైకి తీసుకువచ్చేందుకు సహాయం చేయాలన్నారు. ప్రభుత్వం ఇచ్చే పథకాలతో పాటు సంపన్నులు, సంస్థలు సిఎస్ఆర్ ద్వారా పేదల జీవన ప్రమాణాలు పెంచడానికి వారికి అవకాశాలు కల్పించడానికి మెంటార్ దోహద పడాలన్నారు. విభజన తర్వాత ఏపీ తలసరి ఆదాయం రూ.93,903. అదే సమయంలో తెలంగాణ తలసరి ఆదాయం రూ.1,24,104కి పెరిగింది. ఆయా రంగాల్లో గత ప్రభుత్వం చేసిన అప్పులు మనమే తీర్చాలి, కొన్ని రంగాల్లో దశాబ్దన్నర పాటు బకాయిలు చెలిస్తునే ఉండాలన్నారు. 018 నాటికి ఇంధన మిగులు రాష్ట్రంగా ఏపీ మారింది. 2019-24 మధ్య ఎపి ఇంధనరంగానికి రూ.1,29,503 కోట్లు నష్టం జరిగింది. ఇసుక, ఖనిజ సంపదను కొల్లగొట్టడం ద్వారా రూ.19వేల కోట్లు నష్టం వచ్చిందన్నారు. అస్తవ్యస్త ఇసుక విధానంతో 20లక్షల మంది భవన నిర్మాణ కార్మికులు ఉపాధి కోల్పోయారు. నాణ్యతలేని మద్యం, గుర్తింపు లేని బ్రాండ్లు తీసుకొచ్చారు. రాష్ట్ర ఎక్సైజ్ ఆదాయానికి భారీగా నష్టం తీసుకొచ్చారన్నారు. వైకాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వం కారణంగా రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడింది. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు అమలును ప్రారంభించామన్నారు. సూపర్ సిక్స్ వాగ్దానాలకు కట్టుబడి ఉన్నామన్నారు. 16,347 ఉపాధ్యాయ ఖాళీల భర్తీకి మెగా డీఎస్సీ ప్రకటించామన్నారు. ల్యాండ్‌టైటిలింగ్ చట్టాన్ని రద్దు చేసామన్నారు. గత ప్రభుత్వ విధానాల కారణంగా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపటం ప్రారంభించటమే అన్నారు. మొత్తంగా ప్రజల విశ్వాసాన్ని ముఖ్యంగా పెట్టుబడులదారులల నమ్మకాన్ని ప్రభావిత పరచి. వారిని గందరగోళానికి గురిచేసిందన్నారు. ఆదాయ వృద్ధి పరిమితంగా ఉన్నప్పటికి ఖర్చులు అపరిమితంగా ఉన్నాయన్నారు. అప్పులు చెల్లింపు బాధ్యతలు బాగా పెరిగాయన్నారు. సామాజిక భద్రత పెన్షన్లను రూ.4వేలు పెంచామన్నారు. రాష్ట్ర పరిస్దితిని అర్థం చేసుకుని రాష్ట్ర పునర్నిర్మాణానికి ప్రజలు సహకరించాలన్నారు. నిధుల మళ్ళింపు, అధిక ద్రవ్యోల్బణం ఉన్నప్పటికి అధిక పన్నులు విధించడం, విద్యుత్తు రంగంలో రుణాలు పెరగడం, మూలధన వ్యయాన్ని నిర్లక్ష్యం చేయడం ద్వారా ఆర్థిక దుర్వినియోగానికి కారణమై, చివరకు ఆర్థిక వ్యవస్థ మందగమనానికి దారి తీసింది. వనరులలో అపారమైన అంతరాన్ని కార్పొరేషన్ల ద్వారా రుణాలు తీసుకొని తరచూ పూరించడానికి ప్రయత్నించడం. ప్రభుత్వ వ్యయంపై ఖర్చు చేయమనని ఒత్తిడి చేయడం ద్వారా ఈ ప్రక్రియలో కార్పొరేషన్లను బలహీనపరచడం జరిగింది. రాష్ట్ర ఆర్థిక పరిస్దితి దెబ్బతిన్న కారణంగా బిల్లుల చెల్లింపులో తీవ్ర జాప్యం జరుగుతున్నందున, చాలా మంది విక్రేతలు, కాంట్రాక్టర్లు ఉపశమనం కోసం గౌరవ ఆంధ్రప్రదేశ్ హైకోర్టును ఆశ్రయించి, ప్రభుత్వంపై కేసులను దాఖలు చేసారన్నారు. మునుపెన్నడు జరగని విధంగా బిల్లు చెల్లింపుల కోసం దాదాపు 25000 కేసులు దాఖలచ్యాయన్నారు. అనేక కేసుల్లో అధికారులపై వ్యక్తిగత హాజరు. అరెస్ట్ వారెంట్లతో కూడిన ధిక్కార కేసులు నమోదైన ఫలితంగా బూర్యోక్రసీని అవమానించడం .వారిని బలిపశువులను చేయడంతో పాటు పరిపాలనా యంత్రాంగాన్ని పూర్తిగా నిరుత్సాహ పరిచారు. మూలధన వ్యయాన్ని తగ్గించి గత ప్రభుత్వ హయంలో జలవనరులు, రవాణా, రోడ్లు, భవనాలు వంటి శాఖల నిధుల కొరత కారణంగా ఎలాంటి పనులు చేపట్టలేకపోయాయన్నారు. గత ప్రభుత్వ కాలంలో సమ్మిళిత వృద్ధి రేటు 8.1శాతానికి పడిపోయిందన్నారు. రెవెన్యూ వ్యయం 7.8శాతం నుండి 10.5శాతానికి పెరిగిందన్నారు. మూల ధనం వ్యయం వృద్ధి దారుణంగా 26.4శాతం నుండి 3.4శాతానికి క్షిణించింది. ప్రజాస్వామ్యాన్ని పునః స్థాపించడానికి, అపూర్వమైన తీర్పుతో ప్రజాహిత ప్రభుత్వాన్ని ఎన్నుకోవడానికి రాష్ట్రంలో 5 కోట్లు మంది ప్రజలు చూపిన సంకల్పానికి అభినందించాల్సి ఉందన్నారు. ఈ సంక్షోభసమయంలో రాష్ట్రం తన పూర్వవైభవాన్ని తిరిగి పొందడంలో ఇది సహాయపడుతుందన్నారు. గోదావరి వరద బాధితుల్ని ఆదుకుంటామని ముఖ్యమంత్రి చంద్రబాబు సభలో ప్రకటించారు. తూరు, పశ్చిమగోదావరి, కోనసీమ అంబేద్కర్ జిల్లా, కాకినాడ, ఏలూరు జిల్లాలు వరద ప్రభావానికి గురైనట్లు వివరించారు. 4,137 ఎకరాల్లో వరి పంట దెబ్బతిందన్నారు. 1.06లక్షల ఎకరాల్లో వరి నాట్లు ముంపునకు గురైనట్లు తెలిపారు. మొక్కజొన్న, పత్తి లాంటి పంటలు కుడా దెబ్బతిన్నాయి.. అల్లూరి జిల్లాలోని కొన్ని చోట్ల వరద ప్రభావం ఉందన్నారు., ఇళ్లు నీట మునిగిన బాధితుల కోసం ప్రభుత్వ సహాయక శిబిరాలు ఏర్పాటు చేసిందన్నారు. శిభిరాల్లో ఉన్న వారికి రూ.3వేలు చొప్పున ఆర్థిక సాయం. 25కేజీల బియ్యం, లీటరు పామాయిల్, కందిపప్పు, బంగాళ దుంపలు, ఉల్లిపాయలు కేజీ చొప్పున అందిస్తామన్నారు. వ్యవసాయ, హోంశాఖ మంత్రులు క్షేత్రస్థాయికి వెళ్లి వరద బాధితుల్ని పరామర్శించాలని ఆదేశించానన్నారు. ఢిల్లీలో నీతి ఆయోగ్ సమావేశం కారణంగా బాధితులన్ని పరామర్శించేందుకు వెళ్లలేక పోతున్నానని తెలిపారు. పంట నష్టాన్ని ప్రాథమికంగా అంచనా వేయాలని మంత్రులు, అధికారులకు ఆదేశించామన్నారు. 2014-19 మధ్య పెట్టుబడులకు చిరునామాగా ఆంధ్రప్రదేశ్‌ను నిలిపామని సీఎం చంద్రబాబు అన్నారు. పెద్ద ఎత్తున పెట్టుబడులను ఆకర్షించామని రూ. 16 లక్షల కోట్లకు ఎంవోయూలు కుదుర్చుకున్నామని చెప్పారు.

# 'వేట్టయన్-ద హంటర్' యాక్షన్ ట్రైలర్

సూపర్ స్టార్ రజినీకాంత్ టైటిల్ పాత్రలో నటించిన చిత్రం 'వేట్టయన్ -ద హంటర్'. టి.జె.జ్ఞానవేల్ దర్శకత్వం వహించారు. ప్రముఖ నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్ నిర్మిస్తోంది సుభాస్కరన్ నిర్మాత. దసరా సందర్భంగా అక్టోబర్ 10న వేట్టయన్ ద హంటర్ను రిలీజ్ చేయనున్నారు. ఈ నేపథ్యంలో వేట్టయన్-ది హంటర్ ట్రైలర్ను విడుదల చేశారు మేకర్స్. ఇన్స్టంట్గా సూపర్హిట్ టాక్ తెచ్చుకుంది ట్రైలర్. 'ఖైదు చెయ్ ఖైదు చెయ్..నేరస్తుడిని ఖైదు చెయ్, ఖైదు చెయ్ ఖైదు చెయ్..నేరస్తుడిని ఖైదు చెయ్' అంటూ మొదలవుతుంది వేట్టయన్-ద హంటర్ ట్రైలర్. చకచకా జరుగుతున్న సన్నివేశాలను కళ్లకుకట్టినట్లు అనిపిస్తాయి. అక్కడి వాతావరణం ఎంత వేడిగా ఉందో చెప్పడానికి ఇంతకన్నా మాటలు అక్కర్లేదన్నట్లు కట్ చేశారు ట్రైలర్ని. ఇంత హీటెడ్ కూల్ చేసేలా ఉన్నాయి ట్రైలర్లో అమితాబ్ డైలాగులు.. న్యాయం అన్యాయమైనప్పుడు న్యాయానికే సెట్ చేయాలి. అంతేకాకుండా ఇంకో అన్యాయంతో కాదు అని అమితాబ్ చెప్పిన డైలాగ్ని బట్టి, ఆయన క్యారెక్టరేమిటో ఓ అవగాహనకు వచ్చేయొచ్చు. 'అన్యాయం జరుగుతున్నప్పుడు పోలీసులు మౌనంగా ఉండే కన్నా, అధికారాన్ని చేతుల్లోకి తీసుకోవడం తప్పేమీ కాదు జడ్జిసార్' అంటూ అమితాబ్ ముందు నిలుచున్న వేట్టయన్ని చూసిన ఎవరికైనా వారిద్దరి మధ్య ఉన్న రిలేషన్షిప్ ఎలాంటిదో ఇట్టే అర్థమవుతుంది. నన్ను ఏ పోస్టులో తిప్పి కొట్టినా నేను మాత్రం పోలీస్ వాడినే సార్. నా నుంచి వాడిని కాపాడడం ఎవరి వల్లా కాదు అని సూపర్స్టార్ చెప్పే డైలాగుకు ఇన్స్టంట్గా చప్పట్లు, విజిల్స్ మోగుతున్నాయి. జైలర్ తర్వాత ఒకక్కా యాక్షన్ సినిమాలోభలేగా ఫిట్ అయ్యారు. తలైవర్ అంటూ ట్రైలర్ని రిలేటెడ్గా చూస్తూ మాస్ జనాలు ఉద్రూతలూగుతున్నారు. 2.0, దర్బార్, లాల్ సలామ్ వంటి బ్లాక్బస్టర్ చిత్రాల తర్వాత రజినీకాంత్, లైకా ప్రొడక్షన్స్ కలయికలో రాబోతున్న సినిమా వేట్టయన్ ద హంటర్. అలాగే పేట, దర్బార్, జైలర్ చిత్రాలకు ఫుట్ట్యాపింగ్ ట్యూన్స్ అందించి మెప్పించిన మ్యూజిక్ డైరెక్టర్ అనిరుద్ రవిచందర్, రజనీకి నాలుగోసారి సంగీతం అందించిన సినిమా కావడంతో వేట్టయన్-ద హంటర్పై భారీ అంచనాలు నెలకొన్నాయి. రజినీకాంత్ టైటిల్ పాత్రో నటించిన వేట్టయన్-ద హంటర్ చిత్రంలో బాలీవుడ్ మెగాస్టార్ అమితాబ్ బచ్చన్ కీలక పాత్ర పోషించారు. ఈ చిత్రంలో మంజు వారియర్, ఫాహద్ ఫాజిల్, రానా దగ్గుబాటి, రితికా సింగ్, దుషారా విజయన్, రోహిణి, అభిరామి తదితరులు ఇతర కీలక పాత్రల్లో నటించారు. ఆడియెన్స్కు సరికొత్త సినిమాటిక్ ఎక్స్పీరియెన్స్ను ఇవ్వటానికి సిద్ధమవుతోన్న ఈ పాన్ ఇండియా సినిమా తమిళ, తెలుగు, హిందీ, కన్నడ భాషల్లో రిలీజ్ కానుంది.



# ఆగస్టు 15న 'ది ఢిల్లీ ఫైల్స్'



సెన్సేషనల్ ఫిల్మ్ మేకర్ వివేక్ రంజన్ అగ్నిహోత్రి ది తాష్కెంట్ ఫైల్స్. ది కశ్మీర్ ఫైల్స్. ది వ్యాక్సిన్ వంటి అత్యంత ప్రశంసలు పొందిన చిత్రాలను రూపొందించిన తర్వాత, మరొక సంచలన మైన ప్రాజెక్ట్ ది ఢిల్లీ ఫైల్స్ కోసం పాన్ ఇండియా ప్రొడ్యూసర్ అభిషేక్ అగర్వాల్తో మరోసారి చేతులు కలిపారు. దేశవ్యాప్తంగా ప్రశంసలు, బాక్సాఫీస్ విజయాన్ని అందుకున్న ది కశ్మీర్ ఫైల్స్ తో పాటు జాతీయ అవార్డు గెలుచుకున్న కార్తికేయ2, విమర్శకుల ప్రశంసలు పొందిన గూఢచారి లాంటి బ్లాక్ బస్టర్ చిత్రాలని నిర్మించిన అభిషేక్ అగర్వాల్ తన బ్యానర్ అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ పై ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ది ఢిల్లీ ఫైల్స్ అనౌన్స్మెంట్ నుంచి హెడ్ లైన్స్ లో నిలుస్తోంది. తాజాగా మేకర్స్ రెండు పార్ట్స్ గా రూపొందుతున్న ఢిల్లీ ఫైల్స్ విడుదల తేదీని అనౌన్స్ చేశారు. ది ఢిల్లీ ఫైల్స్-ద బెంగాల్ చాప్టర్ 15 ఆగస్టు 2025న విడుదలవుతుందని వివేక్ వెల్లడించారు. సోషల్ మీడియాలో వివేక్ రంజన్ అగ్నిహోత్రి విడుదలతేదీని అనౌన్స్ చేస్తూ ఢిల్లీ ఫైల్స్-ది బెంగాల్ చాప్టర్ ఇంట్రస్టింగ్ పోస్టర్ ను షేర్ చేశారు. మార్క్ యువర్ క్యాలెండర్. ఆగస్టు 15, 2025. సంవత్సరాల రిసెర్చ్ తర్వాత ది ఢిల్లీ ఫైల్స్ పవర్ ఫుల్ కథ. చరిత్రలో ఒకముఖ్యమైన అధ్యాయాన్ని ప్రజెంట్ చేస్తూ బెంగాల్ చాప్టర్- రెండు భాగాలలో మొదటిది మీకు అందించడానికి మేము సంతోషిస్తున్నాము అని ట్వీట్ చేశారు. వివేక్ రంజన్ అగ్నిహోత్రి తన సినిమా కోసం సమగ్రమైన సమాచారాన్ని సేకరించడానికి కేరళ నుంచి కోల్కతా, ఢిల్లీ వరకు చాలా దూరం ప్రయాణించి విస్తృత పరిశోధనలు చేశారు. అతను ఈ చిత్రానికి వెన్నెముకగా నిలిచే చారిత్రక సంఘటనలకు సంబంధించిన 100 పుస్తకాలు 200 కంటే ఎక్కువ కథనాలను చదివి సమాచారాన్ని సేకరించారు. దేశవ్యాప్తంగా ప్రశంసలు అందుకున్న తర్వాత, వివేక్ రంజన్ అగ్నిహోత్రి అప్ కమింగ్ ది ఢిల్లీ ఫైల్స్ తో మరో సెన్సేషనల్ మూవీ జర్నీలో ప్రేక్షకులను తీసుకెళ్లడానికి సిద్ధంగా ఉన్నారు.



# 'వీక్షణం' టీజర్ విడుదల

వీక్షణం సినిమా ఈ నెల 18న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్కు రెడీ అవుతోంది. ప్రముఖదర్శక నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ చేతుల మీదుగా చిత్ర టీజర్ను రిలీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివోపి సాయిరామ్ మాట్లాడుతూ, వీక్షణం సినిమాకు వర్క్ చేసే అవకాశం రావడం హ్యాపీగా ఉంది. మ్యూజిక్డైరెక్టర్ సమర్థ్ గొల్లపూడి మాట్లాడుతూ, వీక్షణంటీజర్ లాంచ్ ఈవెంట్లో పాల్గొనం సంతోషంగాఉంది. మీరు టీజర్లో చూసింది కొంతే. నిర్మాత పి.పద్మనాభ రెడ్డి మాట్లాడుతూ, మా వీక్షణం సినిమా టీజర్ లాంచ్కు వచ్చిన తమ్మారెడ్డిభరద్వాజకి కృతజ్ఞతలు. హీరోయిన్ కశ్వి మాట్లాడుతూ, మా ఈవెంట్కు వచ్చి మీవిలువైన సమయం వెచ్చించిన ప్రతి ఒక్కరికీ మా టీమ్ తరపున థాంక్స్ అన్నారు.

# 'కలి' ప్రీ రిలీజ్ ఈవెంట్

యంగ్ హీరోలు ప్రిన్స్, నరేష్ అగస్త్య నటిస్తున్న సినిమా కలి. ఈ చిత్రాన్ని ప్రముఖ కథా రచయిత కె.రాఘవేంద్ర రెడ్డి సమర్పణలో రుద్ర క్రియేషన్స్ సంస్థ నిర్మిస్తోంది. శివ శేషు దర్శకత్వం వహిస్తున్నారు. లీలా గౌతమ్ వర్మ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. సైకలాజికల్ థ్రిల్లర్ కథతో తెరకెక్కిన ఈ సినిమా ఈ నెల 4న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్కు రెడీ అవుతోంది. ఈ నేపథ్యంలో సినిమా ప్రీరిలీజ్ ఈవెంట్ను హైదరాబాద్లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నటుడు మహేశ్ విట్ట మాట్లాడుతూ, కలి సినిమాలో బొద్దింక క్యారెక్టర్కు డబ్బింగ్ చెప్పాను. నాతో పాటు ప్రియదర్శి, అయ్యప్ప శర్మ వాయిస్ఇచ్చారు. మా ముగ్గురు వాయిస్లు సినిమా అంతా ఉంటాయి. నాతో ఈ కొత్త అటెంప్ట్ చేయించిన దర్శకుడు శివ శేషుకు థాంక్స్ అన్నారు. భువనగిరి ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కలి సినిమాకు సంబంధించిన కంటెంట్ చాలా బాగుంది. ఈ సినిమా పెద్ద విజయం సాధించాలని కోరుకుంటున్నా. రైతులు, విద్యార్థులు ఒత్తిడికి గురై ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. వారు ఒక నిమిషం ఆలోచిస్తే ఇలాంటి అనర్థాలు జర గవు. ఇలాంటి ఒక మంచి పాయింట్ తీసుకుని ఆత్మహత్యలు వద్దు అని చెప్పే ప్రయత్నం కలి సినిమాతో చేస్తున్నారు మూవీ టీమ్. వారికి నాఅభినందలు తెలియచేస్తున్నా అన్నారు. డివోపి డానీ మాట్లాడుతూ కలి సినిమాలో విజువల్స్ చాలా బాగున్నాయి. నిషాంత్ మంచి కెమెరా వర్క్ చేశాడు. మేకింగ్ వీడియోలో టీమ్లో ప్రతి ఒక్కరి ఎఫర్ట్స్ ఎలా ఉన్నాయో చూడొచ్చు. కలి సినిమాకు ఆడియన్స్ నుంచి మంచి రెస్పాన్స్ రావాలని కోరు




కుంటున్నా అన్నారు. దర్శకుడు బలగం వేణు మాట్లాడుతూ కలి సినిమా ఈ నెల 4వ తేదీన థియేటర్స్లో చూడండి. ప్రిన్స్ ఈ సినిమా గురించి నాకు చెప్పాడు. ఎంటర్ టైన్మెంట్తో పాటు ఒక మంచి సందేశం ఈ మూవీలో ఉంది అన్నారు. దర్శకుడు మల్లిక్ రామ్ మాట్లాడుతూ ప్రిన్స్ నాకు మంచిఫ్రెండ్. ఈ కలి సినిమా గురించి చెప్పాడు. విజువల్స్ అద్భుతంగా ఉన్నాయి. చిత్ర సమర్పకులు కె.రాఘవేంద్ర రెడ్డి మాట్లాడుతూ, ఈ రోజు సమాజాన్ని పట్టి పీడిస్తున్న జాఢ్యం ఆత్మహత్యలు. ఆత్మహత్యకు పరికొల్పే ఆలోచనను కొద్ది సేపు నియంత్రించుకుంటే ఎన్నో ప్రాణాలు నిలుస్తాయి. ఈ పాయింట్తో కలి సినిమాను నిర్మించాం అన్నారు. నిర్మాత లీలా గౌతమ్ వర్మ మాట్లాడుతూ ఈ రోజు మా కలి సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్కు వచ్చిన వరుణ్కి, అల్లరి నరేష్కి, ప్రియదర్శి, బలగం వేణుకి, ఆకాష్అన్నకి మిగతా గెస్ట్లు అందరికీ థాంక్స్ అన్నారు. దర్శకుడు శివ శేషు మాట్లాడుతూ, కలి సినిమాలో ప్రిన్స్, నరేష్ నటన మీ అందరినీ ఆకట్టుకుంటుంది. మనం పడితే ఆ బాధ మనకు తెలుస్తుంది. మనం తిరిగి నిలబడి ఎదిగితే అది పదిమందికి తెలుస్తుంది. హీరోయిన్ నేహా కృష్ణన్ మాట్లాడుతూ, కలి సినిమా నా ఫస్ట్ థియేట్రికల్ రిలీజ్. గతంలో నేను చేసిన రెండు చిత్రాలు ఆహాలో రిలీజ్ అయ్యాయి. నా మూవీని థియేటర్లో నా సొంత ఊరైన హైదరాబాద్లో చూడాలని అమెరికానుంచి వచ్చాను అన్నారు. నటుడు ప్రియదర్శి మాట్లాడుతూ, ప్రిన్స్ నాకు మంచి ఫ్రెండ్. కలి సినిమా గురించి ప్రిన్స్ నాకు చెప్పినప్పుడు నువ్వు బస్ స్టాప్, డిజె టిల్లు లాంటి సినిమాలు చేసుకోవచ్చు కదా అన్నారు.

హెబ్బా పటేల్ నయా లుక్



# 'హిట్:ది థర్డ్ కేస్'లో హీరోయిన్గా శ్రీనిధి శెట్టి

వరుస బ్లాక్ బస్టర్ విజయాలతో దూసుకుపోతున్న నేచురల్ స్టార్ నాని తన 32వ మూవీ హిట్:ది థర్డ్ కేస్లో మోస్ట్ ఇంటెన్స్ క్యారెక్టర్ని పోషిస్తున్నారు. డాక్టర్ శైలేష్ కొలను దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రానిన యునానిమస్ ప్రొడక్షన్స్ తో కలిసి వాల్ పోస్టర్ సినిమాపై ప్రశాంతి తిపిర్నేని నిర్మిస్తున్నారు. ఈ సినిమా షూటింగ్ వైజాగ్లో జరుగుతోంది. ఈ సినిమాలో నాని సరసన హీరోయిన్గా కెజిఎఫ్ ఫేమ్ శ్రీనిధిశెట్టి నటిస్తోంది. సినిమాలో ఆమె పాత్రకు చాలా ఇంపార్టెన్స్ ఉంటుంది. వైజాగ్ లో జరుగుతున్నషెడ్యూల్లో శ్రీనిధి శెట్టి షూట్లో జాయిన్ అయింది. ప్రస్తుతం టీమ్ లీడ్ పెయిర్ నాని, శ్రీనిధి శెట్టికి సంబంధించిన ముఖ్యమైన సన్నివేశాలను చిత్రీకరిస్తోంది. హిట్ ఆఫీసర్గా నాని క్యారెక్టర్ని పరిచయం చేసిన గ్రిప్పింగ్ గ్లింప్స్కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. నాని మేకోవర్, ఇంటెన్స్ స్క్రీన్ ప్రెజెన్స్ అందరినీ సర్ప్రైస్ చేసింది. ఈ చిత్రానికి టాప్ టెక్నిషియన్స్ పని చేస్తున్నారు. ప్రముఖ డివోపి సానుజాన్ వర్గీస్ సినిమాటో గ్రఫి అందిస్తున్నారు.



# 'శ్వాగ్' ఎంటర్టైన్మెంట్ మూవీ

కింగ్ ఆఫ్ కంటెంట్ శ్రీవిష్ణు, ట్యాలెంటెడ్ డైరెక్టర్హసిత్ గోలి అప్ కమింగ్ హిలేరియస్ ఎంటర్ టైనర్ శ్వాగ్. పీపుల్ మీడియా ఫ్యాక్టరీపై నిర్మాత టిజి విశ్వప్రసాద్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. రీతూ వర్మ హీరోయిన్గా నటిస్తున్న ఈ చిత్రంలో మీరా జాస్మిన్, దక్ష నాగర్కర్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా ప్రమోషనల్ కంటెంట్ హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. శ్వాగ్ అక్టోబర్ 4న థియేటర్లలో విడుదల కానుంది. ఈనేపథ్యంలో నిర్మాత టిజి విశ్వప్రసాద్ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలని పంచుకున్నారు.

**శ్వాగ్ ఎలాంటి కథ?** శ్రీ విష్ణు అవుట్ అండ్ అవుట్ ఎంటర్టైనర్స్ అలాగు కంటెంట్ బేస్డ్ సినిమాలు చేస్తున్నారు. శ్వాగ్లో ఎంటర్టైన్మెంట్తో పాటు డిఫరెంట్ క్యారెక్టరైజేషన్స్ హైలెట్గా ఉంటాయి.

**డైరెక్టర్ హసిత్ గోలి గురించి?** హసిత్ గోలికి ఎక్స్ట్రార్డినరీ రైటింగ్ స్కిల్ఉంది. ఆయన ఎంటర్టైన్మెంట్ని చాలా ఈజీగా రాస్తారు. శ్వాగ్లో ఎమోషనల్ మెసేజ్ ఉన్న కంటెంట్ చేశారు.

**ఇది నాలుగు తరాల కథ కదా..ఎలాంటి స్క్రీన్ప్లే ఉంటుంది?**

డైరెక్టర్ ఈ కథని అందరికీ అర్థమయ్యే స్కీన్ప్లేతో డిజైన్ చేశారు. స్క్రీన్ప్లే చాలా ఎంగేజింగ్గా ఉంటుంది. ఫస్ట్ హాఫ్లో క్యారెక్టర్స్ని ఎస్టాబ్లైస్ చేసే విధానం చాలా ఎంటర్టైనింగా ఉంటుంది. ఇంటర్వెల్ వరకూ థ్రిల్ అండ్ సర్ప్రైజ్ ఫ్యాక్టర్ కంటిన్యూ అవుతుంది.



నిర్మాత టిజి విశ్వప్రసాద్

**శ్వాగ్ సినిమా విషయంలో మీకు ఛాలెంజ్గా అనిపించిన అంశం ఏమిటి?**

ప్రొడక్షన్ సైడ్ ఎలాంటి ఛాలెంజ్ లేదండి. క్రియేటివ్ సైడ్ మాత్రం ఛాలెంజే. ఈ సబ్జెక్ట్ని 2గంటల36 నిమిషాల్లో చెప్పడం అనేది టఫ్ జాబ్. అన్ని క్యారెక్టర్స్ని డైరెక్టర్ చాలా అద్భుతంగా హ్యాండిల్ చేస ఎంగేజింగ్గా చెప్పారు.

**మీరా జాస్మిన్ క్యారెక్టర్ ఎలా ఉండబోతోంది?**

ఇందులో రెండు భవభూతి పాత్రలు ఉంటాయి. కరెంట్ జనరేషన్ క్యారెక్టర్కి ఆమె వైఫ్గా కనిపిస్తారు.

**ఈ సినిమాకి చాలా సెట్స్ వేశారు కదా? ఆ ఎక్స్పీరియన్స్ గురించి?**

శ్వాగ్ లాంటి స్పాన్ ఉన్న కథని ఈ కాస్ట్లో చేయడం అంత ఈజీ కాదు. ఈకాస్ట్ నార్మల్ మార్కెట్ ఎవైలబుల్ కాస్ట్ కి టు టైమ్స్. క్వాలిటీ విషయంలో ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా చేశాం.

**కన్నడలో ప్రొడక్షన్ స్టార్ట్ చేస్తున్నారని విన్నాం?**

ప్రస్తుతం డిస్ట్రిబ్యూషన్ చేస్తున్నాం. 2025లో దాదాపు నాలుగు సినిమాలు లాంచ్చేస్తాం.

**వెబ్ ప్రాజెక్ట్స్ గురించి?** హరికథ అనే ప్రాజెక్ట్ చేస్తున్నాం. అది హాట్ స్టార్లో రాబోతోంది. అలాగే న్యూసెన్స్ 2 చేస్తున్నాం.

**రాజాసాబ్ షూటింగ్ ఎక్కడి వరకూ వచ్చింది?**

నవంబర్లో షూటింగ్ ఫినిష్ చేయాలని భావిస్తున్నాం.

**మీ ప్రొడక్షన్లో 50 మైల్ స్టోన్ మూవీ గురించి స్పెషల్గా ఏమైనా ప్లాన్ చేస్తున్నారా?**

ప్రొడక్షన్ నంబర్ 50 నాకు తెలుసు. రిలీజ్ 50 ఏమిటనేది నాకు తెలీదు. 50వ సినిమా కోసం పర్టిక్యులర్గా ప్లానింగ్ ఏమీ లేదు.

**ఆడియన్స్ శ్వాగ్ నుంచి ఎలాంటి ఎలిమెంట్స్ ఆశించవచ్చు?** ఫస్ట్ హాఫ్ ఎంటర్ టైనింగ్ విత్ లాట్ ఆఫ్ సస్పెన్స్, క్యురియాసిటీ. సెకండ్ హాఫ్ డిఫరెంట్ ఎమోషన్. సినిమా చూసిన బయటికి వచ్చినప్పుడు ఆడియన్స్ వెరీ న్యూ ఎక్స్పీరియన్స్ని ఫీల్ అవుతారు.

# 'లవ్ రెడ్డి' టీజర్ లాంచ్

గీతాన్స్ ప్రొడక్షన్స్, సెహెరి స్టూడియో, ఎమ్జిఆర్ ఫిలిమ్స్, బ్యానర్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం లవ్ రెడ్డి. అంజన్ రామచంద్ర, శ్రావణి రెడ్డి హీరోయిన్లుగా నటిస్తున్న ఈ చిత్రం సూటింగ్ పూర్తి చేసుకొని అక్టోబర్ 18న థియేటర్స్లో విడుదల కాబోతోంది. కొన్ని వాస్తవ సంఘటనల ఆధారంగా ఆంధ్ర కర్ణాటక బాడర్లో జరిగే స్వచ్ఛమైన ప్రేమకథగా తెరకెక్కుతున్న ఈ సినిమాతో స్మరన్ రెడ్డి దర్శకుడిగా పరిచయం కాబోతున్నారు సునంద బి.రెడ్డి, హేమలత రెడ్డి, రవీందర్ జి, మదన్ గోపాల్ రెడ్డి, నాగరాజ్ బీరప్ప, ప్రభంజన్ రెడ్డి, నవీన్ రెడ్డి నిర్మాతలుగా సుమ, సుస్మి, హరీష్ బాబు, రవి కిరణ్, జకరియా సహ నిర్మాతలుగా ఈ సినిమాను నిర్మించారు.తాజాగా చిత్ర యూనిట్ లవ్ రెడ్డి టీజర్ను విడుదల చేశారు. టీజర్ కార్యక్రమంలో చిత్ర యూనిట్ సభ్యులు పాల్గొనానరు. హీరో అంజన్ రామచంద్ర మాట్లాడుతూ, మీడియా మిత్రులు మా లవ్ రెడ్డి సినిమా టీజర్ విడుదల చేయడం సంతోషంగా ఉంది. ఈ సినిమా తప్పకుండా సెన్సేషనల్ సృష్టిస్తుంది. మంచి సినిమాలు తప్పకుండా విజయం సాధిస్తామని నమ్మకం ఉంది అన్నారు. డైరెక్టర్ స్మరన్ మాట్లాడుతూ, ఎంకరేజ్ చేస్తున్న ప్రెస్ పీపుల్కు కృతజ్ఞతలు. లవ్ రెడ్డి సినిమా ఇంత వరకు వచ్చింది అంటే అందుకు కారణం హీరో అంజన్ రామచంద్ర, మా మధ్య చాలా జర్నీ ఉంది. మేము కలిసి షార్ట్ ఫిలిమ్స్ చేశాము. ఇప్పుడు సినిమాతో మీ ముందుకు వస్తున్నాను. హీరోయిన్ శ్రావణి చాలా బాగా నటించింది. అందరూ కష్టపడి చేసిన సినిమా ఇది అన్నారు. నిర్మాత మదన్ మాట్లాడుతూ ఈ సినిమా హీరో అంజన్ రామచంద్ర, డైరెక్టర్ స్మరన్ జర్నీ పది యేళ్ల నుంచి ఉంది. వారిద్దరూ కలిసి చేస్తున్న సినిమా లవ్ రెడ్డి. మంచి కంటెంట్తో వస్తోన్న సినిమా ఇది. అక్టోబర్ 18న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు వస్తోంది. చూసి ఎంజాయ్ చేస్తారని ఆశిస్తున్నాను అన్నారు.



# 'రామ్ నగర్ బన్నీ' ఎంటర్ టైనర్ మూవీ

ఆటిట్యూడ్ స్టార్ చంద్రహాస్ హీరోగా నటిస్తున్న సినిమా రామ్ నగర్ బన్నీ. విస్మయిశ్రీ, రిచా జోషి, అంబికా వాణి, రితూ మంత్ర హీరోయిన్స్గా నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని దివిజ ప్రభాకర్ సమర్పణలో మలయజ ప్రభాకర్, ప్రభాకర్ పొడకండ నిర్మిస్తున్నారు. శ్రీనివాస్ మహత్ దర్శకత్వం వహిస్తున్నారు. అక్టోర్ 4న రామ్ నగర్ బన్నీ సినిమా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్కు రెడీ అవుతోంది. ఈ నేపథ్యంలో చిత్ర విశేషాలను తన ఇంటర్వ్యూలో తెలిపారు. ఆటిట్యూడ్ స్టార్ చంద్రహాస్. రామ్ నగర్ బన్నీ సినిమా కంప్లీట్ ఎంటర్ టైనర్. ఈ సినిమాను ప్రతి ఒక్కరూ బాగా ఎంజాయ్చేస్తారు. ఇలా అన్ని ఎలిమెంట్స్ ఉన్న సినిమా నా డెబ్యూ మూవీ కావడం సంతోషంగా ఉంది. ఇలాంటి ఎంట్రీ మరొకరికి దొరుకుతుందని అనుకోను. మరికొద్ది సినిమా రిలీజ్కు వస్తోంది. రిలీజ్ డేట్ అనౌన్స్ చేసినప్పటి నుంచి ఎగ్జైటింగ్గా ఉన్నాను. అయితే సినిమాకు మంచి రెస్పాన్స్ వస్తుందనే కాన్ఫిడెన్స్ మా టీమ్ అందరిలో ఉంది. ప్రీ రిలీజ్ ఈవెంట్లో రామ్ గోపాల్ వర్మ నా గురించి హీరో క్వాలిటీస్ అన్నీ ఉన్నాయని చెప్పడం సంతోషంగా ఉంది. అలాగే మా రామ్ నగర్ బన్నీ సినిమా చూసి మీకు నచ్చకుంటే నాకు మీ టిక్కెట్ ఫోటోతో ఇన్స్టా ద్వారా చెప్పండి మీ డబ్బులు తిరిగి ఇచ్చేస్తా అని చెప్పాను. రామ్ నగర్ బస్తీ సినిమాను సకుటుంబంగా ఫ్యామిలీ ఆడియెన్స్ వెళ్లి చూడొచ్చు. ఒక పాటలో ముద్దు సీన్ ఉండేవి. అయితే అవి సెన్సార్లో కట్ చేయించాం. కిస్సింగ్ సీన్స్ సినిమాలో ఉండవు. నలుగురు హీరోయిన్స్ ఉన్నారు మా మూవీలో. వాళ్ల క్యారెక్టర్స్కు పర్ఫార్మెన్స్ పరంగా మంచి స్కోప్ ఉంటుంది. అలాగే వాళ్లు అందంగా కనిపిస్తారు. నలుగురు హీరోయిన్స్ను కథానుసారమే మా మూవీలో తీసుకున్నాం. రామ్ నగర్ బస్తీ సినిమాను మా నాన్న ప్రభాకర్ ప్రొడ్యూస్ చేశారు. ముందు నేను వద్దనే అన్నాను. ప్రొడక్షన్ రిస్క్ ఉంటుంది. అయితే ఈ కథను మనం అనుకున్నట్లు బాగా చేయాలంటే మనమే ప్రొడ్యూస్చేయాలని నాన్న ముందుకొచ్చారు. నాన్న ఈ సినిమాలో ఓ చిన్న రోల్ చేశారు. ఆ టైమ్కు ఆర్టిస్టు అందుబాటులో లేకుంటే నేనే చేస్తా అని అన్నారు. దర్శకుడు శ్రీనివాస్ మహత్ నన్ను స్క్రీన్ మీద బాగా ప్రజెంట్ చేశాడు. ఫైట్స్, డ్యాన్స్, లవ్, ఎమోషన్, రొమాంటిక్ ఇలా అన్ని షేడ్స్లో నన్ను చూపించారు. ఈ సినిమా తర్వాత నేను అన్ని ఎమోషన్స్, అన్ని జానర్స్ చేయగలను అనే పేరొస్తుంది. ఆటిట్యూడ్ స్టార్ అనేది నేను పెట్టుకున్నది కాదు. రామ్ నగర్ బన్నీ సినిమా చూశాక నేను ఆ ట్యాగ్కు అర్హుడిని కాదు అంటే తీసేస్తా. నన్ను ట్రోల్ చేసే వారి గురించి ఇప్పటికే నా అభిప్రాయం చెప్పాను. ట్రోల్స్ వల్ల నేను పెద్దగా బాధపడలేదు. వాటిని పాజిటివ్గా తీసుకున్నా. నేను సినిమాలు చేసేది నన్ను ఇష్టపడే ప్రేక్షకుల కోసం. వారికి నా నటన నచ్చితే చాలు అనుకుంటున్నా. మా మూవీకి అశ్విన్ చాలా మంచి మ్యూజిక్ ఇచ్చాడు. అతను అనిరుధ్ లా గుర్తింపు



ఆటిట్యూడ్ స్టార్ చంద్రహాస్

# ప్లాస్టిక్ రహిత సమాజం కోసం..

ఒక చిన్న కవరే. ఒక్కోటీ జోడవుతూ గుట్టగా మారుతున్నాయి. ఆపై ఏళ్లపాటు భూమ్మీదే ఉండిపోయి.. పర్యావరణానికీ తద్వారా మనకీ చేటు చేస్తున్నాయి. దాన్ని నివారించాలంటే వాడొద్దని చెబితే చాలదు. ప్రత్యామ్నాయాలూ చూపాలి. అదే చేస్తున్నారు వీళ్లు.. మరికొందరికి ఉపాధినీ చూపిస్తున్నారు.



**కుటీర పరిశ్రమ ప్రారంభించి.. రేవతి...**

ఇంటర్ పూర్తవనే పెళ్లైంది. దీంతో ఉద్యోగం చేయాలన్న రేవతి కల నెరవేరలేదు. ఈమెది శ్రీకాకుళం జిల్లాలోని వెంకటాపురం. భర్త అప్పలనాయుడు రైతు. ఆయనకు వ్యవసాయంలో సాయం చేస్తోంటే పంట పొలాల్లో ప్లాస్టిక్ కవర్లు, పాలిథీన్ సంచులూ కనిపించేవి. శుభ్రం చేస్తున్నకొద్దీ వచ్చేవి. వీటితో పర్యావరణానికి హాని అని తెలుసుకుని ఆశ్చర్యపోయారామె. అలాంటప్పుడు వీటికి ప్రత్యామ్నాయంగా వస్త్ర సంచులు వాడితే మేలనుకున్నారు. ఊళ్లో ఇవి అందుబాటులో లేవు. తయారుచేస్తే తన కాళ్లపై తాను నిలబడ్డట్టూ



ఉంటుందని భావించారు రేవతి. 2020లో ఎస్ఎన్‌డి బ్యాగ్ హౌజ్ పేరుతో తయారీ మొదలుపెట్టారు. దుకాణాల వాళ్లకు చూపిస్తే నచ్చి ఆర్డర్లు ఇచ్చారు. ఆ ప్రోత్సాహంతో తయారీపై అంతర్జాలంలో పరిశోధించి.. కోయంబత్తూరు, ఝార్ఖండ్ రాష్ట్రాల్లో నాన్ వీవెన్ బ్యాగ్స్ తయారీ గురించి తెలుసుకున్నారు. పెట్టుబడి, ముడిసరకు లభ్యత, యంత్రాలు, మార్కెటింగ్ వంటివాటిపై అవగాహన పెంచుకున్నారు. విజయవాడ వెళ్లి శిక్షణనీ తీసుకుని రూ.10 లక్షల పెట్టుబడితో తయారీ ప్రారంభించారు. 20మంది మహిళలకు ఉపాధినీ ఇస్తున్నారు. 'ప్లాస్టిక్.. భూమి నీరు కాలుష్యాలకు కారణమై మానవాళికే ప్రాణసంకటంగా మారుతోందని వ్యాపారస్థులకు వివరించా పైగా మావి పర్యావరణహితం. దీంతో దుకాణాలు, షాపింగ్ కాంప్లెక్స్‌లు, రెస్టరంట్లవారు ఆర్డర్లు ఇవ్వడం ప్రారంభించారు. శ్రీకాకుళం జిల్లా నుంచే కాక విశాఖపట్నం, రాజమండ్రి, విజయనగరం, ఒడిశాల్లోని హోటళ్లు, ఆసుపత్రులు, మందులు, వస్త్ర కిరాణా దుకాణాలకు రోజూ వేలల్లో సంచులు పంపుతున్నాం. ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మించాలన్నదే మా లక్ష్యం అంటున్నారు రేవతి.



**ఇదీ ప్రజా సేవే.. అనూష రామకృష్ణ**

అనూషది తిరుపతి. శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం నుంచి ఎంఏ చేసిన తనకు సమాజసేవపైనా ఆసక్తి. దీంతో 2021లో తిరుపతి కార్పొరేటర్‌గా పోటీ చేశారు. ప్రచారంలో భాగంగా ఊరంతా తిరుగుతోంటే టన్నులకొద్దీ ప్లాస్టిక్ వ్యర్థాలు ఒకవైపు..మరోవైపు పదోతరగతి పూర్తయ్యాక చదువు కొనసాగించలేక ఇంటికే పరిమితమైన అమ్మాయిలు కనిపించారు. ఈ రెండు సమస్యలకీ పరిష్కారం చూపించాలనుకున్నారామె. కార్పొరేటర్‌గా ఓడినా ఈ రెండింటిపై పని చేయాలనుకున్నారు. 'ప్లాస్టిక్ తగ్గించాలి' అనేవారే కానీ వాటి స్థానంలో ఏవి వాడాలో చెప్పట్లేదు. తిరుపతికి నిత్యం వేల సంఖ్యలో వచ్చే శ్రీవారి భక్తుల ద్వారా చేరే ప్లాస్టిక్‌కీ కొదవలేదు. ఇవన్నీ గమనించి పర్యావరణహిత బ్యాగులపై దృష్టి పెట్టారీమె. 2022లో మిత్రురాలు లక్ష్మీప్రియతో కలిసి మైత్రి ఫౌండేషన్ ప్రారంభించారు. దీనికోసం చెన్నై వెళ్లి వివిధ రకాల బ్యాగుల తయారీ గురించి తెలుసుకున్నా వాడిన వస్త్రాలను రీసైక్లింగ్ చేస్తున్న విధానం నచ్చింది. గోవింద స్వామి ఆలయ సమీపంలో ఓ ఇంట్లో నెలరోజులపాటు ఉచిత శిక్షణ ప్రారంభించా. ఇప్పటివరకు 700 మంది మహిళలు శిక్షణ తీసుకున్నాను. 20 మందితో ల్యాప్‌టాప్ బ్యాగులు, నీళ్లసీసాలకు, కూరగాయలు, శుభకార్యాల కోసం.. ఇలా అనేక రకాలవి సిద్ధం చేస్తున్నాం. అమెరికా, ఆస్ట్రేలియా దేశాలతోపాటు హైదరాబాద్ వంటి ప్రధాన నగరాలకీ పంపిస్తున్నాం. ఓవైపు ఉపాధి చూపుతూ ప్లాస్టిక్ నిర్మూలనకు తోడ్పడటం చాలా సంతృప్తినిస్తోంది అని చెప్పుకొచ్చారు అనూష.



## నేటి అలంకరణ

# శ్రీ గాయత్రిదేవిగా దుర్గమ్మ



"ముక్తా విద్రుమ హేమనీల ధవళచ్ఛాయై ముఖైస్త్రీ క్షణైః
యుక్తామిందు నిబద్ధరత్న మకుటాం తత్వార్థ వర్ణాత్మికామ్
గాయత్రీం వరదాభయాంకుశకశాశ్శుభ్రం కపాలం గదాం
శంఖం చక్రమధారవింద యుగళం హస్తైర్వహంతీం భజే"

దసరా ఉత్సవాలలో రెండవ రోజున దుర్గమ్మ శ్రీ గాయత్రీ దేవిగా భక్తులకు దర్శనమిస్తుంది. సకల వేద స్వరూపం గాయత్రీదేవి. అన్ని మంత్రాలకు మూలశక్తి ఆ మాత. ముక్త, విద్రుమ, హేమ, నీల, ధవళ వర్ణాలు కలిగిన అయిదు ముఖాలతో శంఖం, చక్రం, గధ, అంకుశం ధరించి దర్శనమిస్తుంది. ఆదిశంకరులు గాయత్రీదేవిని అనంతశక్తి స్వరూపంగా అర్చించారు. ప్రాతః కాలంలో గాయత్రీదేవి గాను, మధ్యాహ్న కాలంలో సావిత్రిగా, సాయంసంధ్యలో సరస్వతిగానూ ఈమె ఉపాసకులతో ఆరాధనలు అందుకుంటుంది. ముఖంలో అగ్ని, శిరస్సులో బ్రహ్మ, హృదయంలో విష్ణువు, శిఖపై రుద్రుడు కొలువు ఉంటారని పురాణాలు చెబుతున్నాయి. గాయత్రి మాతను ధ్యానిస్తే అనంత మంత్రశక్తి కలుగుతుంది. సకల దురిత ఉపద్రవాలు శాంతిస్తాయి. బ్రహ్మ జ్ఞానం కలుగుతుంది. గాయత్రీ ఉపాసన వల్ల బుద్ధి తేజోవంతం అవుతుంది. గాయత్రీ మంత్రజపం చతుర్వేద పారాయణ ఫలితాన్ని ఇస్తుంది.

**అలంకారం :** అమ్మవారిని మెరూన్ (వక్కపొడి) వర్ణంతో ఉన్న పట్టుచీరతో అలంకరిస్తారు.

**మంత్రం:** "ఓం భూర్భువస్సువః తత ్సవితుర్వరేణ్యం భర్గో దేవస్యధీమహి ధియో యోనః ప్రచోదయాత్" అనే మంత్రాన్ని 108 సార్లు జపిస్తూ అమ్మను ధ్యానించాలి.

**నైవేద్యం:** అల్లపు గారె నివేదన చేసి, గాయత్రీ స్తోత్రాలు పారాయణ చేయాలి. అలాగే గాయత్రీ స్వరూపంగా వేదం చదువుకున్న బ్రాహ్మణులకు అర్చన చేయాలి.

- నట్టిప్రోలు నటరాజకుమార్

# ఫేస్‌ప్యాక్‌లో పసుపు

**ముఖ సౌందర్యాన్ని ఇనుమడింపజేయడంలో పసుపుది కీలక పాత్ర. అందుకే ఫేస్‌ప్యాక్, స్క్రబ్.. వంటివి తయారుచేసే క్రమంలో దీన్ని విరివిగా వాడుతుంటాం. ఇందులోని సుగుణాలు, ఔషధ గుణాలు పలు చర్మ సంబంధిత సమస్యల్ని దూరం చేసి మోముకు మెరుపును అందిస్తాయి.** అయితే దీన్ని వాడే క్రమంలో మనం చేసేకొన్ని పొరపాట్లు చర్మ అందాన్ని, ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయంటున్నారు సౌందర్య నిపుణులు. మరి, ఇంతకీ అవేంటో తెలుసుకొని సరిదిద్దుకుందాం రండి.



**20 నిమిషాలకు మించి వద్దు .......**

పసుపు రోజ్‌వాటర్, పాలు, నీళ్లు.. వంటి పదార్థాల్లో కలుపుకొని ముఖానికి పూతలు వేసుకోవడం మనకు అలవాటే? అయితే ఈ క్రమంలో కొంతమంది ఎక్కువ మెరుపు రావాలన్న ఉద్దేశంతో నిర్ణీత సమయం కంటే ఎక్కువ సేపు ఆ ప్యాక్ తొలగించకుండా అలానే ఉండిపోతారు. నిజానికి పసుపు కలిపిన ఫేస్‌ప్యాకన/ స్క్రబ్ ఏదైనా సరే. 20 నిమిషాలకు మించి ఉంచుకోవదనదని చెబుతున్నారు నిపుణులు. ఒకవేళ అంతకంటే ఎక్కువ సమయం పాటు శుభ్రం చేసుకోకుండా ఉండిపోతే.. ముఖంపై పసుపు రంగు మాదిరి మచ్చలు ఏర్పడడంతో పాటు మొటిమలు కూడా వచ్చే ప్రమాదం ఉందట.

**సబ్బు వాడద్దు ! ....** సాధారణంగా ముఖం కడుక్కోవాలనుకున్నప్పుడు సబ్బు ఉపయోగించడం మనకు అలవాటే! ఫేస్‌ప్యాక్/స్క్రబ్ వేసుకున్నా. తొలగించుకునే క్రమంలో సబ్బుతో రుద్దుకొని మరీ శుభ్రం చేసుకుంటాం. అయితే పసుపుతో వేసుకున్న ఫేస్‌ప్యాక్/స్క్రబ్.. వంటివి తొలగించుకునే క్రమంలో సబ్బు వాడద్దంటున్నారు నిపుణులు. అయితే మూడు నాలుగ్గంటల తర్వాత మాత్రం గాఢత తక్కువగా ఉండే ఫేస్‌వాష్‌తో ముఖాన్ని శుభ్రం చేసుకోమంటున్నారు. ఈ విషయంలో మీకేమైనా సందేహాలుంటే నిపుణుల సలహాలు తీసుకోవచ్చు. అలాగే ముఖం కడుక్కున్నాక మాయిశ్చరైజర్ రాసుకోవడం మర్చిపోకండి.

**ఈ విషయంలో జాగ్రత్త!...** కళ్ల కింద నల్లటి వలయాలు,క్యారీ బ్యాగుల్ని దూరం చేసుకోవడానికి..కంటి అలసటను తగ్గించడానికి కొంతమంది కొన్ని ఐ ప్యాక్స్ వేసుకుంటారు. అయితే ఇలాంటి వాటిలో పసుపు వాడకపోవడమే మంచిదంటున్నారు నిపుణులు. వీటితో పాటు పసుపు ఉపయోగించి తయారు చేసి ఫేస్‌ప్యాక్స్ ముఖంపై సమానంగా పరచుకునేలా వేసుకోవడం, పూర్తి తొలగి పోయేలా శుభ్రం చేసు కోవడమూ ముఖ్యమే! అలాగే ఈ క్రమంలో వేడినీటి కంటే చల్లటి/గది ఉష్ణోగ్రత వద్ద ఉన్న నీటినే వాడమంటున్నారు నిపుణులు.

## అవెన్ పేలాలు

పాప్ కార్న్ ఇష్టపడని వాళ్లుంటారా? ఇవి కొని తినడమే గానీ ఇంట్లో చేసుకోవడం కష్టం కదూ! కానీ ఇప్పుడా బాధ లేదు. అవెన్ పాప్‌కార్న్ పాపర్ వచ్చేసింది. ఎండిన మొక్కజొన్న గింజలను ఈ జార్‌లో వేస్తే మూడు నిమిషాల్లో పేపేలాలైపోతాయి. నూనె లేదా నెయ్యి జోడించ నవసం లేదు కనుక ఆరోగ్యానికి మంచిది. బోరోసిలికేట్ గ్లాస్‌తో రూపొందిన ఈ పరికరం ప్రమాదాలకు తావీయదు, ఎక్కువకాలం మన్నుతుంది. కబోర్డ్‌లో పెద్దగా స్థలం కూడా ఆక్రమించదు. దీన్ని డిషవాషర్‌తోనూ శుభ్రం చేయొచ్చు.

# గునుగులో ఔషధాలు

**ప్రకృతి పచ్చగా కళకళలాడుతున్నప్పుడు** వచ్చే పూల పండుగే బతుకమ్మ. దసరా నాటికి పడ్డ వర్షాలతో బీడుభూముల్లో పూల తివాచీలా పరచుకుంటాయి గునుగు పూలమొక్కలు. ఇవి పేరుకి గడ్డి జాతి పువ్వులే కానీ బతుకమ్మ అలంకరణలో శోభంతా వీటిదే. గాలికి ఊగుతూ తెలుపు, గులాబీ రంగులతో మెరిపోతూ కనిపిందు చేస్తాయివి. గునుగు పూలను ప్రపంచవ్యాప్తంగా అలంకరణకోసం ఉపయోగిస్తారు. ఈ పూల మొక్కకు ఔషధ గుణాలు ఎక్కువే. ముఖ్యంగా యాంటీ బ్యాక్టీరియల్,యాంటీ డయాబెటిక్,యాంటీ ఆక్సిడెంట్ లక్షణాలు దీనిలో పుష్కలంగా ఉంటాయి. వీటి ఆకులు చర్మంపై గాయాలు, పండ్లను తగ్గించగలవట. అధిక రక్తపోటుని నియంనరతించగలవట. యూరినరీ ఇన్ఫెక్షన్లు, మలబద్ధకం నివారణలోనూ ఈ మొక్క ఉపయోగపడుతుందని చెబుతోంది ఆయుర్వేదం.



# నేడు ముద్దపప్పు బతుకమ్మ




బతుకమ్మ సంబురాల్లో మూడవ రోజు తంగేడు, గునుగు, బంతి, చెమంతి తదితర పూలను మూడు ఎత్తుల్లో పేర్చి గౌరమ్మను వాటిపై పెడతారు.

**ఈ రోజు నైవేద్యం :** శనగపప్పు, బెల్లం, పాలు

**అమ్మాయిల రజస్వల వయసు అంటే టీనేజీ ప్రారంభం. కానీ కొన్నేళ్లుగా ఈ వయసు తగ్గుతోంది. పదేళ్లలోపు చిన్నారుల్లోనూ నెలసరి మొదలవుతున్న పరిస్థితి. అయితే ప్రాచుర్యంలో ఉన్నట్టు దీనికి అధిక బరువొక్కటే కారణం కాదనీ, అంతకు మించి ఉన్నా యంటున్నారు పరిశోధకులు.**

స్థూలకాయం, అధిక బరువు కారణంగా అమ్మాయిల్లో రజస్వల వయసు తగ్గుతోందని నమ్ముతూ వస్తున్నారు పరిశోధకులు. అది వాస్తవమేనని చెబుతూనే..దీని వెనక మరెన్నో కారణాలు ఉన్నాయంటున్నాయి. తాజా పరిశోధనలు. హార్మోన్లపైన నేరుగ ప్రభావం చూపే రసాయనాలు వాతావరణంలో పెరగడం, చక్కెర నిల్వలు ఎక్కువగా ఉండే పానీయాలు తీసుకోవడం, బాల్యంలో ప్రతికూల అనుభవాలు ఎదురవ్వడం, ఒత్తిడి..ఇవన్నీ కారణాలు కావొచ్చని

# లావొక్కటే కారణం కాదు !



తాజా లాన్సెట్ మెడికల్ జర్నల్‌లో తెలిపారు హార్వర్డ్- ఎన్విరాన్మెంటల్ హెల్త్ విభాగం పరిశోధకులు. ఈ కోణాల్లో పరిశోధిస్తే రజస్వల ప్రక్రియను ఆలస్యం చేయొచ్చు లేదంటే నెమ్మది పరచొచ్చం టున్నారు. ఒత్తిడి, గ్రంథుల వ్యవస్థను ధ్వంసం చేసే రసాయానలతో పాటు మరికొన్ని గణించలేని అధ్యయనం చేయని అంశాలూ ఉన్నాయని కొలంబియా యూనివర్సిటీ పరిశోధకులు చెబుతున్నారు. ఆహారపుటలవాట్లలో మార్పులు, శారీరక శ్రమని తగ్గించే పరిసరాలు, ఒత్తిడిని పెంచే సోషల్ మీడియా, రంగుని దృష్టిలో పెట్టుకుని వచ్చే క్రీముల్లో ఉండే హానికర రసాయనాలు..ఇవన్నీ అందుకు కారణాలుగా నిలుస్తున్నాయనేది వీరు చెప్పే మాట.

# దుర్గామాత మెచ్చే నైవేద్యాలు



**చిట్టిగారెలు :** తొమ్మిది రోజులు దుర్గమ్మ మహిషాసురుడితో యుద్ధం చేస్తుంది. అలసట రాకుండా 'మాష చక్రములు' అంటే చిట్టి గారెల్ని పెడతారు. అమ్మ వారికి ఇష్టమైన మినుములతో వీటిని చేస్తారు.



**కట్టెపొంగలి:** పెసరపప్పు బియ్యం, జీలకర్ర, అల్లం, పచ్చి వేసి తయారు చేసే కట్టె పొంగలిని భవానీ మాత, ఎంతో ఇష్టంగా ఆరగిస్తుందాట.



**గుడాన్నం :** లలితా సహస్రనామాల్లో 'గూడాన్నః ప్రీత మానస' అంటూ చదువుకుంటాం ఇది అమ్మవారికి ఎంతో ఇష్టమైన ప్రసాదం. పెసరపప్పు, బియ్యం ఉడకబెట్టి బెల్లం, సుగంధ ద్రవ్యాల పొడి, నెయ్యి, ఎండు ఫలాలను వేసి తయారు చేస్తారు. సకల శుభాలూ అందించమని కోరుతారు.



**నువ్వులన్నం :** నువ్వులు, కొబ్బరి ఉప్పు, కారం వేసి ఈ అన్నాన్ని వండుతారు. అసురులతో పోరాడే కాళికకు నువ్వుల్లో ఉండే విష్ణుశక్తి తోడవ్వాలని కోరుకుంటూ ప్రసాదంగా నివేదిస్తారు.



**దద్యోజనం :** శాంతి రూపాన్ని కోరుకుంటూ, అందరికీ చల్లని దీవెనలు అందించమంటూ అన్నపూర్ణాదేవికి పెరుగుతో చేసిన దద్యోజనం ప్రసాదంగా నివేదిస్తారు.



**చిత్రాన్నం :** దుర్గమ్మ మెచ్చే ప్రసాదాల్లో నిమ్మకాయ పులిహోర కూడా ఒకటి. పోపు సామగ్రి వేసి రుచికరంగా చేసే దీన్ని అమ్మ వారు ఇష్టంగా ఆరగిస్తారనేది నమ్మకం.



**అప్పాలు :** అమ్మవారి క్షేత్రపాలకుడు ద్రవ్యాల పొడి వాడి వీటిని చేస్తారు. సుగంధ ద్రవ్యాలపొడి వేసి నవశక్తికి నైవేద్యంగా అమ్మకు పెడతారు.



**శాకాన్నం :** తొమ్మిది రకాల కూరగాయలు, తొమ్మిది రకాల

**కదంబర ప్రసాదం :** దశమిరోజున పదకొండు రకాల కూరగాయలు, పప్పు, బియ్యంతో చేసిన కదంబాన్ని అమ్మవారికి నైవేద్యంగా నివేదిస్తారు.



# 'బ్యాలన్స్' చేసుకోవాలి..

**ఇటు ఇంటి పనైనా, అటు ఆఫీస్ వర్క్ అయినా సమయానికి పూర్తి కావాలంటే ముందుగా ప్రాథమ్యాలను నిర్ణయించుకోవడం ముఖ్యమన్నది తెలిసిందే. ఇందుకోసం ఆ రోజు చేయాల్సిన పనులేంటి? వాటిలో అత్యంత ప్రాధాన్యమున్నవేంటి? ఇలా ఓ జాబితా తయారుచేసుకోవాలి. ఈ సూత్రం ఆఫీస్ పనులకే కాదు.. ఇంటి పనులకూ వర్తిస్తుంది.**



**విరామం కావాల్సిందే..!** నిరంతరాయంగా పని చేసినా తీవ్ర ఒత్తిడి ఎదురవుతుంది. తద్వారా ఆపై అటు ఆఫీస్ పని, ఇటు ఇంటి పనిపై దృష్టి పెట్టలేరు. ఫలితంగా దాని ప్రభావం చివరికి వర్క్-లైఫ్ బ్యాలన్స్ పైనే పడుతుంది. కాబట్టి ఏ పనైనా, ఎంత బిజీగా ఉన్నా నిర్ణీత వ్యవధుల్లో కొద్దిసేపు విరామం తీసుకోవడం మంచిది. దానివల్ల మనసు తిరిగి ఉత్తేజితమవుతుంది. అలాగని కాఫీ/టీలు తెగ తాగేయడం వల్ల ఆరోగ్యానికే నష్టం. కాబట్టి ఈ క్రమంలో పని ప్రదేశాన్ని వదిలికాసేపు నడవడం, మీకు నచ్చిన వారితో ఫోన్లో మాట్లాడడం, ఉన్న చోటే మెడిటేషన్ చేయడం ఆహ్లాదకరంగా ఉంటే మొక్కలు లేదా బొమ్మల్ని చూడడం..వంటివి చేయచ్చు. ఎంతైనా..మనకుకు ఒత్తిడిగా అనిపించినప్పుడు నచ్చిన పని చేస్తే ఆ ఆనందమే వేరుకదా! ఇలా ఎప్పటికప్పుడు మనసును ప్రశాంతపరచుకుంటే చాలు.. ఏ పనైనా చకచకా పూర్తి చేసేసుకోవచ్చు.

**ఆరోగ్యంతో..** ఇటు ఇంటి పని చేయాలంటే శరీరం సహకరించాలి. అటు ఆఫీస్ పనులు పూర్తి చేయాలంటే మనసు ప్రశాంతంగా ఉండాలి. ఈ రెండూ సాధ్యం కావాలంటే ముందు మనం ఆరోగ్యంగా ఉండడం ముఖ్యం. ఇందుకోసం తీసుకునే ఆహారం, చేసే వర్కవుట్స్ కీలకమని చెప్పచ్చు. చాలామంది మహిళలు బిజీ బిజీ అంటూ తమ కోసం కాస్త సమయమైనా కేటాయించుకోలేరు. ఆహారం విషయంలోనూ శ్రద్ధ వహించరు. వేళకు భోజనం చేయరు. తద్వారా ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడుతుంది. కాబట్టి ఎంత బిజీగా ఉన్నా సమయానికి భోజనం చేయడం ముఖ్యం అలాగే రోజూ ఓ అరగంట పాటు వ్యాయామం, ధాన్యం.. వంటివి చేస్తే మనసుకూ ఉల్లాసంగా ఉంటుంది. ఇక కుటుంబంతో కలిసి చేస్తే వారితో మరింత సమయం గడిపిన వారవుతారు. ఇలా సంపూర్ణ ఆరోగ్యం సొంతమైతే వర్క్-లైఫ్ బ్యాలన్స్ చేయడం పెద్ద కష్టమనిపించదు. కావాలంటే ట్రై చేసి చూడండి.

## తొలి వన్డేలో దక్షిణాఫ్రికా
# విజయం
### 139 పరుగులతో ఐర్లాండ్ చిత్తు

**ఢిల్లీ:** తొలి వన్డేలో ఐర్లాండ్‌పై దక్షిణాఫ్రికా ఘన విజయం సాధించింది. పాల్ స్టిర్లింగ్ బృందాన్ని ఏకంగా 139 పరుగుల తేడాతో చిత్తు చేసింది. తద్వారా మూడు మ్యాచ్ల సిరీస్‌లో 1-0తో ఆధిక్యంలోకి వెళ్లింది. కాగా యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ వేదికగా ఐర్లాండ్‌తో దక్షిణాఫ్రికా తొలుత రెండు టీ20లు ఆడింది. ఈ పొట్టి సిరీస్ తొలి మ్యాచ్లఓ ప్రొటీస్ జట్టు గెలుపొందగా, రెండో టీ20




సిరీస్‌లో అనూహ్య రీతిలో ఐర్లాండ్ 10 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఈ క్రమంలో ఇరు జట్ల మధ్య వన్డే సిరీస్ మొదలైంది. అబుదాబి వేదికగా జరిగిన మొది వన్డేలో టాస్ గెలిచిన దక్షిణాఫ్రికా తొలుత బ్యాటింగ్ చేసింది. ఓపెనర్ రియాన్ రికెల్టన్ 102బంతుల్లో 7 ఫోర్లు, మూడు సిక్స్‌ల సాయంతో 91 పరుగులు సాధించాడు. మరో ఓపెనర్ టోనీ డి జోర్జ్ 12 పరుగులు, కెప్టెన్ తెంబా బవుమా 4 పరుగులు, వాన్ డెర్ డసెన్ ఒక్క పరుగు కూడా లేకుండా విఫలమయ్యారు. ఈ క్రమంలో ఐదో నంబర్ బ్యాటర్ ట్రిస్టన్ స్టబ్స్ రికెల్టన్‌తో కిసి ప్రొటీస్ ఇన్నింగ్స్‌ను పరుగులు పెట్టించాడు.. 86 బంతుల్లో 79 పరుగులతో రాణించాడు. మిగిలిన వాళ్లలో జోర్న్ ఫార్చ్యూన్ 288 పరుగులు, లుంగె ఎంగిడి 20 పరుగులతో నాటౌట్‌గా ఫర్వాలేదనిపించాడు. ఈ నేపథ్యంలో దక్షిణాఫ్రికా నిర్ణీత 500 ఓవర్లలో 9 వికెట్లు నష్టపోయ 271 పరుగులు చేసింది. ఐరిష్ బౌలర్లలో మార్క్ అదేర్ 4 వికెట్లు, క్రెయిగ్ యంగ్ 3 వికెట్లు కూల్చగా, హ్యూమ్, అండీ మెక్‌బ్రిన్ ఒక్కో వికెట్‌ను దక్కించుకున్నారు. ఇక లక్ష్యఛేదనకు దిగినఐర్లాండ్‌ను దక్షిణాఫ్రికా బౌలర్లు ఆది నుంచే బెంబేలెత్తించారు. ఫలితంగా 31.5 ఓవర్లకే 132 పరుగులు చేసి ఐర్లాండ్ కుప్పకూలింది. ప్రొటీస్ పేసర్లలో లిజాడ్ విలియమ్స్ 4 వికెట్లతో చెలరేగగా, లుంగి ఎండిడి 2 వికెట్లు తీశాడు. లాగే ఒట్‌నీల్ బార్ట్‌మన్, వియాన్ ముల్దర్ ఒక్కో వికెట్ కూర్చారు. స్పిన్నర్ జోర్న్ ఫార్చ్యూన్ రెండు వికెట్లు తన ఖాతాలో వేసుకున్నాడు.

## వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్‌లో..
# ఫైనల్స్‌కు రూట్ క్లియర్



**ఒక్కో మెట్టు అధిగమిస్తున్న భారత్**

**ఇంకా గెలవాల్సిన టెస్టులు మూడు**

**ఢిల్లీ:** ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్-2023-25 ఫైనల్స్‌కు చేరేందుకు టీమిండియాకు రూట్ క్లియర్ అయింది. కాన్పూర్ వేదికగా తాజాగా బాంగ్లాదేశ్‌తో జరిగిన టెస్టు సిరీస్‌లో టీమిండియా ఘన విజయం సాధించడంతో ప్రపంచ ఛాంపియన్‌షిప్ కప్ ఫైనల్స్‌కు వెళ్లేందుకు మరింత అవకాశం మెరుగుపడింది. 2.-0తో ఈ రెండు టెస్టుల సిరీస్‌ను టీమిండియా కైవసం చేసుకోవడంతో ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ పాయింట్ల పట్టికలో టీమిండియా తన అగ్రస్థానాన్ని మరింత పదిలం చేసుకుంది. అంతేకాకుండా వరుసగా మూడోసారి ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైఎనల్స్‌కు దూసుకెళ్లడానికి తన దారిని సులువగా ఏర్పరుచుకుంది. అయితే టెస్టు ఛాంపియన్‌షిప్‌లో భారత్ ఇప్పటి వరకూ 11 మ్యాచ్‌లు ఆడింది. అందులో 98 మ్యాచ్‌ల్లో విజయాలు, 2 మ్యాచ్‌ల్లో ఓటములు, ఒక్క మ్యాచ్ డ్రాగా ఉన్నాయి. ప్రస్తుతం భారత్ జట్టు పాయింట్ల శాతంలో 74.27తో టాప్ పొజిషన్‌లో ఉంది. కాగా మరోవైపు జూన్‌లో జరగనున్న ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ టోర్నీ ఫైనల్ కంటే ముందు టీమిండియా మరో 8 టెస్టులు ఆడనుంది. వాటిలో మూడింట టెస్టుల్లో గెలిచినా కూడా ఇతర జట్ల ఫలితాలతో సంబంధం లేకుండా భారత్ జట్టు ప్రపంచ ఛాంపియన్‌షిప్ ఫైనల్స్‌కు అర్హత సాధిస్తుంది. ఈ నెల 16వ తేదీ నుండి న్యూజిలాండ్‌తో మూఐదు టెస్టుల సిరీస్, అలాగే నవంబరు నెలలో ఆస్ట్రేలియా వేదికగా ఐదు టెస్టులతో కూడిన బోర్డర్ గవస్కర్ ట్రోఫీ ప్రారంభం కానున్నాయి. స్వదేశంలో న్యూజిలాండ్‌తో జరిగే సిరీస్‌ను భారత్ క్లీన్‌స్వీప్ చేస్తే మాత్రం ఆస్ట్రేలియా సిరీస్‌తో సంబంధం లేకుండానే నేరుగాఈ ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్స్‌కు చేరకుంటుంది. అయితే స్వదేశంలో టిమిండియాను ఓడించడం ఏ జట్టుకైనా కష్టమే అని చెప్పవచ్చు. ఇది ఇలా ఉండగా ప్రస్తుతం కివీస్ జట్టు పరిస్థితి బాగోలేదనే ప్రచారం జరుగుతోంది. శ్రీలంకతో జరిగిన రెండు టెస్టుల సిరీస్‌లోనూ న్యూజిలాండ్ చిత్తుగా ఓడిఇంది. గెలుపు సంగతి పక్కనపెడితే కేసీసం ఒక్క మ్యాచ్‌ను కూడా డ్రాగా ముగించలేదన్నది తెరముందుకు వచ్చింది. ఈ పరిస్థితుల్లో టీమిండియా సులువుగా ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్స్‌కు వెళ్లే అవకాశాలు స్పష్టంగా కేన్పిస్తున్నాయి.

## షాంఘై ఓపెన్‌లో నగాల్ ఓటమి

**ఢిల్లీ:** షాంఘై ఓపెన్ మాస్టర్స్ సిరీస్ అసోసియేషన్ ఆ టెన్నిస్ ప్రొఫెషనల్స్ (ఎటిపి)-1000 టెన్నిస్ టోర్నమెంట్‌లో భారత్ నవంబర్ వన్ సుమిత్ నగాల్ ఓటమి పాలయ్యాడు. నేరుగా మెయిన్ డ్రాలో పోటీ పడ్డ 27 ఏళ్ల నగాల్ తొలి రౌండ్ అడ్డంకిని అధికమించలేకపోయాడు.



చైనాలో జరిగిన పురుషుల సింగిల్స్ తొలి రౌండ్‌లో ప్రంచ 83వ ర్యాంకర్ సుమిత్ నగాల్ 3-6, 3-6తో ప్రపంచ 564వ ర్యాంకర్, చైనాకు చెందిన యిబింగ్ వు చేతిలో ఓడిపోయాడు. 79 నిముషాల పాటు జరిగిన ఈ మ్యాచ్‌లో నగాల్ తన సర్వీస్‌ను 4 సార్లు కోల్పోయి, ప్రత్యర్థి సర్వీస్‌ను ఒకసారి బ్రేక్ చేశాడు. కేవలం రెండు విన్నర్స్ కొట్టిన నగాల్ ఎనిమిది అనవసర తప్పిదాలు చేశాడు. ఇక సుమిత్‌కు 23,250 డాలర్ల ప్రైజ్‌మనీ (భారత్ కరెన్సీలో 19 లక్షల 52 వేల రూపాయలతో పాటు, 10 ర్యాకింగ్ పాయింట్లు లభించాయి. యూఎస్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టోర్నీ తర్వాత నగాల్ గాయం కారణంగా కొన్ని రోజులు ఆటకు దూరంగా ఉన్నాడు. స్వీడన్‌తో డేవిజ్ కప్ మ్యాచ్ ఆడాల్సిన సమయంలో నగాల్ వెన్ను నొప్పి కారణంగా జాతీయ జట్టుకు అందుబాటులో లేకుండా పోయాడు. దీంతో నగాల్ గైర్హాజరీ అంశం వివాదాస్పదమైంది. కాగా డేవిస్ కప్‌లో జాతీయ జట్టు తరపున ఆడాలంటే 50 వేల డాలర్లు మేర వార్షిక ఫీజు తనకు చెల్లించాలని నగాల్ డిమాండ్ చేసినట్లు అచల భారత టెన్నిస్ సంఘం ఇప్పటికే ఆరోపించింది.

## వరల్డ్ ఛాంపియన్‌షిప్ షూటింగ్‌లో భారత్‌కు మరో 5 స్వర్ణాలు

**ఢిల్లీ:** ఇంటర్నేషనల్ షూటింగ్ స్పోర్ట్ ఫెడరేషన్ (ఐఎస్ఎస్ఎఫ్) జూనియర్ ప్రపంచ షూటింగ్ చాంపియన్‌షిప్ టోర్నీలో భారత్ ఖాతాల్లో మరో 5 స్వర్ణ పతకాలు చేరాయి. 25 మీటర్ల పిస్టల్ విభాగంలో భారత్ క్రీడాకారులు తమ సత్తా చాటారు. మహిళల వ్యక్తిగత విభాగం ఫైనల్లో దివాంష 35-33తో ఇటలీకి చెందిన క్రిస్టినా మాగ్నానిపై గెలిచి బంగారు పతకం సాధించింది. ఇక టీమ్ విభాగంలో దివాంషీ, తేజస్విని, విభూతి భాటియాలతో కూడిన భారత్ జట్టు స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకుంది. ఇక పురుషుల విభాగంలో నేలపల్లి ముఖేష్ అగ్రస్థానంతో బంగారు పతకాన్ని దక్కించుకున్నాడు. ముఖేష్, సూరజ్ శర్మ, ప్రద్యుమ్న సింగ్‌లతో కూడిన భారత్ జట్టు టీమ్ విభాగంలో మరో బంగారు పతకాన్ని సాధించింది. పురుషుల 50 మీటర్ల రైఫిల్ 3 పొజిషన్‌లో శౌర్య సైని, వేదాంత్ నితిన్, పరీక్షిత్ సింగ్‌లతో కూడిన భారత్ బృందం స్వర్ణం గెలుచుకుంది.




## ఫస్ట్ టెస్ట్ యువ భారత్ కైవసం
### ఆస్ట్రేలియాపై 1-0తో ఆధిక్యం

**ఢిల్లీ:** వన్డే సిరీస్‌ను క్లీన్‌స్వీప్ చేసిన యువ భారత్ జట్టు ఆస్ట్రేలియాతో అండర్-19 అనధికారిక టెస్టు సిరీస్‌లోనూ శుభారంభం చేసింది. చెన్నై వేదికగా తొలి టెస్టులో యువ భారత్ 2 వికెట్ల తేడాతో గెలిచింది. తద్వారా సొంతగడ్డపై జరుగుతున్న రెండు మ్యాచ్‌ల సిరీస్‌లో 1-0 ఆధిక్యంలో నిలిచింది. కాగా ఓవర్ నైట్ స్కోరు 4 వికెట్లు నష్టానికి 110 పరుగులతో మూడో రోజు రెండో ఇన్నింగ్స్ కొనసాగించిన ఆస్ట్రేలియా అండర్-19 జట్టు 67.4 ఓవర్లలో 214 పరుగులకు ఆలౌట్ అయింది. రిలీ కింగ్‌సెల్ 48 పరుగులు, 7 ఫోర్లు, ఒక సిక్స్‌తో ఆస్ట్రేలియా ఇన్నింగ్స్‌లో టాప్ స్కోరర్‌గా నిలవగా, ఎయిడెన్ ఓ కానర్ 35 పరుగులు, 3 ఫోర్లు, 2 సిక్స్‌లతో వేగంగా ఆడాడు. ఇక యువ భారత్ బౌలర్లలో లెగ్‌స్పిన్నర్ మహమ్మద్ ఇనాన్ 6 వికెట్లతో చెలరేగిపోయాడు. మరోవైపు కెప్టెన్ సోహమ్ పట్వర్ధన్ 3 వికెట్లు తన ఖాతాలో వేసుకున్నాడు. అనంతరం 212 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన యువ భారత్ ఆటగాళ్లు అద్భుత ప్రదర్శనతో ఆకట్టుకున్నారు. 61.1 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 214 పరుగులు చేసి జయభేరి మోగించారు. అయితే తొలి ఇన్నింగ్స్ సెంచరీ హీరో వైభవ్ సూర్యవంశీ 1 పరుగు చేసి ఘోరంగా విఫలం కాగా, నిత్య పాండ్యా 51 పరుగులు, 2 ఫోర్లు, నిచల్ కుమార్ 55 పరుగులు, 3 ఫోర్లు, 4 సిక్సర్లతో హాఫ్ సెంచరీ చేసి నాటౌట్‌గా అదరగొట్టాడు. ఛేజింగ్‌లో ఒత్తిడి పెరిగిపోతున్న సమయంలో భారీ షాట్లతో విరుచుకుపడి జట్టును గెలిపించిన నిచల్ కుమార్‌కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది. ఇక ఆస్ట్రేలియా బౌలర్లలో ఎయిడెన్ ఓ కానర్ 4 వికెట్లు, విశ్వ కుమార్ 3 వికెట్లు తీశారు. కాగా ఇరు జట్ల మధ్య ఈ నెల 14వ తేదీ నుండి రెండో అనధికారిక టెస్టు ప్రారంభం కానుంది.

## మహిళల వరల్డ్ కప్‌లో..
# బంగ్లా ఘన విజయం
### 16 పరుగుల తేడాతో స్కాట్లాండ్ ఓటమి

**ఢిల్లీ:** ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) టీ20 మహిళల ప్రపంచ కప్ టోర్నీ తొలి రోజు ఉత్కంఠ పోరులో బంగ్లాదేశ్ జట్టు గెలుపొందింది. నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 16 పరుగుల తేడాతో స్కాట్లాండ్‌పై విజయం సాధించింది. యునైటెడ్ అరబిక్ ఎమరేట్స్‌లోని షార్జా క్రికెట్ స్టేడియంలో గురువారం ప్రారంభమైన ఈ వరల్డ్ కప్‌లో తొలి రోజు బంగ్లాదేశ్, స్కాట్లాండ్ జట్ల మధ్య పోటీ జరిగింది. ఈ మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ ఎంచుకున్న బంగ్లాదేశ్ 7 వికెట్లు నష్టానికి స్వల్పంగా 119 పరుగులు చేయడం ద్వారా కష్టాలో పడింది. 36 పరుగులు చేసిన శోభన మోస్తర్ టాప్ స్కోరర్‌గా నిలవగా, శాంతి రాణి 29 పరుగులు, ముర్షిదా ఖాతూనే 12 పరుగులు, నిగార్ సుల్తానా 18 పరుగులు, ఫాతిమా ఖాతూనే 10 పరుగులతో నాటౌట్‌గా రెండంకెల స్కోర్లు చేశారు. కాజ్ నెహార్ ఒక్క పరుగు కూడా చేయ లేదు. ?కషోర్నా అక్తర్ 5 పరుగులు, రీతూ మోని 5 పరుగులు చేయగా, రబియా ఖాన్ ఒక్క పరుగుతో అజేయంగా నిలిచింది. స్కాంట్లాండ్ బౌలర్లలో నస్కియా హోర్లీ 3 వికెట్లు పడగొట్టగా, బ్రెన్, ఒలివియా బెల్, కేథరిన్ ఫైసర్ తలో వికెట్ దక్కించుకున్నారు. అనంతరం 120 పరుగుల నామమాత్రపు లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలో దిగిన స్కాట్లాండ్ నిర్ణీత 20 ఓబర్లలో 7 వికెట్లు నష్టానికి 103 పరుగులు మాత్రమే చేసి 16 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. రీతూ మోనే 12 వికెట్లు, రటియా ఖాన్, మురుఫా అక్తర్, నహిదా అక్తర్, ఫాహిఇమా ఖాతూన్ తలో వికెట్ తీసి స్కాట్లాండ్‌ను కట్టడి చేశారు. స్కాట్లాండ్ ఇన్నింగ్స్‌లో సారా బ్రైస్ 49 పరుగులతో నాటౌట్‌గా టాప్ స్కోరర్‌గా నిలిచింది. అలాగే కేథరిన్ ట్రైస్ 11 పరుగులు, ఐల్సా లిస్టర్ 11 పరుగులు మాత్రమే రెండంకెల స్కోర్లు చేశారు. ఈ గెలుపుతో బాంగ్లాదేశ్ గ్రూప్-బిలో అగ్రస్థానానికి చేరుకుంది.

# వాణిజ్యం

## టెక్‌ఎరా ఇంజినీరింగ్ లిస్టింగ్ భేష్

**ముంబై, అక్టోబర్ 3:** టెక్‌ఎరా ఇంజినీరింగ్ కంపెనీ ఎస్ఎంఇ కేటగిరీలో వచ్చిన కంపెనీ గురువారం ఎన్ఎస్ఇలో మెగా లిస్టింగ్ నమోదు చేసింది. ఈ క్రమంలో షేర్ల వాస్తవ ఇష్యూ ధర కంటే 53శాతం అధికంగా రూ.125 రేటుకు మార్కెట్లోకి ఎంట్రీ ఇచ్చాయి. కంపెనీ షేర్లను కొనుగోలు చేసేందుకు లిస్టింగ్ తర్వాత ఏర్పడిన డిమాండ్ కారణంగా 5శాతం అప్పర్ సర్క్యూట్‌కి చేరింది. కంపెనీ తాజా ఐపిఒ ద్వారా దేశీయ స్టాక్ మార్కెట్ నుంచి రూ.35.90 కోట్లను విజయవంతంగా సమీకరించింది. వాస్తవానికి కంపెనీ ఐపిఒ ఇష్యూ కోసం ప్రైస్ బ్యాండ్ ధరను రూ.75-82గా నిర్ణయించిన విషయం విదితమే. ఈ క్రమంలో సబ్‌స్క్రైబర్ల కోసం సెప్టెంబర్ 25 నుంచి సెప్టెంబర్ 27 వరకు అందుబాటులో ఉంచబడింది. ఈ క్రమంలో కంపెనీ ఎలాంటి ఆఫర్ ఫర్ సేల్ లేకుండా పూర్తిగా తాజా ఈక్విటీ షేర్లను విక్రయించింది. నాన్-ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్ కేటగిరీ 1288.88 రెట్లు, రిటైల్ విభాగంలో 66.52




రెట్లు, అర్హత కలిగిన సంస్థాగత కొనుగోలుదారుల కేటగిరీ 31.22 సార్లు బుక్ చేయబడింది. కంపెనీ తాజా ఐపిఒ నుంచి సమీకరించిన మొత్తాన్ని సామర్థ్యాల పెంపుకు కొత్త యంత్రాల కొనుగోలు, వర్కింగ్ కేపిటల్ అవసరాలను తీర్చడానికి, రోజువారీ కార్యకలాపాల కోసం వినియోగించాలని నిర్ణయించింది.

## ఇన్వెస్టర్ల 11 లక్షల కోట్లు ఆవిరి
## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, అక్టోబరు 3:** దలాల్ స్ట్రీట్‌లో యుద్ధ భయాలు అలముకొన్నాయి. ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య ముదురుతున్న ఘర్షణ వాతావరణం స్ట్రీట్‌ను కుదిపేసింది. దీంతో సూచీలు కకావికలమయ్యాయి. దీనికి ఎఫ్అండ్ఒ ట్రేడింగ్‌పై సెబి తీసుకున్న కఠిన నిర్ణయాలూ తోడయ్యాయి. ముఖ్యంగా రిలయన్స్, హెచ్‌డిఎఫ్‌సి షేర్లలో అమ్మకాలు సూచీలపై ఒత్తిడి పెంచాయి. దీంతో దాదాపు 11 లక్షల కోట్లు ఆవిరైయ్యాయి. ఇన్వెస్టర్ల సంపదగా భావించే బిఎఇలో నమోదిత కంపెనీల మొత్తం విలువ రూ.464.3 లక్షల కోట్లకు చేరింది. చివరికి సెన్సెక్స్ 1769.19 పాయింట్లు నష్టపోయి 82,497.10 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 546.80 పాయింట్లు నష్టపోయి 25,250.10 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.97 వద్ద నిలిచింది. పశ్చిమాసియాలో ఇరాన్-ఇజ్రాయెల్



మధ్య నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులు ఎటువైపు దారితీస్తాయోనన్న ఆందోళనలు ఇన్వెస్టర్లలో నెలకొన్నాయి. పశ్చిమాసియాలో నెలకొన్న భయాలు నేపథ్యంలో ముడి చమురు ధరలు పెరగడం మరో కారణం. ఇన్నాళ్లు 70-71 డాలర్ల వద్ద కొనసాగిన బ్యారెల్ ముడి చమురు ధర 75 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. ఎఫ్అండ్ఒ ట్రేడింగ్‌కు సంబంధించి నిబంధనలను ఇటీవల సెబి కఠిన తరం చేయడం కూడా మార్కెట్ నష్టాలకు మరో కారణం. ఇటీవల చైనా ప్రభుత్వం ప్రకటించిన ఉద్దీపన చర్యలతో ఆ దేశానికి చెందిన స్టాక్స్ రాణిస్తున్నాయి. దీంతో భారత్ నుంచి పెట్టుబడులు తరలిపోతున్నాయన్న ఆందోళనలూ మరో కారణం.

## పెరిగిన సిమెంట్ ధరలు

**ముంబై, అక్టోబర్ 3:** తెలుగు రాష్ట్రాల్లో సిమెంట్ ధరలు పెరిగాయి. సిమెంట్ ధరల్ని పెంచుతున్నట్లు ఉత్పత్తి సంస్థలు నిర్ణయం తీసుకున్నాయని పేర్కొంది. ధరలు సవరించిన వాటిలో అల్ట్రాటెక్, ఇండియా సిమెంట్స్, దాల్మియా భారత్, రామ్‌కో, ఎసిసి సహా ప్రధాన సిమెంట్ కంపెనీలు ఉన్నాయి. ఎపి, తెలంగాణలో 50 కేజీల సిమెంట్ బస్తాపై రూ.20-30 మేర ధర పెంచిందని ఒక సంస్థ వెల్లడించింది. తమిళనాడులో రూ.10-20 పెంచినట్లు తెలిపింది. సవరించిన ధరలు గురువారం నుంచి అమల్లోకి వచ్చాయి. ముడిసరుకులు, పెరుగుతున్న రవాణా



ఖర్చుల్ని తగ్గించు కోవడంలో భాగంగాసిమెంట్ ఉత్పత్తి సంస్థలు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. నిర్మాణ రంగంతో పాటు మౌలిక సదుపాయాల కార్యకలాపాలపై ఈ నిర్ణయం ప్రభావం చూపనుంది.

## 12% పెరిగిన ఎన్‌బిఎఫ్‌సి రుణాలు..

**ముంబై, అక్టోబరు 3:** ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో దేశీయ నాన్-బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీల (ఎన్‌బిఎఫ్‌సి) రుణాలు 12శాతం పెరిగాయి. ప్రధానంగా హోమ్, ఆటో లోన్‌ల విభాగంలో వృద్ధి కారణంగా పెరుగుదల నమోదైంది. ఫైనాన్స్ ఇండస్ట్రీ డెవలప్‌మెంట్ కౌన్సిల్ (ఎఫ్ఐడిసి) తాజా డేటా ప్రకారం, సమీక్షించిన ఏప్రిల్-జూన్ మధ్య దేశీయ ఎన్‌బిఎఫ్‌సిలు రూ.5.08 లక్షల కోట్ల విలువైన రుణాలను మంజూరు చేశాయి. గతేడాది ఇదే సమయంలో రూ.4.54 లక్షలకోట్లను ఇచ్చాయి. రుణాలిచ్చిన మొత్తంలో గోల్డ్ లోన్‌లు రూ.79,217 కోట్లతో 26శాతం పెరిగాయి.




ఇతర విభాగాల కంటే ఎన్‌బిఎఫ్‌సి కంపెనీలు ఎక్కువగా గోల్డ్ లోన్లు ఇచ్చాయి. వ్యక్తిగత రుణాలు 12శాతం వృద్ధితో రూ.71,306 కోట్లకు పెరిగాయి. హోమ్ లోన్ విభాగంలో రూ.50,826 కోట్లు, ఆటో విభాగంలో రూ.25,022 కోట్ల విలువైన రుణాలను ఎన్‌బిఎఫ్‌సిలు ఇచ్చాయి. కన్స్యూమర్ విభాగంలో రూ.34,466 కోట్ల లోన్‌లను మంజూరు చేశాయి. సీజన్ కాకపోయినప్పటికీ ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో హౌసింగ్, ఆటో రుణాలు పెరగడంతో ఎన్‌బిఎఫ్‌సి పరిశ్రమకు అత్యంత సానుకూల పరిణామమని ఎఫ్ఐడిసి కో-చైర్మన్ కెవి శ్రీనివాసన్ పేర్కొన్నారు.

## మార్కెట్లోకి మహీంద్రా థార్ 'రాక్స్'

**న్యూఢిల్లీ, అక్టోబర్ 3:** ఆటోమొబైల్ కంపెనీ మహీంద్రా అండ్ మహీంద్రా మార్కెట్లోకి కొత్తగా తీసుకొచ్చిన మహీంద్రా థార్ రాక్స్ బుకింగ్స్‌లో దూసుకెళ్లింది. గంటలోపు లక్షన్నరకు పైగా బుకింగులు నమోదయ్యాయని కంపెనీ తెలిపింది. 5 డోర్‌తో తీసుకొచ్చిన ఈ థార్‌ను ఆవిష్కరించినప్పటి నుంచే మార్కె ట్లో మంచి క్రేజ్ సంపాదించుకుంది. లాంచ్ సమయంలో అక్టోబర్ 3 నుంచే బుకింగులు మొదలయ్యాయి. ప్రారంభమైన గంటలోపే 1,76,218 బుకింగులు అందుకుంది. ఈ విషయాన్ని కంపెనీ ఎక్ఛేంజ్ ఫైలింగ్‌లో వెల్లడించింది. మహీంద్రా కొత్త థార్‌కు ఇంతటి ఆదరణ చూపించిన వినియోగదారులపై సంతోషం వ్యక్తం చేసింది. డెలివరీకి సంబందించిన విషయాన్ని త్వరలోనే



వెల్లడిస్తా మని ప్రకటించింది. మహీంద్రా 5డోర్ థార్ పెట్రోల్, డీజిల్ రెండు ఆప్షన్లలో అందుబాటులో ఉంది.

### అదానీతో అనిల్ అంబానీ పోటీ..

**ముంబై, అక్టోబర్ 3:** పతనం తర్వాత దశాబ్దాలుగా సైలెంట్‌గా ఉన్న అంబానీ ప్రస్తుతం వ్యాపారంలో పెద్ద అడుగులు వేస్తున్నారు. ఇప్పటికే లిస్టెడ్ కంపెనీల రుణాల చెల్లింపును వేగవంతం చేసిన అనిల్ అంబానీ వ్యాపారాన్ని శరవేగంగా ముందుకు తీసుకెళుతూ మిగిలిన దేశీయ బిలియనీర్లతో పోటీపడడం ప్రారంభించారు. ఈ క్రమంలో అనిల్ అంబానీకి చెందిన రిలయన్స్ గ్రూప్ భూటాన్‌లో వ్యాపారం సంపాదించింది. అక్కడ రెన్యూవబుల్ ఎనర్జీ ప్రాజెక్టును చేపట్టనున్నట్లు ప్రకటించింది. 1,270 మెగావాట్ల సౌర జలవిద్యుత్ ప్రాజెక్టులను అభివృద్ధిచేయడానికి భూటాన్ ప్రభుత్వ వాణిజ్య విభాగం డ్రక్ హోల్డింగ్ అండ్ ఇన్వెస్ట్‌మెంట్స్ లిమిటెడ్‌తో భాగస్వామ్యాన్ని సైతం కుదుర్చుకున్నట్లు స్టాక్ ఎక్స్ఛేంజీలకు అందించిన సమాచారంలో వెల్లడించింది. ఈ వెంచర్ కోసం రిలయన్స్ ఎంటర్‌ప్రైజెస్ అనే కొత్త కంపెనీని కూడా ఏర్పాటు చేసింది. కొత్తగా ఏర్పాటు చేయబడిన కంపెనీ రిలయన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్, రిలయన్స్ పవర్ లిమిటెడ్ సంయుక్త ప్రమోటర్లుగా ఉన్నాయి. ఈ కంపెనీ రెన్యూవబుల్ అండ్ గ్రీన్ ఎనర్జీ రంగాల్లో వ్యాపార



అవకాశాలను అన్వేషిస్తోంది. ఈ ఒప్పందంలో భాగంగా రిలయన్స్ ఎంటర్‌ప్రైజెస్ గెలెఫు మైండ్‌ఫుల్‌నెస్ సిటీలో 250 మెగావాట్ల చొప్పున రెండు దశల్లో 500 మెగావాట్ల సోలార్ ప్లాంట్‌ను నిర్మించనుంది. దీనిని రానున్న రెండేళ్లలో పూర్తిచేయనున్నారు. అలాగే రన్-ఆఫ్-ది-రివర్ హైడ్రో ప్లాంట్ల కోసం భూటాన్ రాయితీ నమూనాలో పనిచేసే 770 మెగావాట్ల చమ్‌ఖర్చు-1 జలవిద్యుత్ ప్రాజెక్ట్ అభివృద్ధిలో కూడా కలిపి పనిచేయనున్నారు. కర్బన ఉద్గారాలను తగ్గించేందుకు భూటాన్ చేస్తున్న ప్రయత్నాలకు రిలయన్స్ గ్రూప్ సహకారం అందించనుంది. ఈ క్రమంలో ఇప్పటికే దీనికి సంబంధించిన భాగస్వామ్య ఒప్పందంపై సంతకాలు జరిగాయి. కాగా రిలయన్స్ ఎంటర్‌ప్రైజెస్ భూటాన్‌లో స్మార్ట్ డిస్ట్రిబ్యూషన్, మీటరింగ్ సిస్టమ్‌లను ఏర్పాటు చేయడంపై కూడా పని చేస్తోంది.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.